వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు
ఆదివారం 8 అక్టోబర్ 2023 | 16 పేజీలు

## మంత్రి కేటీఆర్ పర్యటన
# ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్



ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కలెక్టర్ సిక్తా పట్నాయక్.

**పరకాల, ప్రభాతవార్త**

వలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొనేందుకు రాష్ట్ర ఐటీ.పురపాలక శాఖ మంత్రి కేటీఆర్ సోమవారం పరకాలలో పర్య టించనున్నారు. మంత్రి కేటీఆర్ పర్యటనను పుర స్కరించుకుని ఎమ్మెల్యే..

2లో..

## బీఆర్ఎస్ పాలనలోనే గ్రామాల..
# అభివృద్ధి



-మంత్రి ఎర్రబెల్లి దయాకర్

**నెక్కొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రంలో మునుపెన్నడు లేని విధంగా బీఆర్ఎస్ పాలనలో గ్రామాలు అభివృద్ధి పథంలో ముందుకు పోతున్నాయని పంచాయతీరాజ్,గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం మండలంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలకు మంత్రితో పాటు నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పాల్గొని శంకుస్థాపనలు చేశారు. ఆలంకానిపేట నుండి చిన్న కోర్పోల్ వరకు 4.67 కిమి మేరకు నూతన బిటి రోడ్డు నిర్మాణ పనులకు, చిన్నకోర్పోల్ నుండి పెద్ద కోర్పోల్ రోడ్డుపై హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం, చెక్ డ్యాం, రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకు స్థాపన నిర్వ హించారు..

2లో..



- అధికారులు చేసిన తప్పులకు అడ్డంగా బుక్ అయిన అన్నదాతలు
- 40 శాతానికే పరిమితమైన రుణాలు మాఫీ
- సమాధానం చెప్పకుండా చీదరించుకుంటున్న బ్యాంకర్లు
- చోద్యం చూస్తున్న అధికార యంత్రాంగం

## కొలిక్కి రాని రుణమాఫీ గురించి రైతుల..
# నిరీక్షణ

2లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

అధికారులు చేసిన తప్పిదాలకు అన్నదాతలు అడ్డంగా బుక్ అయ్యారు. రుణమాఫీ నిధులు అందక ఒకవైపు కొత్తరుణం పుట్టక మరోవైపు అన్నదాతలు నిత్యం బ్యాంకుల చుట్టూ తిరుగుతూ అరిగోసలు పడుతున్నా జిల్లా ఉన్నతాధికారులు పట్టించుకోవడం లేదని వ్యవసాయ రైతాంగం దుమ్మెత్తి పోస్తున్నారు. కనీసం వాణిజ్య బ్యాంకులో తమకు మాఫీ నిధులు ప్రభుత్వం జమ చేసినట్లు సెల్‌ఫోన్‌లకు ఎస్ఎంఎస్ రూపంలో మెసెజ్‌లు వచ్చిన తమ ఖాతాలో ఎందుకు డబ్బులు జమ కాలేదని ప్రశ్నిస్తే బ్యాంకు అధికారులు చీదరించుకుంటున్నారనే తప్ప పరిష్కార మార్గం చూపడం లేదని సర్వత్రా ఆరోపణలు వినిపిస్తున్నాయి. గతంలో ప్రభుత్వం ప్రకటించిన రుణమాఫీ నిధులు నేరుగా రైతుల సేవింగ్ ఖాతాలో జమ అవుతే ప్రస్తుతం ప్రకటించిన రుణమాఫీ నిధులు నేరుగా రైతుల సేవింగ్ ఖాతాలో జమ అవుతే ప్రస్తుతం బ్యాంకర్లు తెలివిగా రైతుల నుండి బకాయి రుణాలను రాబట్టుకోవాలని ఉద్దేశ్యంతో రాష్ట్ర స్థాయి బ్యాంకర్ల సమావేశంలో..

## ఓరుగల్లుకు మళ్లీ రానున్న మంత్రి
# కేటీఆర్



- 9న మూడు నియోజకవర్గాల్లో సుడిగాలి పర్యటనలు
- మంత్రి వరస పర్యటనలతో జోష్‌లో గులాబీ దళం
- కాంగ్రెస్, కమలం పార్టీల్లో ఖరారు కానీ అభ్యర్థులు
- నిరుత్సాహంతో పార్టీ శ్రేణులు
- అభ్యర్థులను ప్రకటించకపోయిన గడప గడపకు పోటాపోటీ కాంగ్రెస్ ఆశవాహులు

2లో..

## ఎంజీఎం ఆస్పత్రిలో ప్రారంభమైన ఎంఆర్ఐ స్కానింగ్ సేవలు

పాల్గొన్న మంత్రి ఎర్రబెల్లి, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే, కలెక్టర్



**పోచమ్మ మైదాన్, అక్టోబర్ 07, ప్రభాతవార్త**

వరంగల్ మహానగరంలోని ఎంజీఎం ఆస్పత్రిలో టైప్1, 2 మధుమేహ ప్రత్యేక క్లినిక్‌ను శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, కలెక్టర్ ప్రావీణ్య, శాసన సభ్యులు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌లతో కలిసి శనివారం పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 10.60 కోట్లతో..

2లో..

## నర్మెట సీఐ నాగబాబు, ఎస్ఐ అనిల్‌ను
# సస్పెండ్ చేసిన సీపీ

2లో..

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

భూ సమస్య వివయంలో బాధితులపై అక్రమ కేసులు నమోదు చేసి బాధిత వ్యతిరేకులకు భూమిని స్వాధీనం పర్చేందుకు యత్నించిన నర్మెట సీఐ నాగబాబు, ఎస్ఐ అనిల్‌ను సస్పెండ్‌చేస్తూ వరంగల్ పోలీస్ కమిషనర్ ఏవీ.రంగనాథ్ శనివారం ఉత్తర్వులుజారీచేశారు. భూతగాదా విషయంలో గత ముప్పై సంవత్సరాలుగా బాధితుల స్వాధీనంలో ఉన్న భూమిని కేవలం ధరణి పోర్టల్ ఉన్నది అన్నసాకును చూపిస్తూ పోలీస్ ద్వారా భూకబ్జాదారులకు బాధితుల భూమిని ఇప్పించేందుకు స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ కబ్జాదారులకు సహాయ...

## ధాన్యం కొనుగోలుకు జిల్లా వ్యాప్తంగా....
# 117 సెంటర్లు

- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :**

వానాకాలం 2023-24ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లాస్థాయి ధాన్యం కొనుగోలు..



16లో..

# మంత్రి కేటీఆర్ పర్యటన ఏర్పాట్లను పరిశీలించిన ఎమ్మెల్యే, కలెక్టర్

పరకాల,ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** చల్లా ధరా మ్రెడ్డి కలెక్టర్ సిక్తా పట్నాయక్,ఏసిపి కిషోర్‌కుమార్, మున్సిపల్ చైర్మన్ సోదా అనిత,వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి కమిషనర్ శేషాంజన్‌స్వామిలతో కలిసి ఏర్పాట్లను శనివారం పరిశీలించారు.తొలుత వివిధ శాఖల అధికారులతో మున్సిపల్ కార్యాలయంలో సమావేశ మయ్యారు.మంత్రి పర్యటనలో భాగంగా రూ.114 కోట్ల 65లక్షలతో మున్సి పాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్స వాలు చేయ నున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు.ఆయాశాఖల అధికారులకు చేయాల్సిన ఏర్పాట్లను పలు సూచనలు చేశారు .సమావేశ అనంతరం వ్యవసాయ మార్కె ట్‌లో హెలిప్యాడ్, డిగ్రీ కళాశాల భవనం నిర్మాణ స్థలాన్ని తహశీల్దార్,ఆర్డీవో నూతన భవనాలను సమావేశ స్థలాన్ని నూతన మున్సిపాలిటీ భవనాన్ని సందర్శించారు. అధికారులు, ప్రజాప్రతి నిధులు సమన్వయంతో పని చేసి మంత్రి కేటీఆర్ పర్యటనను విజయవంతం చేయా లని ఎమ్మెల్యే కలెక్టర్‌లు తెలిపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి కేటీఆర్ ఈ నెల 9న మద్యాహ్నం 1గంటకు హెలి కాప్టర్ ద్వారా పరకాల వ్యవసాయ మార్కె ట్‌కు చేరుకుని అక్కడి నుండి నేరుగా నూతనంగా మున్సిపల్ కార్యాలయం చేరుకుంటా రన్నారు. అక్కడ రూ.114 కోట్ల65లక్షలతో మునిస్ఞ పాలిటీ పరిధిలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత్స వాలు ,బిసి మైనార్టీ ,క్రిస్టియన్, దళిత బంధు,రెండు పడకల ఇండ్లు గృహలక్ష్మి లబ్దిదారులకు ప్రొసిడింగ్ పత్రాలను అందజే యనున్నట్లు పేర్కొన్నారు.ఈ బహిరంగ సభకు బిఆర్ఎస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు ప్రజలు,పెద్ద సంఖ్యలో హాజరై విజయవంతం చేయాలని ఎమ్మెల్యే కోరారు.కార్య క్రమంలో ప్రజాప్రతి నిధులు, అదనపు కలెక్టర్ మహేం దర్‌జీ, ఎస్సి కార్పొరేషన్ ఈడీ మాధవీలత, బిసి కార్పొరేషన్ ఈడీ రాంరెడిడ,ఆర్డీవో శ్రీనివాస్,ఆర్ అండ్ బి,పంచాయితీరాజ్, ఇరిగేషన్, మున్సి పల్, ఆరోగ్య పలు శాఖల అధికారులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్ పాలనలోనే గ్రామాల అభివృద్ధి

నెక్కొండ, అక్టోబర్ 7, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :** అలంకానిపేట నుండి చిన్న కోర్పోల్ వరకు 4.67 కిమి మేరకు నూతన బిటి రోడ్డు నిర్మాణ పనులకు,చిన్నకోర్పోల్ నుండి పెద్ద కోర్పోల్ రోడ్డుపై హైలేవల్ బ్రిడ్జి నిర్మాణం, చెక్ డ్యాం,రోడ్డు బ్రిడ్జి నిర్మాణ పనులకు శంకుస్థాపన నిర్వహించారు.ఇన్‌పుట్ సబ్సిడీ చెక్కుల అందజేశారు.అనంతరం మంత్రి మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ప్రజల అవసరాలను గుర్తించి ముఖ్యమంత్రి కేసీఆర్ అనేక అభివృద్ధి కార్యక్రమాలను చేపడుతున్నారని,80వేల కోట్లు ఖర్చు చేసి రైతులకు రెండు పంటలకు కాళేశ్వరం ప్రాజెక్టుతో నీరు అందిస్తున్న మహానుభావుడు కేసీఆర్ అని అన్నారు.ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ పరిధిలో నెక్కొండ మండలంలోని పెద్ద కోర్పోల్ వద్ద 20 కోట్ల రూపాయలతో వంతెన నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశామన్నారు.నెక్కొండ మండలానికి 250 కోట్ల నిధులతో ఒకే టర్మ్‌లో అభి వృద్ధి చేశామన్నారు .నెక్కొండ మండ లాన్ని నెంబర్ వన్ దిశగా అభివృద్ధి చేస్తున్నామన్నారు.ఈ కార్యక్ర మంలో జడ్పి ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న, నెక్కొండ మండల ఎంపిపి జాటోతు రమేష్, జడ్పిటిసి సరోజన హరికిషన్, పిఏసిఎస్ చైర్మన్లు మారం రాము, జలగం సంపత్ రావు, మండ పార్టీ అధ్యక్షులు సంగని సూరయ్య, కొమ్ము రమేష్ యాదవ్, గుంటుక సోమయ్య, కొణిజేటి భిక్షపతి, క్లస్టర్ బాధ్యులు, పలు గ్రామా ల సర్పంచులు, ఎంపీటీసీలు, ఇతర ప్రజాప్రతి నిధులు, సంబంధితాధికారులు పాల్గొన్నారు.

# ఓరుగల్లుకు మళ్లీ రానున్న మంత్రి కేటీఆర్

హన్మకొండ,అక్టోబర్07,
ప్రభాతవార్త ప్రతినిధి

**మొదటి పేజి తరువాయి :**ఈ నెల 10లోపు తెలంగాణ రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలకు కేంద్ర ఎన్నికల కమిషన్ నోటిఫికేషన్ విడుదల చేయనున్న నేపథ్యంలో అధికార బిఆర్ఎస్ పార్టీ దూకుడు పెంచింది.ఓరుగల్లు ఉమ్మడి జిల్లాకు ఈ నెల 9న రాష్ట్ర బిఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ మంత్రి కేటీఆర్ పాలకుర్తి,పరకాల, భూపాలపల్లి ఒకే రోజు మూడు నియోజకవర్గాల్లో వేల కోట్ల రూపాలయలతో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు ప్రారంభోత స్ఞవాలతో పాటు బహిరంగ సభల్లో హాజరు కాను న్నారు. దీంతో మంత్రి కేటీఆర్ వరుస పర్యటనతో గూలాబీ దళం జోష్‌లో ఉన్నారు. కాగా కాంగ్రెస్,కమలం పార్టీల్లో ఎమ్మెల్యే అభ్యర్థులను ప్రకటించకపోవడంతో ఆయా పార్టీ శ్రేణుల్లో అయోమయం నెలకొంది. తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియాగాంధీ ఇటీవల ఆరు గ్యారంటీల మేనిఫెస్టోతో ప్రకటించడంతో రాష్ట్ర వ్యాప్తంగా కా ంగ్రెస్ మేనిఫెస్టోకి ప్రజలు ఆకర్షితులై ఈ సారి కాంగ్రెస్ అధికారంలోకి వచ్చే అవకాశలు మెండుగా ఉన్నప్పటికీ అభ్యర్థులు ప్రకటన ఆలస్యం కావడంతో ఆశవాహులు పోటాపోటీతో ఆరు గ్యారంటీల మేనిఫెస్టోతో గడప గడపకు ప్రచారాన్ని విస్తృతం చేస్తున్నారు.కాగా ఓరుగల్లు ఉమ్మడి జిల్లాలో కమలం పార్టీ క్యాడర్ అంతంత మాత్రమే ఉండగా మూడు స్ధానంలో నిలిచి నట్లుగా రాజకీయ విశ్లేకులు భావిస్తున్నారు. కాంగ్రెస్, కమలం పార్టీల అభ్యర్థులు ఆయా పార్టీల అధిష్టానం చుట్టూ హైదరాబాద్ నుండి ఢిల్లీ నుండి హైదరాబాద్‌కు ప్రదర్శనలు చేస్తూనే తమ తమ వర్గీయులకు తమకే టికెట్ ఖరారు అయిందని పార్టీ శ్రేణులకు లీకులు ఇస్తూ ప్రచారం చేయాలని సంకేతాలు ఇస్తున్నారు.కాగా కాంగ్రెస్ మేనిఫెస్టోకు దీటుగా గూలాబీ దళపతి సీఎం కేసీఆర్ మరిన్ని ప్రజా సంక్షేమ పథకాలతో మేనిఫెస్టోను తయారు చేస్తూ ఈ నెల 16న ఓరుగల్లు వేదికగా ప్రటిసా్తమని మంత్రి కేటీఆర్ బహిరంగ సభల్లో వెల్లడిస్తూ ఎన్నికల సమరానికి సిద్ధం కావాలని ఓరుగల్లు గూలాబీ శ్రేణులకు పిలుపునివ్వడంతో బిఆర్ఎస్ అభ్యర్థులు ప్రస్తుత ఎమ్మెల్యేలు తమ ప్రచారాన్ని ముమ్మరం చేశారు.కాగా రెండు రోజుల వ్యవధిలోనే ఓరుగల్లుకు మళ్లీ మంత్రి కేటీఆర్ ఓరుగల్లు పర్యటనకు వస్తుండడంతో మరింత పొలిటికల్ వేడెక్కింది.

# ఎంజిఎం ఆస్పత్రిలో ఎంఆర్ఐ స్కానింగ్ సేవలు ప్రారంభం

పోచమ్మ మైదాన్,అక్టోబర్ 07, ప్రభాతవార్త



**మొదటి పేజి తరువాయి :**వరంగల్ మహానగరంలోని ఎంజిఎం ఆస్పత్రిలో టైప్1, 2 మధుమేహ ప్రత్యేక క్లినిక్‌ను శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాశ్, కలెక్టర్ ప్రవీణ్య, శాసన సభ్యులు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్‌లతో కలిసి శనివారం పంచాయతీరాజ్ శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ద్వారా రూ. 10.60 కోట్లతో ఎంజిఎంలో ఏర్పాటు చేసిన న్యూన్ అత్యాధునిక రహిత ఎంఆర్ఐ హీలియం స్కానింగ్ కేంద్రం దక్షిణ భారత దేశంలో మొదటిది. మన దేశంలోనే ఇది మూడో కేంద్రమని వారు తెలిపారు. ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలో తెలంగాణలో మెరుగైన వైద్య సేవలు అందిస్తూ దేశ వ్యాప్తంగా ఆరోగ్య సూచికల్లో తెలంగాణ మూడో స్థానానికి చేరు కుం దని అన్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల పడకల దగ్గర నుంచి మెడి సిన్, ఆస్పత్రుల్లో వస తులు, వైద్యంతో పాటు వైద్య విద్య, మెడికల్ కాలేజీల సీట్లు ఇలా ఒక్కటి కాదు వైద్యరంగంలో ఎంతో అభివృద్ధి సాధించి తెలంగాణ రాష్ట్రం దేశానికే మోడల్‌గా నిలిచిందని మంత్రి తెలిపారు. వరంగల్ నగరంలో త్వరలో 24 అంతస్తులతో ఏర్పాటు చేస్తున్న హెల్త్ సిటి ప్రారంభమై 36 మెడికల్ విభాగాల ద్వారా కిడ్నీ, హార్టు ట్రాన్స్‌ప్లాంట్ వంటి వైద్య సేవలందిస్తామని అన్నారు. ఎంజిఎంలో కరోనా సమయంలో డాక్టర్లు చేసిన సేవలు వెల కట్టలేనివన్నారు. ముఖ్యమంత్రి స్వయంగా కరోనా సమయంలో ఎంజిఎం సందర్శించి వైద్యులను అభినందించారన్నారు. అనుభవం గల వైద్యులు ఆ ఆస్పత్రిలో స్టెంట్, ఓపెన్‌హార్టు సర్జీలు చేయడం అభినందనీయమన్నారు. వెయ్యి పడకలకు అప్‌గ్రేడ్ చేస్తూ ఎంజిఎం ఆస్పత్రి రూపు రేఖలు మార్చిన ముఖ్యమంత్రి కేసిఆర్, ఆరోగ్య శాఖ మంత్రి హరీష్‌రావుకు వారు ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ రామ తేజస్విని శిరీష్, ఎంజిఎం పర్యవేక్షకులు చంద్రశేఖర్, ఆర్ఎంఓ హరీష్‌రావు, వైద్యులు తదితరులు పాల్గొన్నారు.

# నర్మెట సీఐ నాగబాబు, ఎస్ఐ అనిల్‌ను సస్పెండ్‌చేసిన సీపీ

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

**మొదటి పేజి తరువాయి :**భూ సమస్య విషయంలో బాధితులపై అక్రమ కేసులు నమోదు చేసి బాధిత వ్యతిరేకులకు భూమిని స్వాధీనం పర్చేందుకు యత్నించిన నర్మెట సీఐ నాగబాబు, ఎస్ఐ అనిల్‌ను సస్పెండ్‌చేస్తూ వరంగల్ పోలీస్ కమిసనర్ ఏవి.రంగనాథ్ శనివారం ఉత్తర్వులుజారీచేశారు. భూతగాదా విషయంలో గత ముప్పై సంవత్సరాలుగా బాధితుల స్వాధీనంలో ఉన్న భూమిని కేవలం ధరణి పోర్టల్ ఉన్నది అన్నసాకును చూపిస్తూ పోలీస్ ద్వారా భూకబ్జాదారులకు బాధితుల భూమిని ఇప్పించేందుకు స్థానిక సర్కిల్ ఇన్‌స్పెక్టర్, ఎస్ఐ కబ్జాదారులకు సహాయ సహకారాలు అందచేయడంతో పాటు బాధితులపై అక్రమంగా కేసులు నమోదు చేయడంతో బాధితులు పోలీస్ కమిషనర్‌కు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదుపై స్పందించిన పోలీస్‌కమిషనర్ పోలీస్ కమిషనరేట్ కార్యాలయంలోని డీసీపీ, ఏసీపీ స్థాయి అధికారులు క్షేత్రస్థాయిలో విచారణ జరిపించడంతోపాటు స్థానిక ప్రజల వాంగ్మూలం ఆధారంగా బాధితులను ఇబ్బందులకు గురిచేయడంతోపాటు బాధిత వ్యతిరేకులకు స్థానిక సీఐ నాగబాబు, ఎస్ఐ అనిల్ సహకరించినట్లుగా నిజనిర్ధారణ కావడంతో ఇరువురు పోలీస్ అధికారులను సస్పెండ్‌చేస్తూ వరంగల్ సీపీ ఉత్తర్వులు జారీచేశారు.

# కొలిక్కి రాని రుణమాఫీ

**ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్**

**మొదటి పేజి తరువాయి :**అప్పు ఖాతాల్లో జమ చేయాలని కొరివి పెట్టించి మార్గదర్శకాలను జారీ చేయించుకున్నారు. అక్కడే అసలు సమస్య ఎదురైంది. వాస్తవంగా డిశంబర్ 11,2018 లోపు పంట రుణాలు పొందిన రైతులు వివరాలు పంపమని స్పష్టమైన ఆదేశాలు ప్రభుత్వం జారీ చేస్తే అతి తెలివిగా వ్యవహించిన బ్యాంకర్లు సేవింగ్ ఖాతాలు పంపకుండా నేరుగా అప్పు ఖాతా నెంబర్‌లను ప్రభుత్వానికి నివేదికల రూపంలో పంపించారు. కాగా ఇటీవల ప్రభుత్వం ఎన్నికలలో ఇచ్చిన హామీ మేరకు రుణమాఫీ నిధులను రైతుల ఖాతాలో జమ చేసేందుకు శ్రీకారం చుడితే గతంలో పంపిన అప్పు ఖాతా వివరాలు పూర్తిగా బ్యాంకుల్లో క్లోజ్ చేయడంతో మాఫీ చేసే నిధులు జమకు నోచుకోక ప్రభుత్వానికి తిరిగి వెళ్తున్నాయి ఫలితంఆ అనేకమంది అన్నదాతలు నిత్యం రుణమాఫీ నిధుల కోసం బ్యాంకుల చుట్టూ చెప్పులరిగేలా తిరుగుతున్నా పరిష్కార మార్గం మాత్రం లభించక అరిగోసలు వరద కురిపిస్తుంది. బ్యాంకర్లు రైతు వారి వివరాలు పంపే సందర్భంలో సేవింగ్ ఖాతాలు పంపకుండా లోన్ అప్పు ఖాతాలను పంపడంతో అనేకమంది రైతులకు రుణమాఫీ నిధులు అందకుండా పోయాయి. కాగా కొందరు రైతులు ఇప్పటికే లోన్‌లు చెల్లించడం, కొన్ని ఖాతాలు డిఫాల్డ్ కావడం కొన్ని బ్యాంకులు మరో బ్యాంకుల్లో విలీనం కావడం లాంటి కారణాలతో ఆలస్యం జరుగుతోందని అధికారులు చెబుతున్నారు. ఇదిలా ఉండగా 22,100 ఖాతాలు డిఫాల్ట్ ఉన్నట్లు అధికారిక గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ఉమ్మడి నల్గొండ జిల్లాలో 2018 డిశంబర్ 11నాటికి 6,35,386 మంది రైతులు రూ.1లక్ష లోపు రూ.3015.46కోట్లు రుణాలు తీసుకున్నారు. యాదాద్రి జిల్లాలో 118015 మంది రైతులు రూ.629.66 కోట్ల రుణాలు తీసుకున్నట్లు తెలిసింది. ఇందులో రూ.46వేల509 మంది రైతులకు రూ.258.47 కోట్ల నిధుల ఖాతాలో జమ చేయడం జరిగిందని జిల్లా వ్యవసాయ శాఖ అధికారులు పేర్కొంటున్నారు. యాదాద్రి భువనగిరి జిల్లాలో 1,18,036 మంది రైతులకు సుమారుగా 942.14 కోట్ల రుణమాఫీ నిధులు రైతుల ఖాతాల్లో జమ కావాల్సి ఉంది. దీంతో వారి రుణ ఖాతాలను బ్యాంకులు క్లోజ్ చేశాయి. ఈ కారణంగా వారి ఖాతాలు ఇప్పుడు కనిపించడం లేదు. సాంకేతిక కారణాలతో నిలిచిపోయిన రుణమాఫీ నిధులను రైతుల సేవింగ్ ఖాతాలలో నేరుగా రైతుల ఖాతాలో జమ చేసి వ్యవసాయ రైతాంగానికి ఉపశమనం కల్పించాల్సిన అవసరం ఎంతైనా ఉంది. ప్రభుత్వం ఎంతో మహోన్నత లక్ష్యంతో వ్యవసాయ రైతాంగానికి బాసటగా నిలవాలనే ఆకాంక్షతో రుణమాఫీ పథకాన్ని ఈ నిర్ధేశించిన లక్ష్యాలను సార్ధకత నెరవేరాలంటే అధికారులు చేసిన తప్పిదాలను తక్షణమే సరిచేసి రైతులకు ఆపన్నహస్తం ఏ మేరకు అందిస్తారో వేచి చూడాల్సిందే..

# అనారోగ్యంతో గ్రామీణ వైద్యుడు మృతి

చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

అనారోగ్యంతో గ్రామీణ వైద్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకుడు మృతి చెందిన సంఘటన మండలంలోని జల్లి గ్రామంలో శనివారం నెలకొంది. గ్రామానికి చెందిన గ్రామీణ వైద్యుడు కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు ఇరుకుల మార్కండేయ కొద్ది రోజులుగా అనారోగ్యంతో బాధపడుతున్నారు. ఈ క్రమంలో ఆరోగ్యం విషమించి మృతి చెందినట్లు స్థానికులు తెలిపారు. విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి గ్రామానికి చేరుకొని మృతదేహం పై పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. వీరి వెంట మొగిలి వెంకట్ రెడ్డి, యాకయ్య గౌడ్, నన్నెబోయిన రమేష్ యాదవ్, వర్కింగ్ ప్రెసిడెంట్ సిద్దన రమేష్, గ్రామ పార్టీ అధ్యక్షులు బాదవత్ బాలు నాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రామీణ వైద్యుల సంతాపం...



సీనియర్ ఆర్ఎంపీ వైద్యులు మండల గౌరవ అధ్యక్షులు ఇరుకుల మార్కండేయ గుర్తుపట్ల మండలానికి చెందిన గ్రామీణ వైద్యులు సంతాప వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శి ంచారు. పరామర్శించిన వారిలో ఆర్ఎంపీ పిఎంపి మండల అధ్యక్షుడు నార్లపురం ఐలయ్య, డివిజన్ కోశాధికారి జన్ను నరేష్, సీనియర్ వైద్యులు హుస్సేన్, ఉపాధ్యక్షులు జగన్, కత్తి స్వామి, రాజకుమార్, వెంకన్న, యాకయ్య, షర్ఫుద్దీన్, రఫీ, యాకుబ్ పాషా, మెరుగు శ్రీనివాస్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# డెంగ్యూ, మలేరియా విష జ్వరాలకు గడగడ వణుకుతున్న మంగపేట

మంగపేట రూరల్ ప్రభాతవార్త:



మంగపేట మండల వ్యాప్తంగా వస్తున్నా డెంగ్యూ, మలేరియా విష జ్వరాలకు ప్రభుత్వం త్వరగా స్పందించి ప్రజలకు నాణ్యమైన చికిత్స అందించాలని, మంగపేట మండలంలో 23 గ్రామ పంచాయితీలో ఎక్కడ చూసిన ప్రజలు ఈ విష జ్వరాలతో బాధ పడుతున్నారని సమన్వయ కార్యకర్త గుగ్గిళ్ల సురేష్ మాదిగ అన్నారు. అధికారులు, డాక్టర్లు ఈ జ్వరాల విషయంలో శ్రద్ధ తీసుకోవాలి రోజుకో ఇద్దరు లేదా ముగ్గురు జ్వరాల వల్ల మరణిస్తున్నారని, అదే విధంగా మంగపేట పిహెచ్సీలో ఇద్దరు డాక్టర్లను నియమించాలని, మంగపేట పిహెచ్సీలో కూడా ట్రీట్మెంట్ చేయాలి బెడ్స్ సౌకర్యాలు కూడా కేటాయించాలని, మంగపేట పిహెచ్సీలో ట్రీట్మెంట్ సౌకర్యం అందుబాటులో ఉంచాలని అన్నారు. ప్రజలకు ఓపి రాసి టెస్టులు చేసి మందులు ఇచ్చి పంపించకుండా వారికి వచ్చిన రిపోర్ట్లను బట్టి పీహెచ్సీలోనే మెరుగైన ట్రీట్మెంట్ అందించేలా చేయాలని, ఎన్ని డబ్బులు పెట్టి కొన్న గాని పోయిన ప్రాణం తిరిగిరాదని, ప్రజలు డబ్బులు లేక ప్రభుత్వ హాస్పిటల్స్ కు వస్తున్నారని, ప్రైవేట్ హాస్పిటల్ కు వెళ్తే వేలకు వేలు ఫీజులు దోచుకుంటున్నారని, మంగపేట హాస్పిటల్లో ప్రజలకు వస్తున్న వ్యాధులకు మెరుగైన ట్రీట్మెంట్ అందించాలని డిమాండ్ చేశారు.

# ఆశా వర్కర్లు న్యాయమైన డిమాండ్లను పరిష్కరించాలి

-13వ రోజుకు చేరిన ఆశావర్కర్ల సమ్మె



తాడ్వాయి ప్రభాతవార్త:

ఆశా వర్కర్లు నిర్వహించే సమ్మెలో భాగంగా 13వ రోజుకు చేరింది. ఈ సందర్భంగా ఆశా వర్కర్ల యూనియన్ మండల అధ్యక్షురాలు నాలి జయసుధ మాట్లాడుతూ.. చాలీచాలని వేతనాలతో ఆశా వర్కర్లు ఇబ్బందులు పడుతున్నామని ఆవేదనచెందారు. తీవ్ర కరోనా సమయంలో ఎంతో సేవ చేశామని, ఆశాలు సేవలు అమోఘం అంటూ మెచ్చుకున్న ప్రభుత్వం రూ.9750 జీతంతో సరిపెట్టిందన్నారు. చాలీచాలని జీతంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ప్రభుత్వం రూ.18వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. తమ సమస్యలు వెంటనే పరిష్కరించే వరకు ఆందోళన విరమించేది లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ముంకిడి రమాదేవి, కె నాగమణి, రజిని, రమాదేవి, పద్మ, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

# పండిట్, పి.ఈ.టి అధ్యాపకులకు న్యాయం చేయండి

వరంగల్ అక్టోబర్ 07 ప్రభాతవార్త:

ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న రాష్ట్రీయ ఉపాధ్యాయ పండిత పరిషత్తు అధ్యాపకులకు అన్యాయం జరుగుతుందని తెలంగాణ విభాగం ఆర్.యు.పి.పిటి.ఎస్ జిల్లా అధ్యక్షులు కక్కెర్ల రమేష్ అన్నారు. శనివారం ఆయన ఒక ప్రకటన విడుదల చేస్తూ ప్రపంచ తెలుగు మహ సభల సాక్షిగా ప్రకటించిన పండిట్, పి.ఈ.టిల అప్ గ్రేడ్ పోస్టులు ఉన్నత పాఠశాలల్లో పనులు చేస్తున్న వి.ఈ పోస్టులు యస్.జిటి లకు హై కోర్టు తీర్పు ప్రకారం ఇస్తే ఎక్కడ పని చేయాలి రెండు దశాబ్దాలుగా అనుభవం ఉన్న పండితులను కాదని యస్.జి. వ్యాకరణంశాలు ఎలా భోదిస్తారు.

# ములుగు ప్రజల కోసం కేసిఆర్ వదిలిన నాగా (జ్యోతి) స్త్రం

**త్యాగాల వారసత్వం జ్యోతక్క**

**ఆదివాసీల అభివృద్ధికే ఏటూరునాగారం**

**డివిజన్ ఏర్పాటు చేసిన సిఎం కేసిఆర్**

**ములుగులో జ్యోతక్క గెలుపు ఖాయం**

**నాగజ్యోతి తోనే ములుగు మరింత అభివృద్ధి**

**తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి**



ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :

ములుగు ప్రజల మరింత అభివృద్ధి కోసం రాష్ట్ర ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు ప్రత్యర్థి అభ్యర్థి సీతక్కపై నాగాస్త్రం వదిలారని తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. ములుగు మండలంలోని దేవగిరిపట్నంలో శనివారం ఆయన ప్రభాతవార్త తో మాట్లాడుతూ ఆదివాసీల అభివృద్ధి కోసమే సిఎం కేసిఆర్ ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు చేశారని ఆయన అన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రవేశపెట్టిన పలు సంక్షేమ పథకాలు తెలంగాణ రాష్ట్రంతో పాటు ములుగు జిల్లాలో ప్రతి ఇంటిగడపకు చేరాయని ఆయన తెలిపారు. ఉద్యమ స్ఫూర్తితో ఉన్న త్యాగాల కుటుంబం నుండి వచ్చిన బిఆర్ఎస్ ములుగు జిల్లా అభ్యర్థి నాగజ్యోతి గెలుపు ఖాయమని ఆయన అన్నారు. తల్లిదండ్రులు బడే నాగేశ్వర్ రావు అలియాస్ ప్రభాకరన్న, బడే జ్యోతి మావోయిస్టు పార్టీలో చేరి ప్రజల అభివృద్ధి కోసం పోరాటం చేసి ఉద్యమంలోనే నేలకొరిగారని, దీనితో నాగజ్యోతి నానమ్మ, తాతల సంరక్షణలో పెరిగిందని, ఎంతో కష్టపడి ఉన్నత చదువులు చదివిందని ఆయన పేర్కొన్నారు. జ్యోతక్క బ్యాలెట్ ద్వారా ప్రజల అభివృద్ధి కోసం బిఆర్ఎస్ పార్టీలో చేరిందని ఆయన తెలిపారు. తాడ్వాయి మండలం కాల్వపల్లి గ్రామానికి చెందిన ఆమె గ్రామసర్పంచ్గా ఇండిపెండెంట్ నియామకమై కేసిఆర్ సంక్షేమ పథకాల పట్ల ఆకర్షితులై కొద్ది రోజుల్లోనే బిఆర్ఎస్ పార్టీలో చేరి తాడ్వాయి మండలం జడ్పీటీసీగా గెలువడంతో పార్టీ అధిష్ఠానం ఆమెను జడ్పీ వైస్ చైర్మన్గా ఎంపిక చేసిందని సతీష్ రెడ్డి పేర్కొన్నారు. జడ్పీటీసీగా, జడ్పీ వైస్ చైర్మన్గా, జడ్పీ చైర్మన్గా ఆమె ములుగు జిల్లాలో ఎంతో అభివృద్ధి చేసిందని, కేసిఆర్ సంక్షేమ పథకాలను అర్హులైన ప్రతి ఒక్కరికి అందేలా కృషి చేసిందని తెలిపారు. ప్రజల కష్టాలు తెలిసిన, ఆదివాసీ బిడ్డగా, త్యాగాల కుటుంబం నుంచి వచ్చిన జ్యోతక్క గెలుపు ఖాయమైందని అన్నారు. ములుగు నియోజకవర్గంలో ఆమె ఏ గ్రామానికి వెళ్లిన ప్రజలు ఆమెకు బ్రహ్మరథం పడుతున్నారని పేర్కొన్నారు. ములుగు జిల్లా ప్రజల ఆకాంక్షను గుర్తించిన కేసిఆర్ 2018 ఎన్నికల్లో తమ పార్టీ అభ్యర్థి ఓటమి పాలైన ఇచ్చిన మాటకు కట్టుబడి ములుగు జిల్లా ఇచ్చాడని తెలిపారు. మల్లంపల్లి ప్రాంత ప్రజల కోసం మండలం ఏర్పాటు చేయడం జరిగిందని, ఆదివాసీ గిరిజనుల కోసం ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు చేయడం జరిగిందని ఆయన వివరించారు. జిల్లా ఏర్పాటుతో వేలది కోట్లు వెచ్చించి పలు అభివృద్ధి పనులు చేపడుతున్నారని సతీష్ రెడ్డి తెలిపారు. ఇప్పటి వరకు ములుగు జిల్లాలో సుమారు 2 వేల కోట్లతో పలు అభివృద్ధి పనులు చేపట్టారని, ములుగులో మెడికల్ కాలేజీ ఏర్పాటుకు రూ. 180 కోట్ల నిధులు మంజూరు, అన్ని హంగులతో ఏరియా ఆసుపత్రి ఏర్పాటు, గ్రామ గ్రామాన సిసి రోడ్లు, బ్రిడ్జిల నిర్మాణం చేశారని, ఈ సందర్భంగా ఆయన వెంట దేవగిరిపట్నం ఎంపీటీసీ విజయ లక్ష్మీ భర్త రమేష్ రెడ్డి, బిఆర్ఎస్ గ్రామ కమిటీ అధ్యక్షులు, నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# నేరాలు-దారుణాలు

## లక్షా ఇరవై వేల రూపాయల సీజ్



స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 7 ప్రభాతవార్త :

సీపీ ఆదేశాల మేరకు ఏసీపీ సుందరగిరి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో స్థానిక రైల్వేస్టేషన్ వద్ద శనివారం వాహనాలు తనిఖీ నిర్వహించడం జరిగిందని సీఐ సట్ల రాజు తెలిపారు. తనిఖీ చేస్తున్న క్రమంలో సరైన పత్రాలు లేకుండా వాహనంలో తీసుకుపోతున్న లక్షా ఇరవై వేల రూపాయలను సీజ్‌చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఐ నాగరాజు, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

**– కొడకండ్లలో వాహనాల తనిఖీలు..:**

కొడకండ్ల..: మండలంలోని మొండ్రాయి క్రాస్ రోడ్డు వద్ద శనివారం వాహనాలు తనిఖీలను వర్ధన్నపేట ఏసీపీ రవిచంద్ర ఆధ్వర్యంలో నిర్వహించారు. సీఐ విశ్వేశ్వర్ మాట్లాడుతూ వాహనదారులు వాహనాలకు సంబంధించిన పత్రాలను వాహనాలలో ఉంచుకోవాలని, వాహనదారులు తమ వాహనాలకు సంబంధించిన పత్రాలను లేనియెడల వాహనాలు సీజ్ చేస్తామని ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో వాహనదారులు తప్పనిసరిగా వాహనాలకు సంబంధించిన ఇన్సూరెన్స్, లైఫ్ టాక్స్ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని కోరారు. కార్యక్రమంలో కొడకండ్ల, దేవరుప్పుల ఎస్ఐలు, సిబ్బంది పాల్గొన్నారు.

# పలు పార్టీల నుంచి బిఆర్ఎస్‌లో చేరిక



నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

నర్సంపేట రూరల్ మండలం ఆకుల తండా గ్రామ కాంగ్రెస్ మరియు బిజెపికి చెందిన 15 కుటుంబాలు శనివారం ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరినారు. దారావతు గణేష్, బానోతు యాకుబ్, దారావతు మహేందర్, దామెర సుధాకర్, బానోతు విజయ్, నానేబోయిన ఐలోని, భూక్య కిరణ్, దారావతు శంకర్, దారావత్ సుక్కి, ధారావాతు కస్నా, దారావత్ వసంత, ఆంగోతు జాంబ్రి, రత్నాపురం అంజయ్య, భూక్య రమేష్, మూడు హరిలో బిఆర్ఎస్‌లో చేరినారు. వీరిని పార్టీలోకి ఆహ్వానించి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గుగుల రాణా ప్రతాప్ రెడ్డి, బానోతు కిషన్, కక్కల రవి, దారావత్ విజయ్, సమ్మాలు, మూడు సుక్య శంకర్ లింగం, లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు.

# బిఎస్‌పి మండల కన్వీనర్ గద్దల కోమల

నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త



బిఎస్‌పి మహిళా కన్వీనర్‌గా మండలంలోని నారక్కపేట గ్రామానికి చెందిన గద్దల కోమలను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు నియోజకవర్గ మహిళా కన్వీనర్ గాదం స్వప్న పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన పార్టీ సమావేశంలో స్వప్న యాదవ్ మాట్లాడుతూ మండల మహిళా కన్వీనర్‌గా కోమలతో పాటు నరక్కపేట గ్రామ మహిళా కన్వీనర్‌గా బొచ్చు రమను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి సీనియర్ నాయకుడు వైనాల కార్తీక్, మహిళా విభాగం సభ్యులు తదితరులు పాల్గొన్నారు.




# శాంతి భద్రతలకు విఘాతం కలిగించ వద్దు

**-న్యాయమైన డిమాండ్ అయినప్పటికీని సంయమనం పాటించాలి -తాడిచర్ల భూనిర్వాసితులతో డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి**



**మల్హర్రావు, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

రానున్న రెండు నెలల్లో జరిగే సార్వత్రిక ఎన్నికల దృష్ట్యా మండలకేంద్రమైన తాడిచర్ల కాపురం టియస్ జెన్కో ఎఫెక్టెడ్ ఏరియా పరిధిలో గల భూనిర్వాసితులు అనుమతులు లేని ఎలాంటి ఆందోళనలు, ధర్నాలు, సభలు, సమావేశాలు నిర్వహించి శాంతి భద్రతల సమస్యకు విఘాతం కలిగించ వద్దని కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి అన్నారు. శనివారం కొయ్యూరు పోలీస్ స్టేషన్లో కాటారం సిఐ పొన్నమనేని రంజిత్ రావు, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్లతో కలిసి తాడిచర్ల, కాపురం టియస్ జెన్కో భూనిర్వాసితుల సంక్షేమ సంఘం సభ్యులు, గ్రామస్తులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కాటారం డిఎస్పీ గడ్డం రామ్మోహన్ రెడ్డి మాట్లాడుతూ..తాడిచర్ల ఉపరితల బొగ్గు గనికి 500మీటర్ల దేంజర్జోన్ పరిధిలోని నివాస గృహాలను సేకరించాలనే ప్రజల డిమాండ్లు న్యాయమైనవే అయినప్పటికీనీ త్వరలో రానున్న ఎన్నికల షెడ్యూల్ నేపథ్యంలో అనుమతులు లేని ఆందోళన కార్యక్రమాలు నిర్వహించి శాంతి భద్రతలకు విఘాతం కలిగించకుండా సంయమనం పాటించి పోలీసులకు సహకరించాలని కోరారు. పోలీసుల ఆదేశాలను విస్మరిస్తే చట్టపరమైన కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ సత్యనారాయణ, భూనిర్వాసితులు కమిటీ అధ్యక్షులు దండు రమేష్, ప్రధాన కార్యదర్శి అక్కపాక సమ్మయ్య, ఉపసర్పంచ్ చంద్రయ్య, నిర్వాసితులు రావుల ఆంజనేయులు, రామిడి గట్టయ్య, బొబ్బిలి రమేష్, సుంకరి రాణి, బూడిద మల్లేష్, తాండ్ర మల్లేష్, సాంభయ్య, సారయ్య తదితరులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతోనే నీచ రాజకీయాలు

**-కాంగ్రెస్ నాయకుల ధర్నా, రాస్తారోకో**
**-ఫ్లెక్సీల చింపివేతపై పెల్లుబికిన కాంగ్రెస్ నిరసనలు**



**కాటారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

రానున్న ఎన్నికల దృష్ట్యా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ బడుగు బలహీన వర్గాల ప్రజల శ్రేయస్సు కొరకు కాంగ్రెస్ పార్టీ 6గ్యారెంటీలను ప్రజల ముందుకు తీసుకొచ్చారని అన్నారు. ప్రజలలో కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన 6గ్యారంటీలకు వస్తున్న ఆదరణ తట్టుకోలేక కాంగ్రెస్ పార్టీ గ్యారంటీలకు సంబంధించిన ఫ్లెక్సీలను ప్రజల్లోకి వెళ్లకూడదనే దురుద్దేశ్యంతో ఫ్లెక్సీలను చింపివేశారన్నారు. మంథని నియోజకవర్గంలో పుట్ట మధు తన ఉనికి కోల్పోవడం జీర్ణించుకోలేక తన అనుచరులతో నీచ రాజకీయాలకు పాల్పడుతున్నారని, రానున్న ఎన్నికల్లో మంథని ప్రాంత ప్రజలు పుట్ట మధుకి డిపాజిట్ కూడా ఇవ్వకుండా ఓడిస్తారన్నారు. కాటారం మండల కాంగ్రెస్ పార్టీ, యూత్ కాంగ్రెస్ నాయకులు పుట్ట మధు ఓటమి భయంతో చేస్తున్నటువంటి నీచ రాజకీయాలకు వ్యతిరేకంగా ధర్నా కార్యక్రమం నిర్వహించి అనంతరం పోలీస్ స్టేషన్లో ఫ్లెక్సీలను చింపేసిన దుండగులను త్వరగా పట్టుకొని తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదు చేశారు. ఈధర్నా రాస్తారోకో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, కాటారం ఎంపిపి పంతకాని సమ్మయ్య, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు చీమల సందీప్, ఎస్సీ సెల్ మండల అధ్యక్షుడు గద్దల రమేష్, డిసిసి ఉపాధ్యక్షుడు గద్దె సమ్మిరెడ్డి, చీర్ల తిరుపతి రెడ్డి, కుంభం రమేష్ రెడ్డి, వసుల మొగిలి, అజ్మీర శ్రీకాంత్ నాయక్, షఫీ కాంగ్రెస్ పార్టీ అన్ని విభాగాల నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## నిత్యం ఇదే తంతు మరీ..!

**-దిగబడ్డ కంకర లారీ..**
**-శాశ్వత మరమ్మతులు చేపట్టాలని వేడుకోలు**



**మహాముత్తారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మహాముత్తారం మండలకేంద్రంలోని వాగు అవుతల నిత్యం వాహనాల దిగబడడమే జరుగుతుందని. గత సంవత్సరం కురిసిన భారీ వర్షాలకు రోడ్డుకు గండి పడగా అధికారులు తాత్కలిక మరమ్మతు చర్యలు చేపట్టి మమ అనిపించుకున్నారు. కాగా ఇటీవల కురిసిన భారీ వర్షాలకు దెబ్బతిని శనివారం ప్రభుత్వ ఆసుపత్రి వద్ద కంకర లారీ దిగబడి పోయింది. దీంతో కొద్దిసేపు రాకపోకలు నిలిచిపోయాయి. అధికారులు చర్యలు తీసుకొని శాశ్వత మరమ్మతులు చేపట్టి నిత్యం ఇలాంటి ఘటనలు జరుగకుండా చూడాని మండల ప్రజలు కోరుతున్నారు.

## లేబర్ కార్డు దారులకు ఉచిత వైద్య పరీక్షలు

**నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

ప్రభుత్వం ద్వారా అందించిన లేబర్ కార్డు దారులకు ఆదివారం నల్లబెల్లి మండల కేంద్రంలోని గ్రామపంచాయతీ ఆవరణలో ఉచితంగా రక్త, మూత్ర, కంటి, వినికిడి, కిడ్నీ,థైరాయిడ్లకు సంబంధించిన పరీక్షలకు ఉచితంగా నిర్వహించడం జరుగుతుందని పంచాయతీ పాలక మండలి పేర్కొంది.తెలంగాణ రాష్ట్ర లేబర్ వెల్ఫేర్ శాఖ వారి నేతృత్వంలో 50కి పైగా ఈ వైద్య పరీక్షలు నిర్వహించడంతోపాటు ప్రజలకు అవగాహన కల్పిస్తారని వారు పేర్కొన్నారు.ఈ అవకాశం గ్రామ ప్రజలు సద్వినియోగపర్చుకోవాలని పాలకమండలి కోరింది.ఉదయం 7 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు ఈ శిబిరం నిర్వహించడం జరుగుతుందన్నారు.

## కేసీఆర్ పాలనలో ఉద్యమకారులకు వివక్షత



**చెన్నారావుపేట, అక్టోబర్ 6, ప్రభాతవార్త**

ప్రత్యేక రాష్ట్రం కోసం శ్రమించి ప్రాణ త్యాగాలు చేసిన ఉద్యమకారులకు కేసీఆర్ పాలనలో అడుగడుగునా వివక్షత ఎదురవుతుందని బీఎస్పి రాష్ట్ర కార్యదర్శి నియోజకవర్గ ఇన్చార్జి డాక్టర్ గుండాల మదన్ కుమార్ అన్నారు.ప్రజా ఆశీర్వాద యాత్రలో భాగంగా శనివారం మండలంలోని ఉప్పరపల్లి కోనాపురం లింగాపురం గొల్లపల్లి గురజాల గ్రామాలలో ముదిరాజ్ సంఘాలు కుల సంఘాలను ఎస్సీ ఎస్టీ బీసీ సంఘాలు బిఎస్పి శ్రేణులు కలిసి నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉద్యమకారులకు సరైన గుర్తింపు లేక ఇబ్బందులు పడుతున్న ప్రభుత్వం పట్టించుకోవడం లేదన్నారు.ఈ కార్యక్రమంలో మాసాని రమేష్, తూర్పు నియోజకవర్గ పుప్పి తలయ జిల్లా నాయకులు గజ్జి దయాకర్, నర్సంపేట నియోజకవర్గ బాధ్యులు జిల్లా కార్యదర్శి బుర్ర సాగర్, నాయకులు ఒంటరి రాములు, తనుగుల శ్రీకాంత్, జవాజి లక్ష్మణ్, ముదిరాజ్ జవాజి , ప్రణయ్, ముదిరాజ్ నరసింహా రావు, ముదిరాజ్ చందు, మంచాల హరీష్, కళ్యాణ్, నితిన్ తదితరులు పాల్గొన్నారు.

## మధ్యాహ్నం భోజన యూనియన్ వర్కర్ల నిరవధిక సమ్మె



**కాటారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

కాటారం మండలకేంద్రంలోని తహశీల్దార్ కార్యాలయం ఆవరణలో గత కొన్ని రోజులుగా మధ్యాహ్న భోజన వర్కర్లు నిరవధిక సమ్మె నిర్వహిస్తున్నారు. నిరవధిక సమ్మెలో భాగంగా శనివారం మధ్యాహ్నం భోజనం వర్కర్ల నిరవధిక సమ్మెలో జిల్లా అధ్యక్షురాలు సుగుణ హాజరై మాట్లాడారు. మధ్యాహ్న భోజన వర్కర్లకు గత ఆరు నెలల నుండి వేతనాలు వంట బిల్లులు పెండింగ్లో ఉన్నాయని, పెండింగ్లో ఉన్న బిల్లులను వెంటనే పరిష్కరించి మధ్యాహ్న భోజన వర్కర్లకు వేతనాలు బిల్లులు వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని అన్నారు. అలాగే వంట గ్యాస్ పాత్రలు అందించే బాధ్యత ప్రభుత్వాలదేనని, వేతనాలు వంట గ్యాస్ పాత్రలు సకాలంలో అందించకపోతే రాష్ట్ర వ్యాప్తంగా ధర్నాలు, రాస్తారోకోలు ఉధృతం చేస్తామని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలపై మండిపడ్డారు. ఈనిరసన కార్యక్రమంలో కాటారం మండల అధ్యక్షురాలు గంట లావణ్య, ప్రధాన కార్యదర్శి శారధ, సంయుక్త కార్యదర్శి బొడ్డు మధునమ్మ, కోశాధికారి గౌని స్వరూప, కార్యవర్గ సభ్యులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి చేయూత



**కాటారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని చింతకాని గ్రామంలో వనపర్తి రామ చంద్రం మరణించగా వారి కుటుంబాన్ని బిజేపి నాయకులు శనివారం పరామర్శించారు. బిజేపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చంద్రుపట్ల సునీల్రెడ్డి ఆదేశాల మేరకు బియ్యం బస్తాలను సహాయంగా అందజేశారు. మృతుని ఆత్మశాంతి చేకూరాలని కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఈపరామర్శలో బిజేపి మండల అధ్యక్షుడు బొమ్మన భాస్కర్ రెడ్డి, మండల ప్రధాన కార్యదర్శి పూసాల రాజేంద్ర ప్రసాద్, నాయకులు నిడిగొండ పున్నం, మండల ప్రభాకర్ రెడ్డి, వడ్లకొండ సతీష్, బూత్ అధ్యక్షుడు అల్లం లక్ష్మీనారాయణ, వనపర్తి రాము, కాటారపు అశోక్, దయ్యం రమేష్ తదితరులు ఉన్నారు.

## సిఎంఆర్ఎఫ్ చెక్కును పంపిణీ చేసిన మార్కెట్ చైర్మన్ పోలసాని

**గణపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని సీతారాంపూర్ గ్రామానికి చెందిన ఓర్సు ప్రశాంత్కు రూ.46వేలు ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కు మంజూరు అయ్యింది. కాగా భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణ రెడ్డి ఆదేశాల మేరకు భూపాలపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహారావు లబ్దిదారునికి చెక్కును అందజేశారు. ఈకార్యక్రమంలో సర్పంచ్ రామంచ భద్రయ్య, ఎంపిటీసీ మంద అశోక్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, గ్రామశాఖ అధ్యక్షుడు వైనాల వెంకటేష్, నాయకులు గంధం ఓదాకర్, మినుగు అశోక్, సలుపల రవి, యాకుబ్, కృష్ణ, రామచంద్రు, గుండు సుభాష్, ఆశాధపు సునీల్, సనాపూరి రాకేష్, హాఫీజ్ తదితరులు పాల్గొన్నారు.



# కేటీఆర్ సభను విజయవంతం చేయాలి




**-మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు**

**రాయపర్తి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

ఈ నెల 9న తొర్రూర్ మండల కేంద్రంలో జరిగే కేటీఆర్ బహిరంగ సభను విజయవంతం చేయాలని రాష్ట్ర పంచాయతీరాజ్ గ్రామీణాభివృద్ధి శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు కోరారు. శనివారం మండల కేంద్రంలోని బిఆర్ఎస్ మండల పార్టీ కార్యాలయంలో పార్టీ ముఖ్య నాయకులతో సమీక్ష సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మండలం నుండి అధిక సంఖ్యలో సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు మునవత్ నరసింహ నాయక్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుధీర్ రెడ్డి, రైతు బంధు మండల అధ్యక్షుడు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు, మండల నాయకులు సంతోష్ గౌడ్, పోగులకొండ వేణు, సర్పంచ్ గారే నర్సయ్య, వివిధ గ్రామాల సర్పంచులు, మండల పార్టీ నాయకులు, వివిధ గ్రామాల పార్టీ నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.




## సామాజిక శాస్త్రాల విద్యార్థికి సమాజంపట్ల అవాహన ఉంటుంది



**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7 ప్రభాతవార్త :**

సామాజిక శాస్త్రాల విద్యార్థులకు సమాజంపట్ల ఎక్కువ అవగాహన ఉంటుందని కాబట్టి నాయకత్వ పటిమ బీఏ విద్యార్థులకు ఉంటుందన్నారు. శనివారం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాలలో బీఏ విభాగం సీనియర్ విద్యార్థులు జూనియర్ మొదటి సంవత్సరం విద్యార్థులకు స్వాగత సమావేశం కళాశాల ఆడిటోరియంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య బన్న ఐలయ్య ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. సమాజంలో నిత్యం ఎదురవుతున్న సమస్యలపట్ల బీఏ విద్యార్థులు గమనిస్తారని అన్నారు. అదేవిధంగా సమాజాన్ని నిరంతరం పరిశీలిస్తున్న విద్యార్థులు ఆర్థిక సామాజిక సాంస్కృతిక విప్లవాత్మకమైన మార్పులను గమనించాలని కోరారు. కార్యక్రమంలో డాక్టర్ భిక్షపతి, డాక్టర్ లక్ష్మీనారాయణ, డాక్టర్ చారి, డాక్టర్ సదాశివ్, డాక్టర్ దాస్, డాక్టర్శేషు, డాక్టర్ హరికుమార్, ఉప్పలయ్య, వీరస్వామి, చిర్రరాజు, పుల్లారమేష్, సదానందం, సంజీవ, ఆదిరెడ్డి పాల్గొన్నారు.

# సమ్మేటివ్ వన్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలి

**-జిల్లా డిసిఇబి సెక్రెటరీ గారే కృష్ణమూర్తి**

**రాయపర్తి, అక్టోబర్ 7ప్రభాతవార్త**

సమ్మేటివ్ వన్ పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని జిల్లా డిసిఇబి సెక్రెటరీ గారే కృష్ణమూర్తి అన్నారు. శనివారం మండల కేంద్రంలోని ఉన్నత పాఠశాల, ప్రాథమిక పాఠశాల మైలారం గ్రామంలోని ప్రాథమిక పాఠశాల పానిష్ తండా పాఠశాలలను ఆయన సందర్శించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు రాసినటువంటి జవాబు పత్రాలను ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేసి విద్యార్థులకు



ఫలితాలు అందజేయాలని పరీక్షలలో వెనుకబడినటువంటి విద్యార్థులను గుర్తించి వారికి పాఠ్యాంశాలకు సంబంధించినటువంటి అంశాలు పునర్చన చేసి మెరుగైన ఫలితాలు వచ్చే విధంగా చూడాలని అని అన్నారు. పరీక్ష సమయంలో విద్యార్థులు భయాందోళన చెందకుండా సమర్థవతంగా రాయుటకు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు చొరవ యూపాలని తెలిపారు. విద్యార్థులు పరీక్షలు వ్రాసినటువంటి జవాబు పత్రాలను పరిశీలించారు. ఇప్పటివరకు నిర్వహించినటువంటి సబ్జెక్టు వారి పరీక్షల జవాబు పత్రాలు ఎప్పటికప్పుడు మూల్యాంకనం చేయాలని సూచించారు. అ కార్యక్రమంలో మైలారం ప్రధానోపాధ్యయురాలు ఉమాదేవి, ఉపాధ్యాయులు వనీత తదితరులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు కానుకగా బతుకమ్మ చీరలు



**రాయపర్తి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

బతుకమ్మ పండుగ సందర్భంగా ఆడబిడ్డలకు కానుకగా సీఎం కేసీఆర్ బతుకమ్మ చీరలు అందిస్తున్నారని జడ్పిటీసి రంగు కుమార్ గౌడ్ అన్నారు. శనివారం మండలంలోని మైలారం గ్రామంలో బతుకమ్మ చీరలను సర్పంచ్ లేతాకుల సుమతి యాదవ రెడ్డితో కలిసి పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బతుకమ్మ పండుగ సందర్భంగా తెలంగాణ ప్రభుత్వం మహిళలకు కానుకగా ఇస్తున్న బతుకమ్మ చీరలను మహిళలకు పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. అనంతరం లబ్ధిదారులకు కళ్యాణ లక్ష్మి చెక్కులను పంపిణీ చేశారు. మండల పార్టీ ఉపాధ్యక్షుడు గబ్బేట బాబు, గ్రామ పార్టీ అధ్యక్షుడు ఎలమంచి శ్రీనివాస్ రెడ్డి, ఎంపీటీసీ గాడిపెల్లి వెంకన్న, కోఆప్షన్ మెంబర్ ఆశ్రఫ్ పాషా, పిఏసిఎస్ డైరెక్టర్ గబ్బేట లక్ష్మి యాకయ్య, గ్రామ పార్టీ ప్రధాన కార్యదర్శి గుడెల్లి వెంకన్న, వార్డ్ మెంబర్లు పరుపాటి రవీందర్ రెడ్డి, గాడిపెల్లి రాములు, బోయిని పెద్దులు, చిర్ర ఈరమ్మ, గుడెల్లి వెంకటయ్య, నర్సప్ప, గాడిపెల్లి వెంకటయ్య, పార్టీ ముఖ్య నాయకులు అమ్మి రెడ్డి, సంకినేని ఎల్లస్వామి, బోయిని కుమార్చ చిర్ర రామ్మూర్తి తదితరులు పాల్గొన్నారు.

## అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ప్రవేశానికి ఈనెల 20వరకు పొడిగింపు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7 ప్రభాతవార్త :**

డా. బీఆర్. అంబేద్కర్ సార్వత్రిక విశ్వవిద్యాలయం 2023-24 విద్యాసంవత్సరానికి డిగ్రీ, పీజీ కోర్సుల్లో ప్రవేశాలకు దరఖాస్తులకు చివరి తేదీ ఈనెల 20వరకు పొడిగించినట్లు డాక్టర్ బీఆర్. అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల అంబేద్కర్ సెంటర్ రీజినల్ కోఆర్డినేటర్ డాక్టర్ ఎ.రాజు తెలిపారు. ఆయా కోర్సుల్లో చేరడానికి విద్యార్థులు, ఫీజు తదితర వివరాలను ఆన్‌లైన్‌లో పొందుపర్చినట్లు తెలిపారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని, మరిన్ని వివరాలకు 7382929621 నంబర్‌ను సంప్రదించవచ్చునని తెలిపారు.

## ఈనెల 9నుంచి డిగ్రీ వార్షిక పరీక్షలు

**ఎడ్యుకేషన్ కేయూ, అక్టోబరు 7 ప్రభాతవార్త :**

2017సంవత్సరం కంటే ముందు ఇయర్ వైజ్ స్కీంలో ఉన్న కేయూ బీఏ, బీకాం, బీఎస్సీ విద్యార్థుల డిగ్రీ వార్షిక పరీక్షలు ఈనెల 9వ తేదీనుంచి ప్రారంభమవుతాయని, దీనికి సంబంధించిన సిలబస్‌లు అన్ని కాలేజీల ప్రిన్సిపాల్స్ వద్ద ఉన్నాయని, విశ్వవిద్యాలయ వెబ్‌సైట్‌లు కూడా అందుబాటులో ఉన్నాయని, ఈ సిలబస్‌కు అనుగుణంగా విద్యార్థులు పరీక్షలకు సిద్ధం కావాలని, విశ్వవిదానయలయ పరీక్షలనియంత్రణ అధికారి ఆచార్య పి.మల్లారెడ్డి, అదనపు పరీక్షల నియంత్రణ అధికారిని డాక్టర్ ఎం.తిరుమలదేవి ఒక ప్రకటనలో తెలిపారు.

## అసిస్టెంట్ కుక్ పోస్టుల దరఖాస్తుల ఆహ్వానం

**పర్వతగిరి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయంలో ఖాళీగా ఉన్న అసిస్టెంట్ కుక్ ఉద్యోగానికి దరఖాస్తులు కోరుతున్నట్లు పర్వతగిరి మండల విద్యాశాఖ అధికారి సిహెచ్ సత్యనారాయణ రావు, నోడల్ అధికారి గాయపు లింగారెడ్డిలు పత్రిక ప్రకటనలో తెలిపారు. దరఖాస్తు చేసే అభ్యర్థులు మహిళ అయి ఉండాలి. పర్వతగిరి మండలానికి చెందిన వారై ఉండాలి. మరియు వయస్సు 18 సం. నుండి 45 సం. మధ్య ఉండాలి. 7వ తరగతి ఉత్తీర్ణత సాధించి ఉండాలని తెలిపారు. సంబంధిత పత్రాలతో తేదీ 08-10-2023 నుండి 12-10-2023 వరకు ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 4 గంటల లోపు పర్వతగిరి మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ పాఠశాలలో దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. దరఖాస్తు చేసుకునే అభ్యర్థులు రెండు పాస్ ఫోటోలు, 7వ తరగతి ఉత్తీర్ణత పత్రము, కులము మరియు నివాసం పత్రాలను సమర్పించవలసిందిగా తెలిపారు.

## బిఆర్ఎస్ పార్టీ కార్యాలయ కార్యదర్శిగా సింహాద్రి



**రాయపర్తి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

బిఆర్ఎస్ పార్టీ మండల కార్యాలయ కార్యదర్శిగా మండల కేంద్రానికి చెందిన ఉబ్బని సింహాద్రిని శనివారం మండల పార్టీ ఇంచార్జి గుడిపూడి గోపాల్ రావు, మండల పార్టీ అధ్యక్షులు మునవత్ నర్సింహ్ నాయక్, మండల అభివృద్ధి కమిటీ చైర్మన్ బిల్లా సుదీర్ రెడ్డి నియమించారు. ఈ సందర్భంగా సింహాద్రి మాట్లాడుతూ తన ఎన్నికకు సహకరించిన మండల నాయకులకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన సర్పంచ్



**పర్వతగిరి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

పర్వతగిరి మండల కేంద్రంలోని గ్రామ పంచాయతీ కార్యాలయంలో దసరా పండుగ కానుకగా మన రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ మరియు వర్ధన్నపేట శాసనసభ్యులు వరంగల్ జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ఆరూరి రమేష్ ఆదేశానుసారం శనివారం బతుకమ్మ చీరలను సర్పంచ్ చింతపట్ల మాలతి సోమేశ్వర రావు, ఎంపీటీసీ మాడుగుల రాజు, ఉప సర్పంచ్ రంగు జనార్ధన్, బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రంగు కుమార్‌లు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి రఘు, వార్డు సభ్యులు నీరటి బుచ్చమ్మ, చిదురు రజిత, బోట్ల గౌరమ్మ, నాగుల బాబు, ఏపిఎం కాంతయ్య, వివోఏలు ఉమ, కరుణ, సుబ్రమణ్యం పాల్గొన్నారు.

## ఆడబిడ్డలకు సర్కారు కానుక

**మున్సిపల్ చైర్మన్ సోదా అనిత**

**పరకాల, ప్రభాతవార్త**



తెలంగాణ ప్రభుత్వం దసరా పండగ సందర్భంగా ఆడబిడ్డలకు బతుకమ్మ చీరలను కానుకగా అందిస్తోందని పరకాల మున్సిపల్ చైర్మన్ సోదా అనిత అన్నారు. శనివారం2వ వార్డు కౌన్సిలర్ ఒంటెరు సారయ్య ఆధ్వర్యంలో బతుకమ్మ చీరల పంపిణీ చేశారు. ఈ సందర్భంగా చైర్మన్ సోదా అనిత మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం ప్రతియేటా 18 ఏళ్ల నిండిన ఆడపడుచులకు బతుకమ్మ దసరా పండగ సందర్భంగా చీరలను అందజేస్తుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ రేగూరి విజయపాల్‌రెడ్డి, కౌన్సిలర్ నల్లెల్ల జ్యోతి అనిల్‌కుమార్, శనిగరపు రజిని, నవీన్, మార్క ఉమాదేవి, రఘుపతి గౌడ్, రాజు, నాయకులు బొచ్చు వెంకటేష్, కోగిల సదానందం, బొచ్చు రవి, ఆర్పిలుపూర్ణిమ, వార్డు ఆఫీసర్, వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరలను పంపిణీ చేసిన కౌన్సిలర్

**పరకాల, ప్రభాతవార్త**



పరకాల మున్సిపల్ 17వ వార్డులో శనివారం చీరలను ఆ వార్డు కౌన్సిలర్ పాలకుర్తి గోపి మహిళలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ సంస్కృతి సాంప్రదాయంలో బతుకమ్మ పండగ అతి ముఖ్యమైందన్నారు. తెలంగాణ రాష్ట్రంలో జరుగుతున్న అభివృద్ధి సంక్షేమ కార్యక్రమాలు దేశంలోనే మరో రాష్ట్రంలో జ రగడం లేదని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో కోటి మందిపైగా మహిళలకు 254 డిజైన్లతో దాదాపు రూ.350 కోట్ల రూపాయల ఖర్చుతో చీరల పంపిణీ చేస్తున్నారనిఆయన అన్నారు. కార్యక్రమంలో మైనార్టీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అల్తాప్, వార్డు ప్రజలు పాల్గొన్నారు.

# ప్రభుత్వ పథకాల అమలు తీరుపై ప్రజల్లో చైతన్యం రావాలి

**-జనసేన నియోజకవర్గ ఇంచార్జీ శివకోటి యాదవ్**

**నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

ప్రస్తుత ఎన్నికల సమయంలో ప్రభుత్వం ఇచ్చే పథకాల అమలు తీరుపై ప్రజలందరిలో చైతన్యం రావాలని మీడియాకు ఇచ్చిన ఇక ప్రకటనలో జనసేన పార్టీ నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి మేరుగు శివకోటి యాదవ్ తెలిపారు. అలాగే కేవలం ఎన్నికల ముందు ఓట్ల కోసమే అన్నట్లుగా ప్రభుత్వ పథకాల హడావిడి, తమ పార్టీ కండువా కప్పుతున్న వారికే పథకాలకి అర్హులు అన్నట్లుగా అధికార పార్టీ నేతల వ్యవహార శైలి ఉందని తెలిపారు. పూర్తిస్థాయిలో అర్హులందరకీ నోచుకొని దళిత బంధ, గృహలక్ష్మి, బీసీ రుణాలు, డబుల్ బెడ్ రూమ్ ఇల్ల పథకాల, ఆసరా పెన్షన్లు పెండింగ్‌లో ఉన్నాయన్నారు. తద్వారా లబ్దిదారులందరికీ మేలు జరగడం లేదన్నారు. అలాగే తమ హక్కుగా పొందే ప్రభుత్వ ధనాన్ని ప్రజలకు పంచేందుకు అధికార ప్రజా ప్రతినిధులకు చేతివాటం ఎందుకని ప్రశ్నించారు. లబ్దిదారుల నుంచి వేలల్లో, లక్షల్లో వసూలు చేస్తూ అవినీతికి పాల్పడుతున్నారని తెలిపారు. అలాగే రాష్ట్ర ప్రభుత్వం వైఖరి పథకాల ప్రచారంలో ఆర్భాటం ఎక్కువ, అమలులో, ఆచరణలో తక్కువ అన్నట్లుగా ఉందన్నారు. వ్యవస్థలో మార్పు కోసం, అవినీతి నిర్మూలన దిశగా, ప్రజలకు సుపరిపాలన అందించే లక్ష్యంతో నూతనంగా ముందుకు వస్తున్న తమ జనసేన పార్టీ వైపు



కూడా ప్రజలు ఒకసారి ఆలోచించి రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో నర్సంపేట నియోజకవర్గంలో మద్దతు ఇచ్చి గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. ప్రజలు ఆశీర్వదిస్తే నిజమైన అభివృద్ధి అంటే ఏంటో చూపిస్తామనీ, ప్రజలందరికీ సేవకులుగా ఉంటూ అండగా నిలుస్తామన్నారు.

## డాక్టరేట్ పొందిన కాల్ నాయక్ తండా యువకుడు



**చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

మండలంలోని కాల్‌నాయక్ తండా గ్రామానికి చెందిన గుగులోతు కిషన్ డాక్టరేట్ పట్టా అందుకున్నారు. తండాకు చెందిన గుగులోతు సమ్మలు నాయక్ లక్ష్మి దంపతుల మొదటి సంతానమైన కిషన్ రసాయన శాస్త్ర విభాగంలో పిఎచ్‌డి పట్టా సాధించాడు. ఇప్పటివరకు తాను చేసిన 11 పరిశోధన పత్రాలు వివిధ ఇంటర్నేషనల్ జర్నల్స్ ప్రచురింపబడినాయి. ఉస్మానియా యూనివర్శిటీలో రసాయన శాస్త్ర విభాగంలో డాక్టర్ శివకుమార్ ఆధ్వర్యంలో తన పరిశోధన కొనసాగించారు. తాను చేసిన పరిశోధన అంశం చికిత్స పరంగా ముఖ్యమైన నైట్రోజన్ ఆక్సిజన్, హెటిరో సైకిల్స్ సంశ్లేషణ కోసం పెల్లడియం ఉత్ప్రేరక వ్యూహాలు అను యూనివర్శిటీ పీహెడి అవార్డును బహుకరించింది. మార్మూల గిరిజన తండా నుండి తన కుమారుడు రాష్ట్రస్థాయిలో పరిశోధన చేసి అవార్డు తీసుకోవడం వల్ల తల్లిదండ్రులు కుటుంబ సభ్యులు బంధువులు సంతోషం వ్యక్తం చేశారు. నేటి యువకులు విద్యార్థులు కిషన్‌ను ఆదర్శంగా తీసుకొని ముందుకు వెళ్లాలన్నారు.

## కమలం పార్టీ నుండి గులాబీ గూటికి



**నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు బొద్దిరెడ్డి ప్రతాపరెడ్డితో పాటు కన్నరావుపేట గ్రామ పార్టీ అధ్యక్షుడు ఇట్ట నిరంజన్ రెడ్డి కమలం పార్టీకి రాజీనామా చేసి నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సమక్షంలో గులాబీ గూటికి శనివారం చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో ఎన్నడూ లేని అభివృద్ధి నర్సంపేట నియోజకవర్గంలో అనతి కాలములోనే కనపడడంతో గమనించిన వివిధ పార్టీల కార్యకర్తలు నాయకులు బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని ఆయన పేర్కొన్నారు. తాను మాటలు చెప్పే నాయకుడిని కాదని, అభివృద్ధి పనులు చేసే ప్రజాసేవకుడిగా గుర్తించిన ప్రజలు నన్ను అన్ని విధాల ఆశీర్వదిస్తున్నారని ఎమ్మెల్యే పెద్ది తెలిపారు. అనంతరం ప్రతాపరెడ్డి, నిరంజన్ రెడ్డితో పాటు బిజెపి కార్యకర్తలు నాయకులు 20 కుటుంబాలు గులాబీ గూటికి చేరడంతో వారికి పార్టీ కండువా కప్పి ఎమ్మెల్యే పెద్ది ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో పార్టీ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, స్థానిక ఎంపిటిసి ఏడాకుల రవి, సర్పంచ్ తంగెళ్ల నిర్మల రవీందర్ రెడ్డి, క్లస్టర్ ఇన్చార్జులు, ముఖ్య నాయకులు, పార్టీ శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్‌గా రాజేశ్వరరావు

**నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్‌గా నల్లబెల్లి మండలంలోని రంగాపూర్ గ్రామానికి చెందిన మాజీ వైస్ ఎంపీపీ పాలకు రాజేశ్వర రావును ఏకగ్రీవంగా ఎంపిక చేసినట్లు నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఓ ప్రకటనలో తెలిపారు. ఈ సందర్భంగా రాజేశ్వర రావు మాట్లాడుతూ తనపై నమ్మకంతో నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి నల్లబెల్లి మండలం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు ఈ అవకాశాన్ని కల్పించినందుకు ఆయన వారికి కృతజ్ఞతలు తెలియజేశారు. అన్నదాతలకు అందుబాటులో ఉండి తన వంతు సహాయ సహకారాలు పూర్తిగా అందజేస్తామని రాజేశ్వర రావు తెలియజేశారు.

## క్రీడలతో స్నేహ సంబంధాలు మెరుగు

**నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



క్రీడలతో సంపూర్ణ ఆరోగ్యంతో పాటు స్నేహ సంబంధాలు మెరుగు పడతాయని నల్లబెల్లి గ్రామ సర్పంచ్ నానబోయిన రాజారాం పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ముఖ్య మంత్రి కేసీఆర్ ఇటీవల యువతకు క్రీడా చేయుత పేరుతో అందించిన క్రీడా సామాగ్రిని మండల కేంద్రంలోని శనివారం యువతకు సర్పంచ్ రాజారాం అందజేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపిటిసి జన్ను జయరావు, పంచాయతీ కార్యదర్శి ధర్మేంధర్, గ్రామ పంచాయతీ పాలకమండలి సభ్యులు, యువకులు, గ్రామస్తులు , సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ఆడపడుచుల పెద్దన్న కేసీఆర్

**నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



తెలంగాణ ఆడపడుచుల పెద్దన్న రాష్ట్ర ముఖ్యమంత్రి కేసీఆర్ అని నల్లబెల్లి సర్పంచ్ నానబోయిన రాజారాం, రైతు సమన్వయ సమితి మండ ల అధ్యక్షురాలు గోనెల పద్మా నరహరి పేర్కొన్నారు. మండల కేంద్రంలోని శనివారం రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందించిన బతుకమ్మ చీరలను మహిళలకు గ్రామ పంచాయతీ ఆవరణలో పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దేశంలో ఎక్కడా లేని విధంగా కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రంలో మన పండుగలకు గుర్తింపు తెచ్చే విధంగా ముఖ్య మంత్రి కేసీఆర్ అనేక పథకాలను చేపట్టాడని అందులో ఒకటి బతుకమ్మ చీరల పంపిణీ అని వారు గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో స్థానిక ఎంపీ టీసీ జన్ను జయరామ్, కో ఆప్షన్ సభ్యురాలు ఎండి నజీమా, నన్నే సాహెబ్, పంచాయతీ కార్యదర్శి ధర్మేందర్, వార్డు సభ్యులు, సిబ్బంది, గ్రామస్తులు, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## నల్లబెల్లి కాంగ్రెస్ అధ్యక్షునిగా బత్తిని మహేష్

**నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



నల్లబెల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షునిగా బత్తిని మహేష్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ మండల అధ్యక్షుడు చిట్యాల తిరుపతి రెడ్డి పేర్కొన్నారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన సమా వేశంలో తిరుపతి రెడ్డి మాట్లా డుతూ పార్టీ గ్రామ శాఖతో పాటు మండల మైనార్టీ సెల్‌ను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల మైనార్టీ సెల్ అధ్యక్ష లుగా ఎండి యాకుబ్ పాషా, ప్రదాన కార్యదర్శి ఎండి ఖాదర్‌లను ఎంపిక చేయడంతో పాటు నల్లబెల్లి గ్రామ శాఖ అధ్యక్షునిగా బత్తిని మహేష్, ప్రధాన కార్యదర్శిగా గాజు భిక్షపతిలను ఎన్నుకోవడం జరిగిందన్నారు. కార్యక్రమంలో మండల ప్రదాన కార్యదర్శి చార్ల శివారెడ్డి, వర్కింగ్ ప్రెసిడెంట్ ఎన్‌యుఐ నియోజకవర్గ అధ్యక్షులు యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పురుషోత్తం సురేష్, చరణ్ సింగ్, కోటి లింగయ్య, రవీందర్, అన్వేష్ పాల్గొన్నారు.




## పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలి

**-రాష్ట్ర అసోసియేట్ అధ్యక్షులు రవిచంద్ర**




**చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

సిపిఎస్‌కు బదులు పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని టిఎస్ సిపిఎస్ఈయు రాష్ట్ర అసో సియేట్ అధ్యక్షులు రవిచంద్ర అన్నారు. మండల కేంద్రం చెన్నా రావుపేటలో శనివారం అత్యవసర సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఎన్నికల లోపే సిపిఎస్ విధానాన్ని రద్దు చేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలన్నారు. రాష్ట్రంలో ఉన్న 2 లక్షల సిపిఎస్ ఉద్యోగ ఉపాధ్యాయులకు న్యాయం చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు భానోతు వెంకన్న, ప్రధాన కార్యదర్శి అజ్మీర స్వామి, జరుపల రమేష్ పావని, రమాదేవి, తగరం యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## అంగన్వాడి కేంద్రాన్ని సందర్శించిన అధికారులు

**చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త**



మండలంలోని ఉప్పరపల్లి గ్రామం లోని ఒకటవ అంగన్వాడి కేంద్రాన్ని సంబంధిత అధికారులు శని వారం సందర్శించారు. ప్రమాదకరంగా అంగ న్వాడి కేంద్రాన్ని పట్టించుకోని అధికా రులు అంటూ వార్త పత్రికలలో వచ్చే కథనానికి స్పంది ంచిన నర్సంపేట ఐసిడిపిఓ పద్మ వెంటనే గ్రామానికి చేరుకు న్నారు. కేంద్రాన్ని పరిశీలించి బిల్డింగ్ పైన పెంకులు కోతుల వలన పెంకులు పడవడం పాత బిల్డింగ్ అవ్వడం వలన వర్షాభావ పరిస్థితుల్లో గదుల్లో తేమ రావడంతో ప్రమాదకరమని వారు గుర్తించారు. కనుక కేంద్రాన్ని వేరే గదిలోకి(కిరాయి) మార్చమని అంగన్వాడీ టీచర్ని ఆదేశించామని వారు పేర్కొన్నారు. స్థానిక నాయకుల ద్వారా విషయాన్ని పత్రికలతో తెలుసుకున్న అధికారులు కేంద్రాన్ని సందర్శించడం పట్ల స్థానికులు వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్శనలో సూపర్వైజర్స్ రాధా, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## పోలీస్ ఉద్యోగాలు సాధించిన అన్నదమ్ములు





**చెన్నారావుపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త**

అన్నదమ్ములు పోలీస్ ఉద్యోగాలు సాధించి ఆదర్శంగా నిలిచిన సంఘటన చెన్నారావుపేటలో నెలకొంది. గ్రామంలోని రాజీవ్ నగర్ కాలనీకి చెందిన బర్ల కరుణ ప్రభాకర్ దంపతులకు ఇద్దరు కుమారులు ప్రభాకర్ పోలీస్ డిపార్మెంట్లో డ్రైవర్‌గా కరుణ గృహిణి. పెద్ద కుమారుడు దినేష్ ఎంటెక్, చిన్న కుమారుడు దిలీప్ బీటెక్ పూర్తి చేసి పోలీస్ ఉద్యోగాలకు సిద్ధమయ్యారు. తొలిసారిగా పోటీలో నిలిచి ఇద్దరు కుమారులు కానిస్టేబుల్‌గా ఎంపికయ్యారని తండ్రి ప్రభాకర్ తెలిపారు. ఒకరు ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ మరొకరు ఎక్సైజ్ శాఖలో ఉద్యోగాలు సాధించారన్నారు. అన్నదమ్ములు పోలీసులు ఎంపిక కావడంతో వారి కుటుంబంలో సంతోషం వెల్లి విరిసింది. వీరిని బంధువులు, స్నేహితులు, కాలనీ వాసులు అభినందించారు.

# పేదింటి బిడ్డ, పేదల కోసం పనిచేసే బిడ్డ



**బడే నాగజ్యోతిని అసెంబ్లీకి పంపిద్దాం**
**టిఎస్ రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి**
**గ్రామీణ యువత క్రీడల్లో రాణించాలి**
**ములుగు జడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి**
**కాంగ్రెస్, బిజెపి పార్టీల నుండి 30 మంది చేరిక**

**ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**
పేదింటి బిడ్డ, పేదల కోసం పనిచేసే ఆదివాసీ బిడ్డ బడే నాగజ్యోతిని అసెంబ్లీకి పంపించేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. ములుగు మండలంలోని జంగాలపల్లిలో ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతితో కలిసి పర్యటించి, యువకులకు శనివారం స్పోర్ట్స్ కిట్‌లు పంపిణీ చేశారు. మొదట వారు గ్రామ సర్పంచ్ మసరగాని అనిత రాణి, వార్డు సభ్యులతో కలిసి స్థానిక వెంకటేశ్వర స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా సతీష రెడ్డి మాట్లాడుతూ స్పోర్ట్స్ కిట్‌లను యువత సద్వినియోగం చేసుకోవాలని, క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయికి ఎదగాలని సూచించారు. 2014 కు ముందు ఇప్పుడు రాష్ట్రం ఏలా ఉంది, ఇప్పుడు ఎలా ప్రజలు ఆలోచించాలని తెలిపారు. ప్రజల కోసం పోరాడి అమరులైన తల్లిదండ్రుల ఆశయాలను పుణికిపుచ్చుకున్న నాగజ్యోతి ప్రజా సేవకే అంకితమయ్యారని అన్నారు. నాలుగేళ్ల రాజకీయ జీవితంలో ఎంతో మందికి అండగా నిలబడ్డ మచ్చలేని, నిజాయితీ కల్గిన వ్యక్తి నాగజ్యోతిని ఎమ్మెల్యేగా గెలిపించాలని ప్రజలను కోరారు. సర్పంచ్‌గా, జడ్పీటీసీగా, జడ్పీ చైర్మన్‌గా ఎదిగిన ఆమెను కేసిఆర్ బిఆర్ఎస్ ములుగు ఎమ్మెల్యే అభ్యర్థిగా ప్రకటించారని, యువ నాయకురాలికి యువత అండగా ఉండి గెలిపించుకోవాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రాభివృద్ధి ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వంతోనే సాధ్యమవుతుందని, ఇందులో ప్రజలు కేసిఆర్‌ను మూడవసారి గెలిపించి హ్యాట్రిక్ సాధించేందుకు సహకరించాలని ఆయన తెలిపారు. జడ్పీ చైర్మన్ నాగజ్యోతి మాట్లాడుతూ కేసిఆర్ సంక్షేమ పథకాలకు ఆకర్షితులై ములుగు నియోజకవర్గంలో ప్రతి గ్రామం నుండి బిఆర్ఎస్ పార్టీలో చేరుతున్నారని అన్నారు. అభివృద్ధిని కాంక్షించే వారు ఎవరైనా పార్టీలోకి రావచ్చునని, పార్టీలో చేరిన వారికి సముచిత స్థానం కల్పిస్తామని తెలిపారు. కాంగ్రెస్ పార్టీ నుండి బిఆర్ఎస్ లో చేరిన వారిలో వార్డు సభ్యురాలు మేకల సుశీల మొగిలి చేరినట్లు ఆమె పేర్కొన్నారు. బిఆర్ఎస్ నాయకులు కలవచర్ల శ్రీనివాస్ ఆధ్వర్యంలో జంగాలపల్లి గ్రామ పంచాయతీ రాంనగర్ కు చెందిన కాంగ్రెస్, బిజెపి యువ కార్యకర్తలు 30 మంది బిఆర్ఎస్‌లో చేరినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ గుండ కళ, విజయ, ములుగు జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు పోరిక విజయ రామ్ నాయక్, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు బాదం ప్రవీణ్, ములుగు టౌన్ అధ్యక్షులు చెన్న విజయ్, సీనియర్ నాయకులు ముడుతనపల్లి మోహన్, రమేష్ రెడ్డి, సాగర్, బిక్షపతి తదితరులు పాల్గొన్నారు.

# సిసి రోడ్డు పనులు ప్రారంభించిన ఎంపీపీ

**సిఎం కేసిఆర్ తోనే అభివృద్ధి సాధ్యం**
**ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్**

**ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**
ములుగు పట్టణ కేంద్రంలోని ప్రగతి కాలనీలో పలు అభివృద్ధి పనులను ములుగు ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ శనివారం ప్రారంభించారు. అందులో భాగంగానే ములుగు మండల పరిషత్ నిధుల నుండి రూ. 6 లక్షల వ్యయంతో మంజూరు అయినా సిసి రోడ్డు పనులకు ఎంపీపీ కొబ్బరికాయ కొట్టి పనులు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంపీపీ గండ్రకోట శ్రీదేవి సుధీర్ యాదవ్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర్ రావు తోనే



ములుగు జిల్లాతో పాటు రాష్ట్రం మరింత అభివృద్ధి సాధ్యమవుతుందని ఆమె పేర్కొన్నారు. బిఆర్ఎస్ ప్రభుత్వం ములుగు మండలంలో కోట్లాది రూపాయలతో పలు అభివృద్ధి పనులు చేపట్టడం జరిగిందని తెలిపారు. గత తొమ్మిదేళ్లుగా రాష్ట్రాన్ని అభివృద్ధి చేసి, బంగారు తెలంగాణకు బాటలు వేస్తున్నారని ఆమె పేర్కొన్నారు. గతంలో ఏ ప్రభుత్వం చేయని అభివృద్ధి పనులు కేసిఆర్ ప్రభుత్వం చేసిందని ఎంపీపీ శ్రీదేవి సుధీర్ యాదవ్ తెలిపారు. గతంలో ములుగులో రూ. 2 కోట్లతో అంతర్గత సిసి రోడ్డు పనులు చేపట్టినట్లు ఆమె వివరించారు. ములుగు పట్టణ కేంద్రంలో ఇంకా మిగిలిపోయిన పనులను గుర్తించి వీలైనంత త్వరలో పూర్తి చేస్తామని ఆమె పేర్కొన్నారు. మల్లంపల్లి మండలం ప్రకటించి ఆ ప్రాంత ప్రజల సంక్షేమానికి కేసిఆర్ పాటుపడుతున్నారని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు బుల్లెట్ ఓదెలు, గడ్డమీది భాస్కర్, కొత్తకొండ రవి, ట్యాంక్ సుభాష్, ప్రగతి కాలనీ వాసులు పాల్గొన్నారు.

# రెవెన్యూ డివిజన్‌గా ఏటూర్‌నాగారం

**ఎట్టకేలకు డివిజన్ కల సాకారం**
**హర్షం వ్యక్తం చేస్తున్న ప్రజలు**
**ప్రభుత్వ సేవలు చేరువై మండలాల అభివృద్ధికి ఆస్కారం**

**ఏటూర్‌నాగారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త:**
ఏటూర్‌నాగారంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిస్తూ శనివారం ప్రభుత్వం ఉత్తర్వులు జారీ చేసినట్లు తహసీల్దార్ సంధ్యారాణి ఒక ప్రకటనలో తెలిపారు. 2011 జనాభా లెక్కల ప్రకారం ఏటూర్‌నాగారం, మంగపేట, కన్నాయి గూడెం, వాజేడు, వెంకటాపురం ఐదు మండలాలతో రెవెన్యూ డివిజన్ ఏర్పాటు చేసే అవకాశం ఉంది. ఎట్టకేలకు ప్రభుత్వం ఎన్నికల ముందు ఏటూర్‌నాగారంను రెవెన్యూ డివిజన్‌గా ప్రకటిండంతో ఈ ప్రాంత ప్రజల కళ సాకారమైంది. రెవెన్యూ డివిజన్‌గా ప్రభుత్వం ప్రకటిండం పట్ల ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. రెవెన్యూ




డివిజన్ ఏర్పాటుతో పలు మండలాల్లో ప్రభుత్వ సేవలు మరింత చేరువై అభివృద్ధి చెందే అవకాశం ఉంటుందని చర్చించుకుంటున్నారు.

# లక్ష్మీదేవిపేటలో బ్రతుకమ్మ చీరల పంపిణీ

**మహిళా సంక్షేమానికి కేసిఆర్ పెద్దపీట**
**గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి**
**మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్**

**వెంకటాపూర్, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**
మహిళా సంక్షేమానికి సిఎం కేసిఆర్ పెద్దపీట వేస్తున్నారని మేడారం ట్రస్టుబోర్డు డైరెక్టర్ తండ రమేష్, గ్రామ సర్పంచ్ గట్టు కుమార స్వామి అన్నారు. వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామపంచాయతీ ఆవరణలో శనివారం మహిళలకు బ్రతుకమ్మ చీరలు, యువకులకు టీ షర్ట్స్ పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అన్ని కులాలకు, మతాల అభివృద్ధికి ప్రభుత్వం కృషి చేస్తుందని వారన్నారు. తెలంగాణ సాంప్రదాయాలను ప్రోత్స హించడంలో భాగంగా ప్రభుత్వం బ్రతుకమ్మ పండుగను పురస్కరించుకొని చీరలను అందించడం జరుగు తుందని తెలిపారు. యువ కులను ప్రోత్స హించేందుకు స్పోర్ట్స్ కిట్స్ గ్రామ పంచాయతీలకు అందించారని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీ పత్రి లక్ష్మీ దశరథం, రైతు సమన్వయ సమితి నాయకులు వీరగాని సాంబయ్య, బిఆర్ఎస్ మండల అధికార ప్రతినిధి ముడిగె రాజ్ కుమార్, జాగృతి జిల్లా నాయకులు



అంతటి రాము, గ్రామ కమిటీ అధ్యక్షులు గట్టు శ్రీనివాస్, మాజీ ఉప సర్పంచ్ నడిగొట్టు సుదర్శన్, వార్డు సభ్యురాలు రంగిశెట్టి రజిత, పంచాయతీ కార్యదర్శి ప్రసాద్ పాల్గొన్నారు.




## ములుగు మండలానికి దేవాదుల సాగు నీరు

**ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**




దేవాదుల నీటితో ములుగు మండలం సస్యశ్యామలం కానుందని తెలంగాణ రాష్ట్ర రెడ్కో చైర్మన్ ఏరువా సతీష్ రెడ్డి అన్నారు. దేవాదుల పైప్ లైన్ ప్రాజెక్టు నుండి గొలుసు కట్టు చెరువులకు సాగు నీళ్ల అందించేందుకు ఐబి డీఈ రవీందర్ రెడ్డితో కలిసి ఆయన ములుగు మండలంలోని పాకాలకు వెళ్లే పొట్లాపూర్ శివారులోని మోత్రాయ్ కుంట చెరువును శనివారం పరిశీలించారు. మ్యాప్ ఆధారంగా గ్రావిటీతో వాటర్ ఏ విధంగా చెరువులు, కుంటల్లోకి వెళుతుందనేది క్షేత్ర స్థాయిలో పరిశీలన చేశారు. దేవాదుల నీటిని మోత్రాయ్ కుంటలో విడుదల చేస్తే అక్కడి నుండి 6 కుంటలు చెరువులలోకి నీరు చేరి చివరగా జంగాలపల్లి చెరువులోకి నీరు చేరుతుంది. ఈ సందర్భంగా సతీష్ రెడ్డి మాట్లాడుతూ దేవాదుల నీటిని కుంటలోకి విడుదల చేస్తే కుంటల్లోకి నీరు చేరి రైతులకు సాగునీరందుతుందని తెలిపారు. ములుగు మండలంలోని పొట్లాపూర్, పత్తిపల్లి, దేవగిరి పట్నం, చింతల పల్లి, అన్నంపల్లి, జంగాలపల్లి గ్రామాలలోని 4 వేల ఎకరాల భూములకు సాగునీరు అంది, ఈ ప్రాంతమంతా సస్యశ్యామలం అవుతుందని ఆయన అన్నారు. ఈ సందర్భంగా పత్తిపల్లి ఎంపీటీసీ, ఎసీ ఎస్టీ అట్రాసిటీ మానిటరింగ్ కమిటీ సభ్యులు మహేశ్ నాయక్, ములుగు మాజీ ఎంపీపీ భర్త భూక్య మురళి, పొట్లాపూర్ సర్పంచ్ అంకిరెడ్డి, పీఏసీఎస్ డైరెక్టర్ వేల్పూరి సత్యనారాయణ రావు ఆయా గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## అడిగిన వెంటనే డివిజన్ ఇవ్వడం సంతోషం

**ములుగు, అక్టోబర్ 7, ప్రభాతవార్త :**
ములుగు జిల్లా ప్రజల పైన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు ఎంతో ప్రేమ ఉందని, అడిగిన వెంటనే మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు చేశారని ములుగు జడ్పీ చైర్మన్, బిఆర్ఎస్ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. గత పాలకుల హయాంలో అన్ని రంగాల్లో వెనుకబడిన ములుగును సిఎం కేసిఆర్ అభివృద్ధి చేస్తున్నారని తెలిపారు. నాడు ములుగు జిల్లాగా చేయడం, నేడు మల్లంపల్లి మండలం, ఏటూరునాగారం డివిజన్ ఏరా ్పటు చేయడం హర్షణీయమని అన్నారు. ఇటీవల మంత్రి హరీష్ రావు ములుగుకు వచ్చినప్పుడు నిండు సభలో తాను ఏటూరునాగారం డివిజన్ ఇవ్వాలని కోరగా ఆయన స ్పందించి సిఎం కేసిఆర్ దృష్టికి తీసుకెళ్లి పది రోజుల్లోనే ఏటూరునాగారం డివిజన్ ఏర్పాటు చేశారని తెలిపారు. ములుగును అభివృద్ధి పథంలో నడిపిస్తున్న ముఖ్యమంత్రి కేసిఆర్ రుణం తీర్చుకోలేనిదని నాగజ్యోతి పేర్కొన్నారు.

## స్వచ్ఛత కార్యక్రమంలో అందరూ భాగస్వామ్యం కావాలి

**అసిస్టెంట్ కమాండ్‌డెంట్ ప్రశూస్ద**



**వెంకటాపురం(నూగూరు), అక్టోబర్07, ప్రభాతవార్త:**
మండల కేంద్రంలో ఎఫ్39 బెటాలియంకి చెందిన సీఆర్పిఎఫ్ పోలీసులు గాంధీ జయంతి పురష్కరి ంచుకోని స్వచ్ఛత దినాల్లో భాగంగా స్వచ్ఛభారత్ కార్యక్రమంపై అవగాహన కల్పిస్తు స్దానిక వైద్యశాల అవరణలో చెత్తాచెదారాన్ని, పిచ్చి మొక్కలను తోలగించి స్వచ్ఛభారత్ కార్యక్రమాన్ని నిర్వహిచారు. ఈసందర్భంగా అసిస్టెంట్ కమాండెంట్ ప్రశూస్ద మాట్లాడుతూ ప్రతిఒక్కరు పరిసరాలతో పాటు, వ్యక్తిగత శుభ్రత పాటించాలని దాని ద్వారనే వ్యాదుల బారిన పడకుండా ఉంటారు అన్నారు స్వచ్ఛభారత్‌లోని స్వచ్ఛత దినాల్లో భాగంగా వెంకటేశ్వరస్వామీ దేవస్దానం, శిశాలయంలో ఇప్పటికే ఈకార్యక్రమం నిర్వహించగా ఇప్పుడు స్దానిక వైద్యశాలలో నిర్వహించడం జరిగింది అన్నారు ప్రతి ఒక్కరు ఇటువంటి కార్యక్రమంలో భాగస్వామ్యం అయి తమ గ్రామాలను స్వచ్ఛతగా మార్చుకోవలన్నారు. ఈకార్య క్రమంలో సిఆర్పిఎఫ్ ఇన్‌స్పెక్టర్ విజయ్‌కుమార్, ఎఫ్39 బెటా లియం సిబ్బంది పాల్గోన్నారు.

# కులవృత్తుల వారికి అధిక ప్రాధాన్యత

*మరిపెడ, అక్టోబర్07, ప్రభాతవార్త*

కులవృత్తుల వారు సాంఘికంగా, ఆర్థికంగా, రాజకీ యంగా ఎదగాలని సంకల్పంతో సిఎం కేసీఆర్ అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టారని డోర్నకల్ ఎమ్మెల్యే రెడ్యా నాయక్ అన్నారు. శనివారం మున్సిపాలిటి కేంద్రంలోని ఆడిటోరియంలో 188మంది బిసి బంధు లబ్ధిదారులకు చెక్కులను పంపిణీ చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. సిఎం కేసీఆర్ సబ్బండ వర్గాల ప్రజా సంక్షేమం కొరకు ఎనలేని కృషిచేస్తున్నారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేనివిధంగా బిసిబంధు, దళిత బంధు, పథకాలను ప్రవేశపెట్టి ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచారన్నారు. బిఆర్ఎస్ ప్రభు త్వం ప్రవేశపెట్టబోతున్న ఎన్నికల మ్యా నిఫెస్టోను ప్రతిపక్షపార్టీల వారు చూస్తే ఎన్ని కల్లో నిలబడడానికి కూడా జంకుతారన్నారు. తెలంగాణలో



గడప గడపకు బిఆర్ఎస్పార్టీ ప్రవే శపెట్టిన సంక్షేమ పథకాలు అందాయన్నారు. ఆ పథకాలే బిఆర్ఎస్ పార్టీ నాయకులను అధిక మెజార్టీతో గెలిపిస్తా యన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథా లయ సంస్థ చైర్మన్ గుడిపూడి నవీన్‌రావు, ఎంపిపి గుగులోతు అరుణరాంబాబు, జెడ్పిటిసి తేజావత్ శారధరవీందర్, మున్సిపల్ చైర్‌పర్సన్ గుగు లోతు సింధూరకుమారి, వైస్‌చైర్మన్ ముదిరెడ్డి బుచ్చిరెడ్డి, ఆయా మండలాల ఎంపిపిలు, జెడ్పిటిసిలు, ప్రజాప్రతినిధులు, సర్పంచ్‌లు, వార్డు మెంబర్లు, ఎంపిటిసిలు తదితరులు పాల్గొన్నారు.

# పిల్లలను గాలికొదిలేసిన సూపర్‌వైజర్, టీచర్

**-విధుల్లో ఉండి షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికి హాజరైన అంగన్వాడీలు**

**-ఎమ్మెల్యే సతీమణి వెంట ఇంద్రనగర్ సెక్టార్ సూపర్‌వైజర్, బిసికాలనీ టీచర్**

**-ఇంతా జరుగుతున్నా పట్టించుకొని అధికారులు**

*మహబూబాబాద్, అక్టోబర్07, ప్రభాతవార్త*

జిల్లాకేంద్రంలో ఇంద్రనగర్ సెక్టార్ సూపర్‌వైజర్ ఉషారాణి తన విధుల నిర్వహణలో తన సెక్టార్‌లో అంగన్వాడీ టీచర్లు విధులు సక్రమంగా నిర్వహిస్తారో లేదో అని సకాలంలో టీచర్లు వస్తున్నారో లేదో అని పిల్లలకు చదువు చెపుతున్నారో లేదో అని పర్యవేక్షించాల్సింది పోయి బిసి కాలనీ అంగన్వాడి టీచర్ సులోచనతో కలసి శుక్రవారం ప్రారంభమైన కాసం షాపింగ్‌మాల్ ప్రారంభోత్సవానికి వెళ్లారు. విదుల్లో ఉంటూ ఎలా షాపింగ్ మాల్ ప్రారంబోత్సవానికి వెళ్లారని పలువురు చర్చించుకుంటున్నారు. ఆలస్యంగా వెలుగులోకి వచ్చిన ఈ సంఘటనను చూసి పలువురు ఆశ్చర్యపోతున్నారు. వీరు ఉద్యోగం చేస్తునారా లేదా రాజకీయం చేస్తున్నారా అని తోటి ఉద్యోగులు సైతం అవాక్కవుతున్నారు. అంగన్వాడీ టీచర్ నెలలో ఒక్కరోజు కూడా స్కూలుకు వెళ్లకుండా వేరే వాళ్ళతో స్కూల్ నడిపిస్తున్నారని స్థానిక కాలనీవాసులు ఆరోపిస్తున్నారు. వీరికి పై అధికారులు సైతం



సహకరించడానికి ఇదే నిరద్శనం. పిల్లల భవిష్యత్తును గాలికోదిలేసి ఇలా షాప్‌ల ప్రారంబోత్సవాలకు వెళ్తున్నారని పలువురు మండి పడుతు న్నారు. ఇంత జరుగు తన్నా సంబందిత అధికారులు మాత్రం నిమ్మకు నీరెత్తనట్లు వ్యవహరిస్తున్నారు. ఇప్పటికైనా వీరిపై సంబందిత అధికారులు చర్యలు తీసుకొని పిల్లల భవిష్యత్తును కాపాడాలని ప్రజలు కోరుతున్నారు.

# పని చేసే ప్రభుత్వానికే మళ్లీ పట్టం కట్టాలి

**గూడూరులో ఎమ్మెల్యే సుడిగాలి పర్యటన**

**బిటి రోడ్లు, జిపి భవనాలకు శంకుస్థాపనలు**

**బతుకమ్మ చీరెలు, గొర్రెట యూనిట్ల పంపిణి**

*గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త*

రాష్ట్రంలో అన్ని వర్గాల సంక్షేమం కొరకు అహర్నిషలు కృషి చేస్తున్న బిఆర్ఎస్ ప్రభుత్వాన్నే ప్రజలు తిరిగి ఆశీర్వదించాలని మానుకోట ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ అన్నారు. గూడూరు మండలంలోని పలు గ్రామాల్లో శనివారం ఆయన సుడిగాలి పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాల్లో నూతనంగా మంజూరైన బిటిరోడ్లు, జిపి భవనాల నిర్మాణాలకు శంకుస్థాపనలు చేసారు. మహిళలకు బతుకమ్మ చీరెలు పంపిణి చేసారు. యాదవులకు మంజూరైన గొర్రెల యూనిట్లు అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికల వేళ మాయమాటలు చెపుతూ ప్రజల వద్దకు వస్తున్న మోసపూరిత పార్టీల మాటలు నమ్మవద్దని, అను నిత్యం ప్రజల కష్టాలలో పాలు పంచుకుంటూ వారి సంక్షేమం కోసం కృషి చేస్తున్న బిఆర్ఎస్ పార్టీనే మళ్లీ గెలిపించుకొని మూడోసారి ముఖ్యమంత్రిగా కెసిఆర్‌ను చూసుకోవాలని అన్నారు. గత పాలకులు ఏనాడు రైతులు, మహిళలు, విద్యార్థుల సంక్షేమం గురించి ఆలోచించలేదన్నారు. కెసిఆర్ అమలు చేస్తున్న



సంక్షేమ పథకాలు అందని కుటుంబం లేదని. అబ్ధి పొందని వ్యక్తి లేడని అన్నారు. పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ పథకాలు అందాయని అన్నారు. గృహలక్ష్మి, బిసి బంధు, దళిత బంధు, రైతు బంధు ద్వారా అందరిని ఆదుకుంటున్నదన్నారు. పాటిమీది తండాలో రూ.20 లక్షలతో నిర్మించనున్న గ్రామ పంచాయతి భవన నిర్మాణానికి, నాయకపల్లి గ్రామంలో సిడిపి నిధులు రూ.5లక్షలతో మంజూరైన గౌడ సంఘం కమ్యునిటీ హాల్ నిర్మాణానికి, దామరవంచ గ్రామంలో లక్ష్మీతండా వరకు రూ.69 లక్షలతో మంజూరైన బిటిరోడ్డు నిర్మాణానికి, మర్రిమిట్ట గ్రామంలో బందాల గడ్డతండా వరకు రూ.1.20 కోట్లతో మంజూరైన బిటిరోడ్డు నిర్మాణానికి, వెంగంపేట శివారు కర్రెచకృతండాకు రూ.80 లక్షలతో మంజూరైన బిటిరోడ్డు నిర్మాణానికి, భూపతిపేట శివారు కారంపొడితండాకు రూ. 72 లక్షలతో మంజూరైన బిటిరోడ్డు నిర్మాణానికి, సీతానాగారం నుండి ఆకులబండతండా వరకు రూ.40 లక్షలతో మంజూరైన బిటిరోడ్డు నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేసారు. చిర్ర కుంట తండాకు రూ.72 లక్షలతో బిట ీరోడ్డు, రాములు తండాలో రూ.24 లక్షలతో పిఆర్‌రోడ్డు, గాజులగట్టు నుండి పాటిమీదిగూడెం, సోమ్లాతండాల వరకు రూ.2.07 కోట్లతో మంజూరైన రెండు బిటిరోడ్ల నిర్మాణాలకు, గుండెంగ ప్రాంతంలో కూడా పలు బిటి రోడ్ల నిర్మాణాలకు ఎమ్మెల్యే శంకర్‌నాయక్ శంకుస్థాపన చేసారు. ఈ కార్య క్రమంలో వైస్‌ఎంపిపి ఆరె వీరన్న, జెడ్పీ కోఆప్షన్ సభ్యుడు ఎండి కాసిం, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు ముక్క లక్ష్మణ్‌రావు, ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు కిషన్, ఎంపిటిసి వాసుదేవరెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్ష, కార్యదర్శులు వేం వెంకట కృష్ణారెడ్డి, నూకల సురేందర్, శివ, కటార్ సింగ్‌లతో పాటు ఆయా గ్రామాల సర్పం చ్‌లు, ఎంపిటిసిలు, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

**ఎమ్మెల్యే పరామర్శలు....**

రోడ్డు ప్రమాదంలో గాయపడిన గూడూరు టౌన్ అధ్యక్షుడు చీదురు వెంకన్న ఇంటికి వెళ్లిన ఎమ్మెల్యే ఆయనను పరామర్శించి సంఘటన వివరాలు అడిగి తెలుసుకున్నారు. అదేవిధంగా ఇటీవల అనారోగ్యానికి గురైన మండలంలోని నాయకపల్లి గ్రామానికి చెందిన మాజీ పిఎసిఎస్ చైర్మన్ చిన్నమల్లయ్యను, పొనుగోడు గ్రామంలో ఓ కార్యకర్త కుటుంబ సభ్యులను ఎమ్మెల్యే పరామ ర్శించారు. స్థానిక పలువురు ప్రజా ప్రతినిధులు, నాయకులు ఉన్నారు.

# పోలీసుల ముమ్మర తనిఖీలు

*వెంకటాపురం(నూగూరు),అక్టోబర్07,ప్రభాతవార్త:*



మండల పరిధిలోని యాకన్నగూడెం నుండి ఆలుబాక వరకు శనివారం నాడు పోలీసులు ముమ్మర తనిఖీలు నిర్వహించారు వెంకటాపురం,చర్ల ప్రధాన రహదారి వెంబడి ఉన్నా ప్రతి ప్రాంతంతో పాటు కల్వర్టులను క్షుణ్ణంగా పరిశీలించారు.మవోయిస్టు ప్రభావిత ప్రాంతం కావడంతో బాంబ్‌స్వాడ్‌లతో ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు ఈకార్యక్రమంలో ఎస్సైఆర్ అశోక్‌తోపాటు ఆలుబాక సీఆర్పిఎఫ్ సిబ్బంది పాల్గొన్నారు.

# ఎంపికైన కానిస్టేబుల్‌లను అభినందించిన జీఎం

*కోల్‌బెల్ట్, అక్టోబర్07, ప్రభాతవార్త*



సింగరేణి సంస్థ ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన పోలీస్ కానిస్టేబుల్ శిక్షణ శిభిరంలో పాల్గొని పోలీస్ కానిస్టేబుల్ ఉద్యోగాలు పొందిన ఏడుగురిని సింగరేణి జనరల్ మేనేజర్ బళ్లారి శ్రీనివాసరావు శనివారం అభినందించారు. సింగరేణి సంస్థ నిర్వహించిన శిక్షణ కార్యక్రమాలను సద్వినియోగం చేసుకోవటంతో పాటు ఉద్యోగాలను సాధించటం పట్ల సంతోషం ప్రకటించారు. భూపాలపల్లిలో నిర్వహించిన శిక్షణ శిభిరంకు హాజరైన వారిలో సివిల్, ఏఆర్, ఎస్సీఎఫ్ కానిస్టేబుల్స్ ఒక్కొక్కరి చొప్పున, టిఎస్ఎస్పీ కానిస్టేబుల్ నలుగురు ఎంపికయ్యారు. ఈ కార్యక్రమంలో ఎస్ఓటుజిఎం బండి వెంకటయ్య, డీజీఎం పర్సనల్ అజ్మీర తుకారాం, డివైపీఎం శ్యాంప్రసాద్ పాల్గొన్నారు.

# ఈనెల 9న భూపాలపల్లి జిల్లాలో కేటిఆర్ పర్యటన

**సమీకృత కలెక్టర్, ఎస్పీ కార్యాలయం ప్రారంభోత్సవం**

**ఎంఎల్ఎ గండ్ర వెంకటరమణారెడ్డి**

*భూపాలపల్లి, అక్టోబర్07, ప్రభాతవార్త*



అక్టోబర్ 9న భూపాలపల్లి నియోజక వర్గంలో తెలంగాణ రాష్ట్ర ఐటీ, పురపాలక శాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు పర్యటన ఉంటు ందని భూపా లపల్లి ఎంఎల్ఎ గండ్ర వెంకట రమణా రెడ్డి తెలిపారు. శనివారం క్యాంపు కార్యాల యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కేటిఆర్ పర్యటన సంద ర్భంగా నియోజక వర్గంలో పలు అభివృద్ధి కార్యక్ర మాలకు ప్రారంభోత్సవాలు, సంక్షేమ పథకాల అమలు కార్యక్రమం ఉంటుందని అన్నారు. ఈనెల 9న హైదరాబాద్ నుండి హెలికాప్టర్‌లో మంత్రి కేటిఆర్ భూపాలపల్లికి చేరుకుంటారని, నూతనంగా నిర్మించిన సమీకృత కలెక్టర్ కార్యా లయం, జిల్లా పోలీస్ కార్యాయలంను ప్రారం భించటం జరుగుతుందని అన్నారు. జిల్లా కేంద్రంలో నిర్మించిన సెకండ్ ఫేస్ డబుల్ బెడ్ రూం ఇండ్లను, నూతనంగా 1100 మంది లబ్ధిదా రులకు దళితబందు అమలు పత్రాలను అంద జేయటం జరుగుతుందన్నారు. నియోజక వర్గంలో ఇప్పటికే 3 వేల గృహలక్ష్మి పథకం ఇండ్లు మంజూరు కాగా కేసిఆర్ మరో 1500 అదనంగా కేటా యించా రని తెలిపారు. కేటిఆర్ పర్యటన సందర్భంగా పార్టీ నాయకులు, కార్య కర్తలు, ప్రజా ప్రతినిధులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఘనంగా స్వాగతం పలకాలని ఎంఎల్ఎ గండ్ర వెంకట రమణారెడ్డి కోరారు. ఈ సమావేశంలో మున్సిపల్ చైర్ పర్సన్ సెగ్గెం వెంకటరాణిసిద్ధూ, వైస్ చైర్మన్ కొత్త హరిబాబు, పట్టణ అద్యక్షుడు కటకం జనార్ధన్ పలువురు కౌన్సిలర్‌లు, ప్రజాప్రతి నిధులు పాల్గొన్నారు.

# దశాబ్ద కాలంగా ప్రజలకు మిగిలింది దరిద్రమే

**ఇంటింటికి బిజెపి ప్రచారంలో వరంగల్ తూర్పు శ్రేణులు**
**..నగరంలో గుంతల మయంగా మారిన రోడ్లు, కల్వర్టులు**
**..నిలిచిన కల్వర్టుల వద్ద పూల దండలతో వినూత్న నిరసన**
**..బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కుసుమ సతీష్ బాబు**



*వరంగల్ అక్టోబర్ 07 ప్రభాతవార్త:* తెలంగాణ స్వరాష్ట్రం సిద్దించి ధశాబ్ద కాలం గడుస్తున్నా వరంగల్ తూర్పు నియోజకవర్గంలో దరిద్రమే తాండవం చేస్తుందని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, వరంగల్ తూర్పు కంటెస్టేడ్ ఎమ్మెల్యే కుసుమ సతీష్ బాబు అన్నారు. శనివారం తూర్పులోని 33వ డివిజన్లో బిజెపి నాయకులు చిలువేరు రాజేందర్ ఆధ్వర్యంలో చేపట్టిన ఇంటింటికి బిజెపి కార్యక్రమం నిర్వహించారు. అనంతరం సాకారసి కుంట కల్వర్టు వద్ద పూల దండలతో వినూత్న నిరసన తెలిపారు. బ్రిడ్జి పనులు మధ్యలో నిలిపివేయగా ఆ బ్రిడ్జిపై పూలు చల్లి కొబ్బరికాయ కొట్టి నిరసన వ్యక్తం చేశారు. ఒక లెక్క ప్రకారం ప్రారంభించారు. ఈ సంధర్భంగా కుసుమ సతీష్ బాబు మాట్లాడుతూ బిఆరెస్ అధికారం లోకి వచ్చి ధశాబ్ద కాలం గడుస్తున్నా వరంగల్ తూర్పు ప్రజలు సమస్యలతో సహవాసం చేయాల్సిన దుర్భర పరిస్థితులు ఎదురు కోవాల్సిన రావడం బాధాకరం అన్నారు. అక్రమాలు అవినీతి అధికారంపై ఉన్న సోయి తూర్పు ప్రజలపై లేదని అన్నారు. మైకు దొరకగానే నియోజకవర్గంలో వందల కోట్ల రూపాలతో అభివృద్ధి చేసానని మాటలు చెప్పే ఎమ్మెల్యే నరేందర్ ఎక్కడ అభివృద్ధి చేసావో ప్రజలకు చెప్పాలని అన్నారు. పోలీసులను అడ్డం పెట్టుకుని ప్రచారం చేయడం అనస్పెక్టెడ్ ప్రారంభాలు చేయడం అక్రమ కేసులు పెట్టి భయ భ్రాంతులకు గురి చేయడం అభివృద్ధి కాదని హితువు పలికారు. సాకరసికుంట శివనగర్ కల్వర్టులను, చిన్న వర్షానికే నగరం మునగడం చూస్తుంటే ఏపాటి అభివృద్ధి జరిగిందో ప్రజలు గమనిస్తున్నారని అన్నారు. కుటుంభం అభివృద్ధి కావాలో కుటుంభం పాలన కావాలో ప్రజలు అలోచించి ఓటు వేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు తాటిపాముల బిక్షపతి, వనం కార్తీక్, శ్రీరా మోజు ప్రదీప్, దుస్సా శివకుమార్ వేముల రాజు, బైరి మురళి కృష్ణ, మాచర్ల దీన్ దయాల్, బైరి శ్యాంసుందర్, బైరి నాగరాజు ఇనుముల అజయ్, మైదం వీరస్వామి, ఆడెసు వెంకటేష్ బివిజన్ నాయకులు కార్యకర్తలు మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# బత్తుల శ్రీధర్‌ను సన్మానించిన లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ గవర్నర్




*వరంగల్ అక్టోబర్ 07 ప్రభాతవార్త:* ప్రపంచ ఉపాధ్యయ దొనోత్సవాన్ని పురస్క రించుకొని లయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ వారు పలువురు ప్రొఫెసర్ ఉపాధ్యాయులను ఘనంగా సన్మానించారు. నగరంలోని శివనగర్ ప్రాంతా నికి చెందిన ఉపాధ్యాయుడు బత్తుల శ్రీధర్‌ను లయన్స్ ఇంటర్ నేషనల్ డిస్ట్రిక్ట్ 320 ఎఫ్ గవర్నర్ చైర్పర్సన్‌లు ఘనంగా సన్మానించారు. అక్టోబర్ 5 ప్రపంచ ఉపాధ్యాయ దినోత్సవం పురస్క రించుకొని లయన్స్ ఇంటర్నేషనల్ డిస్ట్రిక్ట్ వారు బిర్లా ఓపెన్ ఇంటర్నేషనల్ అధినేత టి.వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో సుమారు 150 మంది ఉపాధ్యాయులను సన్మానించారు. ఉరుసు బైపాస్ రోడ్ లోనీ బిర్లా ఓపెన్ మైండ్స్ ఇంటర్నేషనల్ స్కూల్లో ఏర్పాటుచేసిన ప్రపంచ ఉపాధ్యాయ దొనోత్సవం కార్యక్రమంలో జిల్లాలోని పలు మండలాల్లో పనిచేస్తున్న, ప్రొఫెసర్లు, ఉపాధ్యాయులు తమ వృత్తిలో నైపుణ్యాన్ని ప్రదర్శించి విద్యార్థులకు బంగారు బాట వేసిన ఉపాధ్యాయులను గుర్తించి వారిని డిస్టిక్ గవర్నర్ లయన్ ఎన్ వెంకటేశ్వర్ రావు చైర్పర్సన్ లయన్ చిర్ర ఉప్పల య్యలు విద్యా రంగంలో విద్యా ర్థులకు మార్గదర్శకంగా నిలిచిన ఉత్తమ ఉపాధ్యాయ అవార్డు గ్రహీతలను గుర్తించి వారికి సర్టిఫికెట్ మెమెంటో అందజేసి శాల ువాతో సన్మానించారు. ఈ కార్య క్రమంలో అయన్స్ క్లబ్ ఇంటర్నేషనల్ కార్యవర్గ సభ్యులు లయన్ డాక్టర్ సుధాకర్ రెడ్డి, లయన్ పోట్లపల్లి శ్రీనివాస రావు, లయన్ నరహరి, డాక్టర్ కే చంద్రశేఖర్ ఆర్య, ఫాస్ట్ గవర్నర్ పోకల చందర్; రాజిరెడ్డి, సుధాకర్ రెడ్డి, లక్ష్మీ నరసింహారావు ప్రకాష్, పాల్గొనగా మాస్టారూఫ్ సుర్మని గా వేణుమాధవ్ వ్యవహరించారు.

# వరంగల్ తూర్పు నియోజకవర్గంలో సంక్షేమ పథకాల పండుగ

**గుడిసెవాసుల్లో అంబరాన్నంటిన సంబురం**
**పేదింటి ఆడబిడ్డల పెళ్లికి వరం కల్యాణ లక్ష్మి, షాదీముబారక్**
**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**



*పోచమ్మ మైదాన్,అక్టోబర్ 07, ప్రభాతవార్త* వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని 37వ డివిజన్ కార్పొరేటర్‌బోడి సువర్ణ సురేష్ ఆధ్వర్యంలో గిరిప్రసాద్ నగర్, ఎం.ఎం.నగర్ గుడిసె వాసుల పట్టాల పంపిణీకి ఎమ్మెల్యే



నన్ననపునేని నరేందర్‌కు పెద్దఎత్తున స్వాగతం పలికారు. దారి పొడవునా కోలాటాలతో, పూలు చల్లుతూ ఎమ్మెల్యేకు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఎమ్మెలేనయ మాట్లాడారు. తాను మేయర్‌గా ఉన్నపుడు 2016లో గుడిసె ప్రాంతాల్లో నివాసముంటున్న ప్రజలకు ముందుస్తుగా సకల సదుపాయాలు ఏర్పాటు చేస్తానని హామీ ఇచ్చామని, ఆ హామీని నెరవేర్చి ప్రతి ఇంటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీరు, విద్యుత్, సిసి రోడ్లు, డ్రైనేజీ, ఇంటినెంబర్ ఇచ్చామని, చివరగా నేడు 481 మందికి పట్టాలు అందించి గుడిసెలకు మిమ్మల్ని హక్కుదారులను చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు.

**షాదీముబారక్, కల్యాణ లక్ష్మి చెక్కులు పంపిణీ**

పేదింటి ఆడబిడ్డ పెళ్లికి వరం కళ్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకం అని ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ అన్నారు. వరంగల్‌లోని రాజశ్రీ గార్డెన్స్‌లో నియోజకవర్గానికి సంబంధించిన 737 కల్యాణ లక్ష్మి, 44 షాదీముబారక్ చెక్కులను లబ్దిదారులకు ఎమ్మెల్యే నరేందర్ శనివారం పంపిణీ చేశారు. పేదింటి ఆడబిడ్డల పెళ్లి భారంగా మారుతున్న తరుణంలో పేదింటి పెద్ద కొడుకుగా ఆడబిడ్డకు మేనమామగా మారి ముఖ్య మంత్రి కేసిఆర్ కల్యాణ లక్ష్మి, షాదీముబారక్ పథకాల ద్వారా లక్ష రూపాయల సాయం అంద జేస్తున్నామని అన్నారు. ఉద్యమ సమయంలో తనకు ఎదురైన ఒక సంఘటన నుంచి పుట్టుకొచ్చిందే ఈ కార్యక్రమం అని పేద కుటుంబాల్లో పెళ్లి గొప్పగా జరగాలని, డబ్బులు లేక ఇబ్బందులు పడుతున్న వారి ఇండ్లలో పెళ్లి సంతోషంగా జరగాలనే ఉద్దేశంతో ముఖ్యమంత్రి ఈ కార్యక్రమానికి రూపకల్పన చేశారన్నారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ మేయర్ రిజ్వానా షమీమ్ మసూద్, కార్పొరేటర్లు దిడ్డి కుమారస్వామి, గందె కల్పన నవీన్, చింతాకుల అనిల్, సునీల్, బాలిన సురేష్, భోగి సువర్ణ సురేష్, కావటి కవిత, మాజీ కార్పొరేటర్లు, డివిజన్ల అధ్యక్షులు, మైనార్టీల నాయకులు, డివిజన్ నాయకులు డివిజన్ ఇంచార్జీలు, ముఖ్య నాయకులు హాజరయ్యారు.




## డా:భాస్కర్‌రావుకు కీనోట్ స్పీకర్‌గా ఆహ్వానం

*వరంగల్ అక్టోబర్ 07 ప్రభాతవార్త:*



వరంగల్ నగరం కాశిబుగ్గకు చెందిన డా.భాస్కర్‌రావుకు అమెరికా ప్రభుత్వం కీనోట్ స్పీకర్‌గా ఆహ్వానం పంపింది. ఈయన తిరుపతి నిమ్స్ హాస్పిటల్ రిటైర్డ్ ప్రొఫెసర్ సుమన అనార్టికల్ చైర్మన్‌గా విధులు నిర్వహించారు. డల్లాస్ టెక్సాస్ అమెరికాలకు ఈ నెల7,8 తేదీల్లో ఆయుర్వేదిక్ ప్రొఫేషనల్ అసోసియేషన్ వారిచే నిర్వహించ బడుతున్న వేదమేల 2023 అంతర్జాతీయ సదస్సుకు కీనోట్ స్పీకర్‌గా ఆహ్వానం అందుకున్నారు. అమెరికాలో 200మందికి పైగా ఆయుర్వేదిక్ ప్రోఫూసనల్ వైధ్యులు హాజరయ్యే ఈ సమావేశానికి ప్రస్తుత ఆధునిక పరిస్థితుల్లో ఆయుర్వేదం విశిష్టత ధీర్ఘకాలిక వ్యాధులు వాటి అవశ్యకతపై డా.భాస్కర్ ప్రసంగిస్తారు. తపస్ అమెరికా అధ్యక్షురాలు డా.ధనకులకర్ణిచే భాస్కర్‌కు అహ్వానం అందింది, ఇంతకు ముందు ఆస్ట్రేలియా, జపాన్, శ్రీలంక, లండన్ నగరాలలో వివిధ రీసెర్చ్ పేపర్స్‌ను పంపించి మొలల, ఫిస్టులావ్యాధులలో పదివేలకు పైగా క్షార సూత్ర సంభందిత ఆఫరేషన్స్ చేశారు. గురువుగా ఉంటా నని ప్రతి సంవత్సరం ముగ్గురు వైద్య విధ్యార్ధులకు ఫెలోషిప్ ఇచ్చి అర్హతను సాధించారు.

## ప్రభుత్వం ఆశా వర్కర్లను ఆదుకోవాలి

**..సిఐటియూ కార్యదర్శి ముక్కెర రామస్వామి**

*ఖిలా వరంగల్ అక్టోబర్ 07 ప్రభాతవార్త:*



ఆశా వర్కర్స్ యూనియన్ ఆధ్వర్యంలో చేపట్టిన సమ్మె 13వ రోజుకు చేరుకొన్న సందర్బంగా వారి సమ్మెకు మద్ద తుగా వరంగల్ జిల్లా సిఐ టియూ కార్యవర్గం కమిటీ సభ్యులు పాల్గొన్నారు. వరంగల్ బట్టల బజారు, బీట్ బజారు, చౌరస్తా, కరీమాబాద్ ప్రాంతాలలో 13వ రోజున ఆశ వర్కర్స్ చేపట్టిన భిక్షాటన కార్యక్రమంలో సిఐటియూ జిల్లా కార్యదర్శి ముక్కెర రామస్వామి హాజరై మాట్లాడుతూ ఉద్యోగం చేసిన వీరి బ్రతుకకులు అంతంత మాత్రమే నని, ఉద్యోగం చెప్పు కోవడానికి తప్పవారి బ్రతుకులు మార్చే విధంగా జీతాలు లేవని అందుకే వారి బ్రతుకులు అర్థం కావడానికి భిక్షాటన చేపట్టామన్నారు. ఇప్పటికైన ఆశా వర్కర్స్ జీతం 18000, ఇన్సూరెన్స్ వర్తింపు, రిటైర్ మెంట్, ఇఎఫ్, పిఎఫ్ లాంటి అన్ని సౌకర్యాలు కల్పించి ప్రభుత్వం ఆదుకోవాలని లేవని అందుకే వారికి పూర్తి మద్దతుతో సమ్మె ఉధృతం చేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో రాణి, వనమాల, వజ్ర, రాజేశ్వరి రాధిక శ్రీదేవి పద్మ సునీత సిఐటియూ నాయకులు ప్రభాకర్ ఉపేందర్ సాజియా సరిత యాకూబ్ పాపా రాఘవరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆశాల సేవలు అభినందనీయం బొమ్మ శ్రీరామ్

*భీమదేవరపల్లి అక్టోబర్ 07 ప్రభాతవార్త:* తెలంగాణ రాష్ట్రంలో ప్రజలకు చేసిన ఆశాలసేవలు అభినందనీయమని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు బొమ్మ శ్రీరామ్ చక్రవర్తి అన్నారు. శనివారం రోజున ఆశా కార్యకర్తల నిరసన కార్యక్రమానికి సంఘీభావం తెలిపి అనంతరం మాట్లాడుతూ ఆశా కార్యకర్తలకు ఇచ్చే గౌరవ వేతనంలో మూడో వంతులు కేంద్ర ప్రభుత్వం భరిస్తుందని అన్నారు. ఆశా కార్యకర్తలు కరోనా విపత్కర సమయంలో కుటుంబాల ప్రాణాలు పణంగా పెట్టి ప్రజలకు వైద్య సేవలు అందిచడంలో కీలకపాత్ర వహించారని గుర్తు చేశారు. ఆశా కార్యకర్తలు చేస్తున్న నిరసనకు బిజెపి పార్టీ అండగా ఉంటుందని తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వెంటనే ఆశా కార్యకర్తల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి మాచర్ల కుమార్ స్వామి గౌడ్ మండల పార్టీ అధ్యక్షులు పృథ్వీరాజ్ గౌడ్ మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అంబీర్ కవిత సీనియర్ కార్యకర్తలు దుర్గా సింగ్ నోముల బిక్షపతి పులుగు కరుణాకర్ మీసం మహేష్ ఊస కోయిల కిషన్ బండారి కరుణాకర్ నోముల బిక్షపతి ఒద్దుల సంపత్ బొల్లంపల్లి శ్యామ్ గోనెల సంపత్ గైడేళ్ల సదానందం సాయి తేజ ఆశా కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

జనగామ వార్త

## ఈవీఎం గోడౌన్ తనిఖీ నిర్వహించిన కలెక్టర్

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



శనివారం జిల్లా కలెక్టరేట్ కార్యాలయ ప్రాంగణంలోని ఎలక్ట్రానిక్ ఓటింగ్ మిషన్ గోడౌన్ అదనపు కలెక్టర్ సుహాసిని, రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలిసి ప్రతీ మూడునెలలకు ఒకసారి జరిగే తనిఖీని శనివారం నిర్వహించారు. ఈసంధ్భంగా కలెక్టర్ ఈవీఎం గోడౌన్ పరిసరాలను, సీసీకెమెరాలను, విద్యుత్, భద్రత, ఫైర్‌సెక్యూరిటి తదితర అంశాలను ఆయన పరిశీలించి సిబ్బందికి తగు సూచనలు జారీ చేశారు. తనిఖీలలో జనగామ ఈఆర్వో మురళీకృష్ణ, తహసీల్దార్ మహిపాల్‌రెడ్డి, రాజకీయపార్టీ ప్రతినిధులు బీఆర్ఎస్ రావెల రవి, కాంగ్రెస్ యు.రవి, బీజేపీనాయకులు విజయ్‌భాస్కర్, సీపీఐ నాయకులుసోమయ్య, బీఎస్పీ నాయకులుజె.కుమార్, ఎన్నికల విభాగం తహసీల్దార్ యతేషాం అలీ, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## సేవారత్న జాతీయ అవార్డుకు ఎంపికైన గాదె పృథ్వి

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 7 ప్రభాతవార్త :*



2023సంవత్సరం సేవారత్న జాతీయ అవార్డుకు జనసేనపార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జి గాదె పృథ్వి ఎంపికైనట్లు బహుజన సాహిత్య అకాడమి జాతీయ అధ్యక్షులు నల్ల రాధకృష్ణ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ మేరకు ఆయన ఎంపిక పత్రాన్ని హైదరాబాద్‌లోని జాతీయ కార్యాలయంలో శనివారం గాదె పృథ్వికి అందచేశారు. బహుజన వర్గాల ప్రజా ఉద్యమకారులకు, సంఘసేవకులు, రచయితలు, కవులకు సేవలను గుర్తించి అవార్డు ప్రతీ సంవత్సరం అందచేస్తున్నట్లు పేర్కొన్నారు. విద్యావంతుడైన యువనాయకుడు, ప్రజాసేవ చేస్తూ కరోనా సమయంలో చేసిన సేవలను గుర్తించి ఈ అవార్డును పృథ్వికి అందచేసినట్లు వారు తెలిపారు. ఈనెల 15న న్యూఢిల్లీలో జరిగే ఆల్ ఇండియా బహుజన రైటర్స్ 4వ జాతీయ సమావేశంలో దేశంలోని 27రాష్ట్రాల నుంచి వేయిమంది ప్రతినిధులు పాల్గొననున్నట్లు, కార్యక్రమంలో ఈ అవార్డును అందచేయనున్నట్లు తెలిపారు. ఈసందర్భంగా పృథ్వి మాట్లాడుతూ జాతీయ సేవా రత్న అవార్డుకు తనను ఎంపిక చేసినందుకు బహుజన సాహిత్య అకాడమి బాధ్యులకు ధన్యవాదాలు తెలిపారు. ఈ స్ఫూర్తితో రానున్న రోజుల్లో మరింత చురుకుగా పనిచేస్తానని తెలిపారు.

## ఆర్థికసాయం అందచేత

*బచ్చన్నపేట, అక్టోబరు 7 ప్రభాతవార్త :*

మండలంలోని కొన్నె గ్రామానికిచెందిన పిట్టల భిక్షపతి ఆర్వీఎం ఆస్పత్రిలో అనారోగ్యంతో బాధపడుతు చికిత్స పొందుతున్న బాధితునికి అదే గ్రామానికిచెందిన గ్రామ బీఆర్ఎస్ నాయకులు కోడూరి శివకుమార్ గౌడ్, బాధిత కుటుంబానికి గుండె ధైర్యం చెప్పి వైద్యఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయం అందచేశారు. అదేవిధంగా అదే గ్రామానికిచెందిన ఇటికాల బాలరాజును ఆరోగ్యపరిస్థితి గురించి తెలుసుకుని అతనికి కూడా ఆర్థికసాయం అందచేశారు. కార్యక్రమంలో పసుల రాములు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# పత్తికొనుగోలు ఏర్పాటుకు సిద్ధంగా ఉండాలి

**- రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలి**

**- జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

పత్తికొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు సంబంధిత అధికారులు సిద్ధంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఏర్పాట్లు చేయాలని జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య సూచించారు. శనివారం జిల్లా కలెక్టరేట్ మినీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య అధ్యక్షతన 2023-24సంవత్సరం, వానాకాలం మార్కెట్‌సీజన్‌లో భారత పత్తిసంస్థ కాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా వారి ద్వారా పత్తిపంటను కొనుగోలు జరుపుటకు అదనపు కలెక్టర్ రోహిత్‌సింగ్, సంబంధిత అధికారులతో కలిసి సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో పత్తి కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేయుటకు సిద్ధంగా ఉండాలని, రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా



ఏర్పాట్లు చేయాలని తెలిపారు. పత్తిపంటకు మద్దతు ధరగా రూ.7020 పొందాలంటే ఖచ్చితంగా ఆధార్‌నెంబర్ కలిగి ఉన్నట్లు రుజువులు సమర్పించాలని, బయోమెట్రిక్ విధానం ద్వారా అతంటికేషన్ చేసుకోవాలని అన్నారు. ఆధార్ నెంబర్ లేని పక్షంలో ఆధార్ నమోదు గుర్తింపు పత్రం, పాన్‌కార్డు, పాస్‌పోర్ట్, ఓటరు గుర్తింపు కార్డు, పోస్టాఫీసు పాస్‌బుక్, డ్రైవింగ్ లైసెన్స్, లేదా గెజిటెడ్ అధికారి జారీ చేసిన ఫోటో గుర్తింపు కార్డు వాటితో నమోదు చేసుకోవాలన్నారు. రైతులు పై విధంగా ఆధార్ ప్రామాణికం జరిగిన తరువాతనే పత్తికొనుగోలు ప్రక్రియ మొదలవుతుందని ఆధార్ ప్రామానికణం కరణ జరగని పక్షంలో పత్తి కొనుగోలు చేయబడదన్నారు. తప్పనిసరిగా ఆధార్‌ప్రామానికరణ చేయించుకోవాలన్నారు. పత్తరైతులు పత్తికాటన్ కార్పోరేషన్ ఆఫ్ ఇండియా కనుగోలుకేంద్రంకు తెచ్చే సమయంలో నాణ్యత ప్రమాణాల దృష్ట్యా మాత్రమే కొనుగోలు చేయబడునని కావున రైతులు నాణ్యమైన పత్తిని కొనుగోలు కేంద్రానికి తీసుకరావాల్సిందిగా కోరారు. రైతులు పైవిధంగా ఆధార్ ప్రామాణికరణ జరిగిన తరువాత ఆధార్‌తో అనుసంధానం చేయబడిన బ్యాంకు ఖాతాకు మాత్రమే డబ్బులు జమచేయబడునని, అందుకని ఆధార్‌తో అనుసంధానమై ప్రస్తుతం రన్నింగ్‌లో ఉన్న కాతాను అప్‌డేట్ చేసుకోవాలని తెలిపారు. పత్తికొనుగోలు కేంద్రాలలోప్రభుత్వ నిబంధనల మేరకు ఫైర్ సేఫ్టీ భద్రత రైతులకు కావాల్సిన మౌళిక సదుపాయాలు తదితరులు ఏర్పాటు చేయాలని సంబంధిత అధికారులకు తెలిపారు. ఆధార్ అప్‌డేట్ ప్రామాణీకరణ రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఏసీపీ దేవేందర్‌రెడ్డి, ఆర్డీవో సింగం శ్రీనివాసరావు, డిస్ట్రిక్ట్ మార్కెటింగ్ ఆఫీసర్ నరేందర్‌రెడ్డి, స్టేషన్‌ఘన్‌పూర్ ఆఫీసర్ లీగల్ మెట్రాలజీ, సంబంధిత మార్కెట్ కమిటీ సెక్రటరీలు, సీసీఐ ప్రతినిదులు పాల్గొన్నారు.

# ఆడబిడ్డలకు బతుకమ్మ కానుక చీరల పంపిణీ

*దేవరుప్పుల, అక్టోబరు 7 ప్రభాతవార్త :*

దేవరుప్పుల మండలం సింగరాజుపల్లి గ్రామ పంచాయతీలో మహిళలకు చీరలు పంపిణీ చేశారు. బతుకమ్మ పండుగ సందర్భంగా సీఎం కేసీఆర్ దూరదృష్టితో ఆడబిడ్డలకు కానుకగా చీరలు అందిస్తున్నారని సర్పంచ్ గోపాల్‌దాస్ మల్లేశ్, వైస్ ఎంపీపీ కత్తుల విజయ్‌కుమార్‌రెడ్డి, గ్రామ కమిటీ అధ్యక్షులు మేకపోతుల నర్సింహా తెలిపారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో ఈ పథకాన్ని ఏర్పరచారని, తఎలంగాణలో గొప్పగా జరుపుకునే పండుగ బతుకమ్మ అని పేద మధ్య తరగతి అనే తారతమ్యం లేకుండా ప్రతీ ఒక్కరూ సంతోషంగా జరుపుకోవాలనే సంకల్పంతో సీఎం



కేసీఆర్ ప్రతి ఆడపడుచుకు బతుకమ్మ సారె పంపిణీ చేయడం హర్షణీయమన్నారు. చీరల పంపిణీ వల్ల పేద నిరుపేద చేనేత కార్మికులకు ఉపాధి లభిస్తుంది రానున్న రోజుల్లో ఇంకెన్నో సంక్షేమ పథకాల ద్వారా బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువలో ఉంటుందని తెలిపారు. కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ లింగాల రమేష్‌రెడ్డి, ఉపసర్పంచ్ కొండ చిన్నబుచ్చిరెడ్డి, కార్యదర్శి సంపత్‌కుమార్, కారోబార్ సోమరాజు, వార్డుసభ్యులు సోమరాజు, వీరన్న, ఎల్లమ్మ, రేణుక, సరిత, జి.రాములు, కె.రాములు, రాంనర్సమ్మ, మాజీ సర్పంచ్ రాములు, ఎల్లప్ప, సీనియర్‌నాయకులు రవి, డీలర్‌యాదగిరి, సోమిరెడ్డి, మల్లారెడ్డి, వీరన్న, స్వామి, మహేశ్వరి, అంగన్‌వాడి ఉపాధ్యాయులు రేణుక, మంగ, శ్రీలత గ్రామ మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# రసాభాసగా సర్వసభ్య సమావేశం

**- అధికారులు అలసత్వం వీడాలి**

**- సమావేశానికి విధిగా హాజరు కావాలి**

*స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 7 ప్రభాతవార్త :*

అధికారులు అలసత్వం వీడి విధిగా సర్వసభ్య సమావేశానికి హాజరు కావాలని జిల్లాస్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి అన్నారు. శనివారం డివిజన్‌కేంద్రంలోని మండలపరిషత్ కార్యాలయంలో ఎంపీపీ కందుల రేఖ గట్టయ్య అధ్యక్షతన ఏర్పాటు చేసిన సర్వసభ్య సమావేశానికి మారపాక రవి ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు. సమావేశంలో ఆబ్కారీ శాఖ తరుపున నివేదిక చదువుతున్న ఆబ్కారీని అధికారిని నమిలిగొండ గ్రామంలో కొంతమంది గుడుంబా తయారీచేసి ఘన్‌పూర్‌కు, జఫర్‌గడ్ మండలం శివారున గల గ్రామాలకు సరఫరా చేస్తున్నారని వారిపై చర్యలు తీసుకుని గుడుంబా తయారీని నివారించాలని ఎంపీటీసీ రజాక్ యాదవ్ కోరారు. మీదికొండ గ్రామంలో గృహలక్ష్మీ పథకానికి గ్రామస్తులు దరఖాస్తులు చేసుకోవడం జరిగిందని అర్హులైన లబ్ధిదారుల




ఎంపిక పూర్తయ్యిందని సర్పంచ్ నాగరబోయిన మణెమ్మ, యాదగిరి అడిగిన ప్రశ్నకు ఎంపీడీవో సమాధానం ఇచ్చారు. అదేవిధంగా బోధకాలు ఉన్నవారికి మెడికల్ సర్టిఫికెట్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. సమ్మెకాలంలో పెండింగ్‌లో ఉన్నటువంటి జీపీ కార్మికుల జీతాలు ఇవ్వాలని సర్పంచ్ మణెమ్మ యాదగిరి డిమాండ్‌చేశారు.

**- ధ్వంసమైన నారాయణ లొద్దికుంట.:**

మీదికొండ, రాఘవాపూర్, గోవర్ధనగిరి గ్రామాలకు అశ్వరావుపల్లి రిజర్వాయర్‌నుంచి సాగునీరు అందించకుండా మల్లన్నగండి కుడికాలువ నుంచి నీళ్లు అందించడానికి 29కోట్ల నిధులు కేటాయించడంలో ఆంతర్యమేమిటని దానికి సంబంధించిన వివరాలు అందచేయాలని ఇరిగేషన్ ఏఈకి రవి సూచించారు. గతంలో మల్లన్నగండి కుడికాలువ నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం రెండుకోట్లు మంజూరు చేస్తే మంత్రి దయాకర్‌రావు, స్థానిక ఎమ్మెల్యే రాజయ్య పనులకు శంకుస్థాపన చేయగా వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డి సౌజన్యంతో వల్లభరాయని చెరువు వరకు కాలువ నిర్మాణం జరిగిందని తెలిపారు. ఈ కాలువను ధ్వంసం చేయడంతో నారాయణలొద్దికుంట లేకుండా పోయిందన్నారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ చల్ల సుధీర్‌రెడ్డి, ఎంపీడీవో శ్రీధర్‌స్వామి, ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, మునిగెల రాజు, బెల్లపు వెంకటస్వామి, సర్పంచ్‌లు గుండె విమల నర్సయ్య, గాదె చంద్రయ్య, డ్యాగల ఉప్పలస్వామి, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఊరుపేరు తెలియని వ్యక్తి దోచుకోవడానికి వస్తుండు..!

-బూత్‌స్థాయి శిక్షణ తరగతుల

సమావేశంలో కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి



జనగామ టౌన్, అక్టోబరు 7 (ప్రభాతవార్త) : జనగామ నియోజకవర్గంలో ఒక్క ఊరుపేరు తెలియని వ్యక్తి జనగామను దోచుకోవడం కోసం వస్తున్నాడని జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి ఆరోపించారు. జనగామ జిల్లాకేంద్రంలోని గాయత్రి గార్డెన్స్‌లో జనగామ నియోజకవర్గ బూత్‌స్థాయి శిక్షణ తరగతుల సమావేశం శనివారం నిర్వహించగా ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షులు, మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి హాజరయ్యారు. అనంతరం జనగామ నియోజకవర్గ బూత్ కమిటీ సభ్యులను ఉద్దేశించి మాట్లాడుతూ జనగామ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు మాజీ ఎమ్మెల్యే కొమ్మూరి ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ కొన్ని అనివార్య కారణాల వల్ల భువనగిరి పార్లమెంట్ అబ్జర్వర్ శ్రీనివాస్ మానే ఢిల్లీకి వెళ్లడంతో రాలేకపోయారని తెలిపారు. స్థానికేతరులు వద్దని స్థానికులను జనగామలో గెలిపించుకోవాలని తెలిపారు. గతంలో నేను చేర్యాల ఎమ్మెల్యేగా ఉన్నప్పుడు గోదావరి నదిని ఈ గడ్డకు తీసుకుని వచ్చి సస్యశ్యామలం చేశానన్నారు. పల్లా రాజేశ్వర్‌రెడ్డికి ఇంతవరకు జనగామ నియోజకవర్గంలో ఒక్క ఊరుపేరు తెలియని వ్యక్తి అని జనగామను దోచుకోవడం కోసం వస్తున్నాడని, ఎమ్మెల్సీగా ఉండి ఈ ప్రాంతానికి ఎమ్మెల్సీ నిధులనుంచి ఒక్కరూపాయి కూడా ఖర్చు చేయని వ్యక్తి పల్లా రాజేశ్వర్‌రెడ్డి అని ఆరోపించారు. మన నియోజకవర్గంలో పార్టీలకు అతీతంగా స్థానికులను గెలిపించుకోవాలని తెలిపారు. గతంలో మన ఆంధ్ర వారితో కొట్లాడి తెలంగాణ రాష్ట్రం ఏర్పాటు చేసుకున్నాం అన్నారు. ఇప్పుడుజనగామ నియోజకవర్గానికి స్థానికేతరుడుగా వస్తున్నాడు అంటే ఆంధ్ర వ్యక్తి కిందే లెక్క మనకు తెలంగాణ రాష్ట్రం సోనియాగాంధీ ఇచ్చిందన్నారు. అతాగే తెలంగాణలో సోనియాగాంధీ ప్రకటించిన ఆరు గ్యారంటీ పథకాలను తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిన వెంటనే అమలు చేస్తామని తెలిపారు. మున్సిపల్ మాజీ చైర్మన్ వేమళ్ల సత్యనారాయణరెడ్డి, కొమ్మునర్సి ంగరావు, సుంకరి శ్రీనివాస్‌రెడ్డి, సర్వల నర్సింగరావు, వంగాల కళ్యాణి, గంగం నర్సింహారెడ్డి, వంగాల మల్లారెడ్డి, నల్లగోని బాలకిషన్, ఎల్లయ్య, బనుక శివరాజ్‌యాదవ్, జిల్లెల్ల సిద్దారెడ్డి, ఉడత రవి తదితరులు పాల్గొన్నారు.

## పాలకుర్తి వార్త

## వైభవంగా శ్రీబుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణం



చిల్పూర్, అక్టోబరు 7 (ప్రభాతవార్త) : చిల్పూర్ మండలం వెంకన్న సన్నిధిలో వేదమంత్రోచ్ఛరణలతో అంగరంగవైభవంగా శ్రీ బుగులు వేంకటేశ్వరస్వామి వారి వారకళ్యాణాను శనివారం అర్చకులు నిర్వహించారు. ఈసందర్బంగా జరిగిన కళ్యాణాన్ని తిలకించేందుకు వివిధ గ్రామాలు, పట్టణాల నుంచి అధికసంఖ్యలో భక్తులు హాజరై కన్నుల పండువగా తిలకించారు. కళ్యాణం అనంతరం జరిగిన అన్నదాన కార్యక్రమంలో అన్నదాతలు హైదరాబాద్ వాస్తవ్యులు ఆడెపు శ్రీనివాస్-సునిత, సంగీత, వైష్ణవి అన్నప్రసాద వితరణ చేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఈవో బి.లక్ష్మీప్రసన్న, అభివృద్ధి కమిటీ చైర్మన్ పొట్లపల్లి శ్రీధర్‌రావు, కమిటీ సభ్యులు, ముఖ్య అర్చకులు బి.రవీందర్ శర్మ, అర్చకులు సౌమిత్రి శ్రీరంగాచార్యులు, కృష్ణమాచార్యులు, ఆలయ సిబ్బంది రమేష్, విశాల్, రాజశేఖర్, వీరన్న పాల్గొన్నారు.

## రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్ పార్టీలను ఓడించాలి

పాలకుర్తి, అక్టోబరు 7 (ప్రభాతవార్త) : సాయుధ పోరాట స్ఫూర్తితో రాబోయే ఎన్నికల్లో బీజేపీ, బీఆర్ఎస్‌పార్టీలను ఓడించాలని సీపీఎం జిల్లా కార్యదర్శి మోకు కనకారెడ్డి పిలుపునిచ్చారు. శనివారం మండలకేంద్రంలోని గుడివాడ చౌరస్తాలో తెలంగాణ రైతాంగ సాయుధ పోరాట అమరవీరుల స్మారక స్థూపాన్ని ఆవిష్కరించారు. ఈసందర్బంగా ఆయన హాజరై మాట్లాడుతూ తెలంగాణ ప్రాంతంలో జరిగిన రైతాంగ సాయుధ పోరాట చరిత్రను వక్రీకరించి దేశ ప్రజలను తప్పుదోవ పట్టించే ప్రయత్నం చేస్తుందని అన్నారు. రాష్ట్రంలో అధికారంలో ఉన్న బీఆర్ఎస్ ప్రభుత్వం ధరణి పేరుతో రైతులను ఇబ్బంది పెడుతుందన్నారు. కార్యక్రమంలో సింగారపు రమేష్, సోమయ్య, చందునాయక్, చిట్యాల సోమన్న, మండల కార్యదర్శి మాచర్ల సారయ్య, సోమసత్యం, మాసంపల్లి నాగయ్య, రమావత్ మిట్యానాయక్, బచ్చు శ్రీలత, లక్ష్మీనరసింహారెడ్డి, యాకయ్య, బెల్లిసంపత్, రాజు, బాబు పాల్గొన్నారు.



## నర్మెట సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయడం సరైనదే

బచ్చన్నపేట, అక్టోబరు 7 (ప్రభాతవార్త) : జిల్లాలో ఉన్న పోలీసులు ప్రజలకు సేవకులుగా పనిచేయాలని, ప్రజాస్వామ్యంలో పోలీసుల పాత్ర వెలకట్టలేనిదని, కానీ కొంతమంది పోలీసులు అత్యాశతో అక్రమార్కులకు అండగా నిలుస్తున్నారని, అందులో భాగంగానే ఈరోజు నర్మెట సీఐ నాగబాబు, ఎస్ఐ అనిల్ అడ్డగోలుగా భూ తగాదాలలో తలదూర్చుతూ పలువురి బాధితుల గోడు విన్న జిల్లా సీపీ రంగనాథ్ క్షేత్రస్థాయిలో విచారించి సీఐ, ఎస్ఐలను సస్పెండ్ చేయడం స్వాగతిస్తున్నామని తీన్మార్ మల్లన్నటీం జనగామ జిల్లా అధ్యక్షుడు తుప్పతి శ్రీనివాస్ అన్నారు. గతంలో బచ్చన్నపేట మండల పరిధిలో సీఐ నాగబాబు భూతగాదాలలో జోక్యం చేసుకుని అక్రమార్కులకు అండగా నిలిచాడని, అతనిపై మరింత విచారణ జరిపి సస్పెండ్‌తో పాటు తప్పుచేసిన వారి ఇద్దరిని అరెస్టుచేసి కఠిన సెక్షన్లు నమోదుచేసి రిమాండ్‌కు తరలించాలని డిమాండ్‌చేశారు.

## సీఐని సన్మానించిన స్టాండింగ్ చైర్మన్, వైస్ ఎంపీపీ

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 7 (ప్రభాతవార్త) : స్టేషన్‌ఘన్‌పూర్‌లో ఇటీవల నూతనంగా బాధ్యతలు చేపట్టిన సీఐ సట్ల రాజును శనివారం జిల్లా స్టాండింగ్ కమిటీ చైర్మన్ మారపాక రవి, వైస్ ఎంపీపీ చల్లా సుధీర్‌రెడ్డిలు మర్యాదపూర్వకంగా కలిసి శాలువాలతో సన్మా నించి శుభాకాంక్షలు తెలిపారు. ఉపసర్పంచ్ మారపాక రాములు, బీఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

## వాహనాలు తనిఖీ చేసిన ఎక్సైజ్ అధికారులు

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 7 (ప్రభాతవార్త) :



డిప్యూటీ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ వరంగల్ డివిజన్ జి.అంజన్‌రావు, అసిస్టెంట్ కమిషనర్ ప్రొహిబిషన్, ఎక్సైజ్ వరంగల్ డివిజన్ ఆర్.నరేందర్‌రావు, అసిస్టెంట్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ ఆర్.ప్రవీణ్, జనగామ ఆధ్వర్యంలో శనివారం ఉదయం 10గంటల నుంచి మధ్యాహ్నం 2గంటల వరకు కోమల్ల టోల్‌గేట్ వద్ద 50వాహనాలు తనిఖీ చేయడం జరిగిందని స్టేషన్‌ఘన్‌పూర్ ప్రొహిబిషన్ ఎక్సైజ్ ఇన్‌స్పెక్టర్ జి.భాస్కర్‌రావు తెలిపారు. ఈ తనిఖీలో ఎటువంటి నిషేధిత పదార్థాలు, మద్యం లభ్యం కాలేదని ఆయన తెలియచేశారు. కార్యక్రమంలో హెడ్‌కానిస్టేబుల్ ఎండి.యాకూబ్, కానిస్టేబుల్ ఎండి.దస్తగిరి, వి.శ్రీనివాసరావు పాల్గొన్నారు.

## ఓటు హక్కుపై కళాప్రదర్శన..

బచ్చన్నపేట, అక్టోబరు 7 (ప్రభాతవార్త) : జిల్లా కలెక్టర్, జిల్లా సమాచార పౌరసంబంధాల శాఖ అధికారి పసునూరి రాజేంద్రప్రసాద్ ఆదేశాల మేరకు ఓటుహక్కు అవగాహనపై కళాప్రదర్శన నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బచ్చన్నపేట తహసీల్దార్ విశాలాక్షి, ఆర్ఐ భగత్ మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఓటు ఒక వజ్రాయుధమని, స్వచ్ఛమైన ఓటును స్వేచ్ఛగా ఓటువేసుకునే హక్కు భారత రాజ్యాంగం ప్రతీ ఒక్కరికి కల్పించిందని, డబ్బుకు, మద్యానికి ఓటును అమ్ముకోవద్దని ఓటర్లకు సూచించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు కెకె.రాజు, బానోతు గణేష్, గట్టగల్ల సంజీవ, పిన్నింటి రత్నం, జనగామ శంకర్, పన్నీరు శ్రీనివాస్ పాల్గొన్నారు.




# కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలపై దాడులు చేయడం తగదు

పాలకుర్తి, అక్టోబరు 7 (ప్రభాతవార్త) : దేవరుప్పుల మండలం నీర్మాల గ్రామంలో బీఆర్ఎస్ కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలపై దాడులు చేయడం తగదని కాంగ్రెస్‌పార్టీ నాయకుడు ఎర్రంరెడ్డి తిరుపతిరెడ్డి అన్నారు. శనివారం మండలకేంద్రంలోని కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ మొన్న నీర్మాల గ్రామంలో కాంగ్రెస్ పార్టీ తలపెట్టిన ఆరు పథకాల ప్రచారంలో భాగంగా ఎమ్మెల్యేధనసరి సీతక్క కాంగ్రెస్‌పార్టీ నాయకురాలు అనుమాండ్ల ఝాన్సీ రెడ్డిలు పాల్గొన్న సమావేశంలో బీఆర్ఎస్ పార్టీకి చెందిన కొందరు కార్యకర్తలు కాంగ్రెస్‌పార్టీ కార్యకర్తలపై దాడులకు పాల్పడ్డారని అన్నారు. మంత్రి దయాకర్‌రావు ఎలాంటి అభివృద్ధి చేయకుండా మీ అవినీతిని ప్రశ్నిస్తుంటే తమ కార్యకర్తలపై దాడులకు ఉసిగొలుపుతున్నారని అన్నారు. ఓటమి భయంతో దాడులకు పాల్పడుతున్నారని విమర్శించారు. నియోజకవర్గంలోని కాంగ్రెస్



పార్టీ కార్యకర్తలకు ఝాన్సీరెడ్డి, తిరుపతిరెడ్డి అండగా ఉంటామని చెప్పారు. సమావేశంలో జిల్లా నాయకులు అల్లం ప్రదీప్‌రెడ్డి, మాజీ ఎంపీపీ గద్దం యాక సోమయ్య, రాహుల్‌రెడ్డి, మాజీ కోఆప్షన్ సభ్యుడు ఎండి.సలీం, కూస భాస్కర్‌రెడ్డి, గోనె దామోదర్‌రెడ్డి, గనగాని రాజేందర్, రవీందర్‌నాయక్, మహేందర్‌రెడ్డి, రాహుల్‌నాయక్, పల్లెపు యాదగిరి, లొంక

## రెండో విడత గొర్రెల పంపిణీ

స్టేషన్‌ఘన్‌పూర్, అక్టోబరు 7 ప్రభాతవార్త :



రాష్ట్ర ప్రభుత్వం అందించిన రెండో విడత గొర్రెల పంపిణీ కార్యక్రమంలో భాగంగా శనివారం డివిజన్‌కేంద్రంలోని 12మంది లబ్ధిదారులకు గొర్రెలు పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎంపీటీసీలు గన్ను నర్సింహులు, మునిగెల రాజు, ఉపసర్పంచ్ నీల ఐలయ్య ముఖ్య అతిథులుగా పాల్గొని గొర్రెలు పంపిణీ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ గొల్లకురుమలు ఆర్థికంగా ఎదగాలని ఆలోచనతో రాష్ట్ర ప్రభుత్వం సబ్సిడీపై గొర్రెలు ఇస్తుందన్నారు. ఈ అవకాశాన్ని గొల్లకురుమలు సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో పశువైద్యాధికారి మౌనిక, గొర్రెల మేకల పెంపకం దారుల సంఘం మండల అధ్యక్షుడు గుంటి రాజయ్య, లబ్ధిదారులు పాల్గొన్నారు.

## గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలి

**-కాటారం ఎస్ఐ ఎం.అభినవ్**

కాటారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త



గ్రామాలలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని కాటారం ఎస్ఐ ఎం.అభినవ్ అన్నారు. శనివారం కాటారం మండలంలోని గుమ్మళ్లపల్లి గ్రామంలో సీసీ కెమెరాల ఏర్పాటు వల్ల ఉపయోపడే విషయాలపై గ్రామ ప్రజలకు ఎస్ఐ అభినవ్ అవగాహన కల్పించారు. సీసీ కెమెరాలతో గ్రామాలలో దొంగతనాలు, నేరాలను అరికట్టవచ్చని అన్నారు. కావున ప్రతి ఒక్కరూ గ్రామంలో సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకునేందుకు తమవంతుగా సహకరించి ముందుకు రావాలని వారు కోరారు. ఈకార్యక్రమంలో వారితో పాటు సివిల్ పోలీసులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## మరో అవకాశం కల్పించాలి

భూపాలపల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త



డిస్మిస్ ఐన మైనింగ్ స్టాఫ్‌కి డిస్మిస్ కార్మికులతో పాటు మరో అవకాశం కల్పించాలని ఎంహెచ్ పిఎస్ నాయకులు మైస ఉపేందర్, చక్రపాణి, బత్తుల వెంకటేశ్వర్లు కోరారు. సింగరేణి అన్ని ఏరియాలో కలిపి సుమారు 19మంది వివిధ కారణాలతో డిస్మిస్ అయ్యారని తెలిపారు. దీంతో వారి కుటుంబాలు వీధిన పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కావున వీరికి కూడా అవకాశం కల్పించాలని టిజిబికెఎస్ నాయకులు వెంకట్‌రావు, మిరియాల రాజిరెడ్డి, మల్లయ్యలను కోరారు.

# పల్లెల అభివృద్ధి కోసం ప్రభుత్వం కృషి

**-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**-ఆరు గ్రామాలలో అభివృద్ధి పనులకు శంకు స్థాపన**

**-గుంటూరుపల్లిలో ఎమ్మెల్యేకు ఘన స్వాగతం**

**-కైలాపూర్‌లో గ్రామ పంచాయతీ భవనం ప్రారంభం**

చిట్యాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త

జాతిపిత మహాత్మాగాంధీ కన్న కలలను తెలంగాణ ప్రభుత్వం పల్లెలను అభివృద్ధి చేసి సహకారం చేస్తుందని ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి స్పష్టం చేశారు. మండలంలోని లక్ష్మీపురం తండా, కొత్తపేట, చల్లగరిగ, సాంభయ్య, గుంటూరుపల్లి, చిట్యాల, కైలాపూర్ గ్రామాలలో విస్తృతంగా పర్యటించి అభివృద్ధి కార్యక్రమాలకు శంకుస్థాపన చేశారు.



లక్ష్మపురం తండలో రూ.1.80లక్షల వ్యయంతో నిర్మించనున్న బిటీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన, కొత్తపేట గ్రామంలో రూ.10లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన, చల్లగరిగ గ్రామంలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న ఎస్సీ కమ్యూనిటీ హాల్ భవన నిర్మాణానికి శంకుస్థాపన, రూ.15లక్షల నిధులతో చేపట్టనున్న సైడ్ కాలువల నిర్మాణ పనులకు శంకుస్థాపన, గుంటూరుపల్లిలో రూ.1.80కోట్ల నిధులతో చేపట్టనున్న రోడ్డు పనులకు ఎమ్మెల్యే లాంఛనంగా శంకుస్థాపన చేశారు. గ్రామానికి చేరుకున్న ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డికి గ్రామస్థులు పెద్ద సంఖ్యలో హాజరై ఘన స్వాగతం పలికారు. అనంతరం చిట్యాలలో రూ.20లక్షల వ్యయంతో నిర్మించనున్న సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేసి నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ భవనాన్ని లాంఛనంగా ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడారు. పట్టణాలకు ధీటుగా గ్రామాలను అభివృద్ధి చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం ముందు వరుసలో ఉందని అన్నారు. అభివృద్ధిని చూసి ఆశీర్వదించాలని కోరారు. కార్యక్రమంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్‌లు కర్రె మంజుల-అశోక్ రెడ్డి, పువ్వాటి రాణి-వెంకటేశ్వర్లు, గజ్జి రవి, చింతల శ్వేత-సుమన్, హజ్రా బేగం, శంషుద్దీన్, ఎంపిటీసీలు కటుకూరి పద్మ-నరేందర్, చేరాల సౌభాగ్య-సదానందం, మండల పార్టీ అధ్యక్షుడు ఆరేపల్లి మల్లయ్య, ప్రధాన కార్యదర్శి రాజేందర్, ఎంపిడిఓ రామయ్య, ఏఈ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు, నాయకులు, కార్యకర్తలు, గ్రామాల ప్రజలు పాల్గొన్నారు.

# తుదిశ్వాస వరకు ప్రజాక్షేత్రంలోనే

**-కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటా**

**-ఓటు వేయండి అభివృద్ధి చేసి చూపిస్తా**

**-బలహీన వర్గాల అభ్యున్నతికి కేసిఆర్ కృషి**

**-400మంది పార్టీలో చేరిక**

**-జడ్పీ చైర్‌పర్సన్, ములుగు బీఆర్ఎస్ పార్టీ ఎమ్మెల్యే అభ్యర్థి బడే నాగజ్యోతి**

మంగపేట రూరల్ ప్రభాతవార్త:

తుదిశ్వాస వరకు తాను ప్రజాక్షేత్రంలో ఉంటానని ములుగు జడ్పీచైర్‌పర్సన్, ములుగు ఎమ్మెల్యే బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి బడే నాగజ్యోతి అన్నారు. మంగపేట మండలంలోని మల్లూరు గ్రామంలో స్థానిక మండల అధ్యక్షుడు కుడుముల లక్ష్మినారాయణ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశం. ఈ కార్యక్రమానికి ములుగుజిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కాకులమర్రి లక్ష్మణ్‌బాబు, మంగపేట బిఆర్ఎస్ పార్టీ ఎన్నికల ఇంచార్జీ మెట్టు శ్రీనివాస్‌తో కలిసి హాజరయ్యారు. ఈ మేరకు ఆమె మాట్లాడుతూ..తన కుటుంబం ప్రజా సేవకు అంకితమైందని, ప్రజా సేవ ఒక గొప్ప బాధ్యత అని అది తనకు తన తండ్రి నుండి సంక్రమించిన గొప్ప భాద్యతగా తాను భావిస్తానని, తనకు ప్రోత్సాహానిస్తూ రాజకీయంగా ఎదగడానికి ఎంతగానో సహకరించిన స్వగ్రామమైన కల్వపల్లి గ్రామానికి తాను రుణపడి ఉంటానని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధికి బాటలు వేసింది కేవలం సిఎం కేసిఆర్ అని. గత 70సంత్సరాలలో జరగని అభివృద్ధి కేవలం రాష్ట్రం సిద్ధించిన 10సంవత్సరాలలో జరిగిందని, రాష్ట్రంలో బలహీన వర్గాల ప్రజలకు పక్కా ఇల్లు నిర్మించుకోవడం కోసం అన్ని నియోజకవర్గాలకు గృహలక్ష్మి పేరుతో మూడువేల యూనిట్లు ఇస్తుంటే ములుగు నియోజకవర్గ బలహీన వర్గాల అభివృద్ధి కోసం అదనంగా రెండువేల ఇళ్లను ఆర్థిక శాఖా మంత్రి హరీష్‌రావు వద్ద అభ్యర్థించగా ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రకటించడం జరిగిందని, తనను ఓటు వేసి అసెంబ్లీకి పంపిస్తే నియోజక వర్గాన్ని అభివృద్ధి చేసి చూపిస్తానని ఆమె హామి ఇచ్చారు. ప్రతి కార్యకర్త తన గెలుపు కోసం బాధ్యతను బుధస్కందాలపై వేసుకుని తన గెలుపు కోసం కృషి చేయాలని ఆమె అన్నారు. అనంతరం 400మంది వివిధ పార్టీలనుంచి వచ్చిన వారిని పార్టీలోకి కండువాలు కప్పి ఆహ్వానించారు. రైతుబంధు జిల్లా అధ్యక్షులు పల్లా బుచ్చయ్య, జిల్లా కోఆప్షన్ నెంబర్ వాలియబి, జిల్లా రైతుబంధు సభ్యులు పచ్చ శేషగిరిరావు, లలితమ్మ, జిల్లా నాయకులు వత్సవాయి శ్రీధర్ వర్మ, పిఏసిఎస్ చైర్మన్ తోట రమేష్, మల్లూరు దేవస్థాన చైర్మన్ నూతిలకంటి ముకుందాం, ములుగు మండల పార్టీ అధ్యక్షులు బాదం ప్రవీణ్, ములుగు యూత్ జిల్లా అధ్యక్షులు కోగిలా మహేష్, ఏటూరునాగారం సర్పంచ్ ఈసం రాంమూర్తి, మాజీ జడ్పీటీసీ సిద్ధంశెట్టి వైకుంఠం, తదితరులు పాల్గొన్నారు.

# బేబీ కేర్ హెల్త్‌సెంటర్‌ను ప్రారంభించిన ఎమ్మెల్యే

చిట్యాల, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలకేంద్రంలోని సామాజిక ఆసుపత్రిలో ఏర్పాటు చేసిన బేబికేర్ హెల్త్ సెంటర్‌ను ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ప్రారంభించారు. అనంతరం సూపరిండెంట్ జీడి తిరుపతి అధ్యక్షతన జరిగిన అభివృద్ధి కమిటీ సమావేశానికి ముఖ్య అతిధిగా ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి ముఖ్య అతిధిగా హాజరై మాట్లాడారు. ప్రస్తుత సమయంలో సీజనల్ వ్యాధులు తీవ్రంగా ఉన్నాయని తెలిపారు. వైద్యులు అందుబాటులో ఉండి రోగులకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే అన్నారు. సెంట్రల్ గవర్నమెంట్ ఆసుపత్రి అభివృద్ధి జరిపిన సర్వేలో ముందు వరుసలో



నిలిచి అవార్డులు కైవసం చేసుకోవడం అభినందనీయమని ఎమ్మెల్యే వైద్యులను, సిబ్బందిని అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం వైద్య సేవల కోసం కోట్లాది నిధులు కేటాయించి ప్రజారోగ్యంపై ప్రత్యేక దృష్టి సారించిందని పేర్కొన్నారు. ప్రజలు ప్రభుత్వ వైద్య సేవలను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. సమావేశంలో ఎంపిపి దావు వినోద-వీరారెడ్డి, జడ్పీటీసీ గొర్రె సాగర్, పిఏసిఎస్ ఛైర్మన్ కుంభం క్రాంతి కుమార్ రెడ్డి, సర్పంచ్ పూర్ణచందర్ రావు, ఎంపిటీసీ కటుకూరి పద్మ-నరేందర్, వైద్యులు, సిబ్బంది, వివిధ గ్రామాల ప్రజాప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెనూ ప్రకారం అల్పహారం అందించాలి



మరిపెడ, అక్టోబర్07, ప్రభాతవార్త
ముఖ్యమంత్రి అల్పాహార పథకాన్ని నిర్వీర్యం చేయకుండా అధికారులు మెనూ ప్రకారం అల్పహారాన్ని అందించాలని జిల్లా అధనపు కలెక్టర్ డేవిడ్ అన్నారు. శనివారం మరిపెడ ప్రాథమికోన్నత పాఠశాలలో రెండోరోజు నిర్వహిస్తున్న అల్పాహార పథకాన్ని ఆకస్మికంగా తనిఖీ చేశారు. పేద, మధ్యతరగతికి చెందిన విద్యార్థులకు విద్య అందుబాటులో ఉండేవిధంగా ఆంగ్లమాధ్యమంలో విద్యతోపాటు నాణ్యమైన అల్పాహారంతోపాటు భోజనం అందిస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ ఏ.రాజు, తహశీల్దారు సైదులు, ఎంపిడివో దన్‌సింగ్, పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ హాయాంలో ఎన్నడూలేని అభివృద్ధి



మహబూబాబాద్ రూరల్, అక్టోబర్07, ప్రభాతవార్త
బిఆర్ఎస్‌పార్టీ ఆధ్వర్యంలో సిఎం కేసీఆర్ మునుపెన్నడూ లేని అభివృద్ధిని చేసి చూపించారని సింగారం శివారు ఇస్లావత్‌తండా సర్పంచ్ బోడ లక్ష్మణ్‌నాయక్ అన్నారు. శనివారం రూ.15లక్షలతో సిసిరోడ్డు, సోలార్‌లైట్లు, సిసిడ్రైన్ పనులకు శంకుస్థాపనలు చేశారు. తండాలు, గ్రామాల్లో మట్టిరోడ్లే ఉండేవని తెలంగాణ రాష్ట్రం ఆవిర్భవించాక బిఆర్ఎస్ పార్టీ ద్వారా సిఎం కేసీఆర్ అభివృద్ధిలో రాష్ట్రాన్ని మొదటిస్థానంలో నిలిపారన్నారు. గ్రామాభివృద్ధికి సహకరించిన మంతి సత్యవతిరాథోడ్, ఎంపి మాలోతు కవిత, ఎమ్మెల్సీ తక్కెళ్లపల్లి రవిందర్‌రావు, ఎమ్మెల్యే బానోత్ శంకర్‌నాయక్, జెడ్‌పి కోఆప్షన్ సభ్యుడు మహబూబ్‌పాషాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు ఇస్లావత్ మంగమ్మ, బానోత్ శ్రీను, అనసూయ, పంచాయతీ కార్యదర్శి షకీల్ అహ్మద్, బిఆర్ఎస్ నాయకులు కేశ్య, భాస్కర్‌నాయక్, రవినాయక్, శశినాయక్, సామ్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రూ.23 కోట్లతో అభివృద్ధి పనులకు ప్రారంభోత్సవం



గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త:
రాష్ట్రంలో ప్రతిఇంటికి అర్హులైన ప్రతి ఒక్కరికి సంక్షేమపథకాలను అందించడమే లక్ష్యంగా కెసిఆర్ ప్రవేశపెట్టి అమలు చేస్తున్న ఒ పథకాలు దేశంలో ఎక్కడా లేవని ఆ ఘనత కెసిఆర్‌కే దక్కుతుందని గిరిజన స్త్రీ,శిశు సంక్షేమశాఖ మంత్రి సత్యవతి రాథోడ్, రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర, పార్లమెంటు సభ్యురాలు మాళోత్ కవిత, శాసనసభ్యురాలు బాణోత్ హరిప్రియ నాయక్, జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ ఆంగోత్ బిందు అన్నారు. 15కోట్ల అంచనా వ్యయంతో రాంపురం సమీపంలోని పాఖాలయేటిపై హైలెవల్ బ్రిడ్జి నిర్మాణం, 18కోట్లతో పలుబిటిరోడ్ల నిర్మాణం పనులకు శంకుస్థాపన చేశారు. చిన్నబంజరా తండా పంచాయితీ నుండి గార్లకు 10కోట్ల వ్యయంతో డబుల్ బిటి రోడ్డు నిర్మాణ పనులు, సెంట్రల్‌లైటింగ్ సిస్టం పనులకు శంకుస్థాపన, గోపాలపురం నుండి దాక్యాతండా వరకు 1కోటి వ్యయంతో బిటిరోడ్డు నిర్మాణం, పాతపోచారం గ్రామంలో మెగాపార్కు నుండి బాలాజీతండా వరకు బిటిరోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన పనులను ఎంపిపి మూడ్ శివాజీచౌహాన్, ఎంపిటిసి శీలంశెట్టి రమేష్, మండల కోఆప్షన్ సభ్యులు ఎండి ఖధీర్‌బాబా, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, సర్పంచులు, ఎంపిటిసీలు, నాయకులతో కలిసి ప్రారంభించారు. ఈకార్యక్రమంలో వైస్ఎంపిపి కట్టెబోయిన శ్రీనివాస్, సర్పంచులు అజ్మీర బన్సీలాల్, గుగులోత్ తారాబాయి, కుషినిబాబురావు, బాణోత్ ఉషా, భూక్యా భారతి, రత్నావత్ శంకర్, భూక్య మోతీలాల్, నూనావత్ జ్యోతి, మాళోత్ జ్యోతి, భూక్య రాంబాయి, బాణోత్ శ్రీను, భూక్య బుజ్జి, ఎంపిటిసీలు శీలంశెట్టి రమేష్, ధనియాకుల రాజకుమారి, మన్నేపల్లి సుగుణదేవి, వివిధ మండలశాఖ అధికారులు, బిఆర్ఎస్ మండల అధ్యక్షులు గంగావత్ లక్ష్మణ్‌నాయక్, లింగాల ఉమేష్, పానుగంటి రాధాకృష్ణ, నరసింహనాయక్, హరిలాల్, బుడిగ మురళి, మిగడ శ్రీనివాస్, నాయకులు, తదితరులున్నారు.

## ఘనంగా ఫ్రెషర్స్‌డే వేడుకలు

గార్ల, అక్టోబర్7 ప్రభాతవార్త:
విద్యార్థులు క్రమశిక్షణగా కృషి పట్టుదలను రెండు ఆయుధాలుగా చేసుకొని కష్టపడి చదివి ఎంచుకున్న లక్ష్యంను సాధించుకోవాలని ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ ఆర్.గోవిందరావు అన్నారు. శనివారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ అధ్యక్షతన ప్రెషర్స్‌డే వేడుకలను ఘనంగా నిర్వహించారు

## మంత్రివర్గం నుండి బహిష్కరించాలి



మహబూబాబాద్ (నెహ్రూసెంటర్) అక్టోబరు7 ప్రభాతవార్త:
మహమూద్ హాలీని మంత్రివర్గం నుండి భర్త్ రఫ్ చెయ్యాలి అదే విదంగా ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటి కేసునమోదు చెయ్యాలని టిఎస్ టిటిఎఫ్ మండల శాఖ డిమాండ్ చేసింది. శనివారం మండలంలోని బాలాజీపేట పాఠశాలలో జరిగిన సమావేశంలో టిఎస్ టిటిఎఫ్ మండల అద్యక్షుడు బి బావ్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిఅయిన లంబాడి బిడ్డ బాలునాయక్ చంపపై కొట్టిన మంత్రిపై చర్యలు తీసుకోవాలని అన్నారు.ఈసంఘటనపై కెసిఆర్ ,కెటిఆర్‌లు వెంటనే స్పందించాలని మహముద్‌అలీపై చట్టపరమైన చర్యలుతీసుకోవాలని డిమాండ్ చేశాడు .ఈ సమావేశంలో నాయకులు జి శ్రీనివాస్ ,బోడబాస్కర్,కరణ్ సింగ్ ,మోహన్,శంకర్,బావుసింగ్ ,జితేందర్,బిక్కు, రామారావు,సురేష్, సక్రు,కిరణ్‌సింగ్,బిచ్చ,వసంత తదితరులు ఉన్నారు.

## రాష్ట్ర ఆర్గనైసింగ్ సెక్రెటరీగా అహ్మద్‌ఖాన్

మహబూబాబాద్ ( నెహ్రూసెంటర్ ) అక్టోబరు7 ప్రభాతవార్త:



తెలంగాణ ముస్లీం జాయింట్ యాక్షన్ కమిటి కన్వీనర్ సయ్యద్ సలీంపాష మహబూబాబాద్ కు చెందిన అహ్మద్‌ఖాన్‌ను రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీగా నియమిస్తూ శనివారం ఉత్తర్వులు జారిచేశారు.తనను గుర్తించి పదవి ఇచ్చిన కన్వీనర్‌కు,కో కన్వీనర్ స్కైబాబాకు సహకరించిన పెద్దలకు కృతజ్ఞతలు తెలిపాడు.ఈపదవిద్వారా తాను తెలంగాణ అంతటా జెఎసి బలోపేతం కోసం తీవ్రంగా కృషిచేస్తానని అన్నారు.

## హోంమంత్రిని మంత్రివర్గం నుండి బహిష్కరించాలి

బయ్యారం అక్టోబరు7 ప్రభాతవార్త:
మహముద్ అలీని మంత్రివర్గం నుండి భర్త్ రఫ్ చెయ్యాలి అదే విదంగా ఎస్సీ ఎస్టీ ఎట్రాసిటి కేసునమోదు చెయ్యాలని టిఎస్ టిటిఎఫ్ మండల శాఖ డిమాండ్ చేసింది. శనివారం బాలాజీపేట పాఠశాలలో జరిగిన సమావేశంలో టిఎస్ టిటిఎఫ్ మండల అద్యక్షుడు బి బావ్‌సింగ్ మాట్లాడుతూ ప్రభుత్వ ఉద్యోగిఅయిన లంబాడి బిడ్డ బాలునాయక్ చంపపై కొట్టిన మంత్రిపై చర్యలు తీసుకోవాలని అన్నారు. .ఈ సమావేశంలో నాయకులు జి శ్రీనివాస్ ,బోడబాస్కర్,కరణ్ సింగ్ ,మోహన్,శంకర్, బావుసింగ్ ,జితేందర్, బిక్కు,రామారావు, సురేష్,సక్రు, కిరణ్‌సింగ్,బిచ్చ,వసంత తదితరులు ఉన్నారు.

## అబివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన మంత్రి

బయ్యారం అక్టోబరు7ప్రభాతవార్త:



మండలంలోని పలు అబివృద్దిపనులకు శనివారం రాష్ట్ర గిరిజన స్త్రీశిశు సంక్షేమ శాఖ మంత్రి సత్యవతి రాథోడ్ శంకుస్థాపనలు ప్రారంబోత్స వాలు చేశారు. ఉప్పలపాడు లో ఎస్‌టిఎస్‌డిఎఫ్ నిదులనుండి రూ.1750.00లక్షల విలువైన పలు అబివృద్దిపనులకు శంకుస్థాపన చేశారు.లక్ష్మీనర్సింహపురం నుండి అనంతారంవరకు,గొల్లగూడెం నుండ ి అనంతారం వరకుబిటిరోడ్ ,బ్రిడ్జి.లక్ష్మీనర్సింహపురం నుండి గౌరారం వరకు .లక్ష్మీనర్సింహపురం నుండి ఉప్పలపాడుకు వయా జమాండ్లపల్లి వరకు బిటిరోడ్ నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపన చేశారు.ఈ కార్యక్రమంలో యంపి కవిత,ఎమ్మెల్యే హరిప్రియహరిసింగ్, రాజ్యసభ సభ్యులు రవిచంద్ర, జడ్‌పి చైర్మన్ అంగోత్ బిందు,వైస్‌యంపిపి తాతాగణేష్ ,సొసైటి చైర్మన్ మూలమదూకర్ రెడ్డి, బయ్యారం సర్పంచ్‌కోటమ్మ,వెంకటపతి .శ్రీకాంత్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులపై ప్రత్యేక శ్రద్ధ చూపాలి

మరిపెడ, అక్టోబర్07, ప్రభాతవార్త
ప్రభుత్వ పాఠశాలల్లోని విద్యార్థుల పట్ల ఉపాధ్యాయులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని జిల్లా విద్యాశాఖ సెక్టోరియల్ అధికారి చంద్రశేఖర్ అజాద్ అన్నారు. శనివారం సీతారాంపురం పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ విద్యార్థుల, ఉపాధ్యాయుల హాజరుపట్టికను పరిశీలించారు. ఉపాధ్యాయులు పదోతరగతి విద్యార్థులపట్ల ప్రత్యేక శ్రద్ధ చూపాలన్నారు. ఉపాధ్యాయులు సమయపాలన పాటించాలని లేనిపక్షంలో వారిపై శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

# మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## హోం మంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలి



మహబూబాబాద్, అక్టోబర్07, ప్రభాతవార్త
అధికార మదంతో ప్రభుత్వ ఉద్యోగి అయిన లంబాడి బిడ్డ బాబునాయక్ చెంపపై కొట్టిన హోంమంత్రి మహమూద్అలీని వెంటనే మంత్రివర్గం నుండి బహిష్కరించి ఎస్సి,ఎస్టి అట్రాసిటి కేసు నమోదు చేయాలని సేవాలాల్‌సేన మహబూబాబాద్ జిల్లా అధ్యక్షుడు నందులాల్‌నాయక్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన మాట్లాడుతూ.. రాష్ట్ర హోంమంత్రి మహమూద్‌అలీ అకారణంగా తన గన్‌మెన్ అయిన ప్రభుత్వ ఉద్యోగి అని కూడా చూడకుండా చెంపపై కొట్టడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఈ సంఘటనపై రాష్ట్ర ముఖ్యమంత్రి వెంటనే స్పందించి ఇలాంటి వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షుడు బాదావత్ రాంబాబునాయక్, జర్పుల బాలునాయక్, సురేష్‌నాయక్, గణేష్‌నాయక్, రెడ్యానాయక్, నగేష్‌నాయక్, మాలోతు బిక్షంనాయక్ తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో అన్నివర్గాలకు సమన్యాయం



మహబూబాబాద్‌టౌన్, అక్టోబర్07, ప్రభాతవార్త
తెలంగాణరాష్ట్రంలో సిఎం కేసీఆర్ నాయకత్వంలో అన్నివర్గాల సమన్యాయం జరుగుతుందని మహబూబాబాద్ మున్సిపల్ చైర్మన్ పాల్వాయి రామ్మోహన్‌రెడ్డి అన్నారు. శనివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో బిసి, యం.బిసి కుల వృత్తుల లబ్దిదారులకు మొత్తం రూ.37లక్షల చెక్కులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. దేశంలో ఎక్కడా లేనివిధంగా తెలంగాణలో సిఎం కేసీఆర్ అనేక ప్రజా సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టి ప్రజల మనసుల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. దేశంలో ఏ రాష్ట్రంలో లేని విధంగా తెలంగాణలో ప్రజలకు అనేక సంక్షేమ పథకాలు అందించారన్నారు. రాబోయే ఎన్నికల్లో సంక్షేమ పథకాలే బిఆర్ఎస్‌ను అగ్రస్థానంలో నిలబెడుతాయన్నారు. ఈ కార్యక్రమంలో వైస్‌చైర్మన్ ఎం.డి ఫరీద్, మార్నేని వెంకన్న, గద్దె రవి, చిట్యాల జనార్ధన్, గోగుల రాజు, బండి ఇందిరా, బత్తుల సరస్వతి, దౌలాగర్ శంకర్, యాకయ్య, శివకుమార్, జన్ను మహేందర్, రఘు, లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

## మహబూబాబాద్ తహశీల్దారుగా భగవాన్‌రెడ్డి

మహబూబాబాద్, అక్టోబర్07, ప్రభాతవార్త



మహబూబాబాద్ తహశీల్దారుగా భగవాన్‌రెడ్డి శనివారం బాధ్యతలు స్వీకరించారు. బయ్యారం తహశీల్దారుగా పనిచేసి బదిలీపై మహబూబాబాద్‌కు వచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల సమస్యలను పరిష్కరిస్తానన్నారు. తాను ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటానని రైతులు తనను నేరుగా కలిసి సమస్యలను పరిష్కరించుకోవాలన్నారు. మధ్యవర్తుల మాటలు నమ్మవద్దని ఏ సమస్య ఉన్న తనవద్దకే రావాలని అప్పుడే పరిష్కారం లభిస్తుందన్నారు.

# ఆరోగ్య తెలంగాణగా మారుస్తున్న కేసీఆర్ : మంత్రి దయాకర్ రావు

తొర్రూరు,అక్టోబర్ 07,(ప్రభాతవార్త)

వైద్య రంగాన్ని బలోపేతం చేస్తూ ఆరోగ్య తెలంగాణగా కేసీఆర్ మారుస్తున్నారని రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. శనివారం బ్రాహ్మణ అఫీషియల్స్ ప్రొఫెషనల్ అసోసియేషన్,ప్రైవేటు డాక్టర్స్ అసోసియేషన్ ఫోరంల ఆధ్వర్యంలో శనివారం డివిజన్ కేంద్రంలోని ఎల్ వై ఆర్ గార్డెన్‌లో మెగా హెల్త్ క్యాంప్‌ను నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆరోగ్య శ్రీ ట్రస్ట్ చైర్మన్ డాక్టర్ నెమరుగొముల సుధాకర్ రావుతో కలిసి మంత్రి మాట్లాడుతూ వైద్య,విద్య పేద విద్యార్థులకు అందేలా మెడికల్,నర్సింగ్ కాలేజీలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందని ఇప్పటి వరకు రాష్ట్రంలో 21 వైద్య కళాశాలలు అందుబాటులోకి వచ్చాయని గుర్తుచేశారు.పల్లె,బస్తీ దవాఖానలను ప్రభుత్వం ఏర్పాటు చేసిందన్నారు.గ్రామీణ ప్రాంతాలోని పేదలకు ప్రాథమికంగా వైద్యం అందించే పీహెచ్‌సీలు,సబ్‌సెంటర్లను బలోపేతం చేస్తూ 43 కొత్త పీహెచ్‌సి భవనాలను నిర్మిస్తున్నామని ఇందుకు రూ.67 కోట్లు కేటాయించామన్నారు.నూతనంగా ఏర్పడిన 40 మండల కేంద్రాల్లో పీహెచ్‌సీలు మంజూరు చేస్తూ ఇటీవలె క్యాబినెట్ తీర్మానించిదన్నారు.తొర్రూరు లో 100 పడకల ఆసుపత్రి ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు.త్వరలో పాలకుర్తి లో 50 పడకల ఆసుపత్రి అందుబాటులోకి వస్తుందని తెలిపారు.ఈ క్యాంప్‌లో గుండె,నరాలు,ఎముకలు,క్యాన్సర్,బిపి,షుగర్,వ ఏపికిలకు సంబంధించిన వ్యాధులకు ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు.రాష్ట్రంలోని పలు ప్రాంతాలకు చెందిన వైద్య నిపుణులు హాజరై స్థానికులకు పరీక్షలు నిర్వహించారు.నిరుపేదలకు ఉచిత వైద్య సేవాలు అందించడమే లక్ష్యంగా మెగా హెల్త్ క్యాంప్‌ను ఏర్పాటు చేయడం అభినందనీయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ శశాంక,మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య,ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య,పిఏసిఎస్ చైర్మన్ కాకిరాల హరిప్రసాద్,ఆర్డీఓ నర్సింగరావు,డిప్యూటీ డిఎంహెచ్ఓ మురళీధర్,బోప్పా రాష్ట్ర అధ్యక్షులు డి.రాధకృష్ణమూర్తి,ప్రధాన కార్యదర్శి వింజమూరి సుధాకర్,డాక్టర్లు రాజేందర్ రెడ్డి,యాదగిరి రెడ్డి,వైద్యాధికారి డాక్టర్ జ్వలిత,బ్రాహ్మణ ప్రతినిధులు రమేష్,శర్మ,లక్ష్మణాచార్యులు,శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

## బతుకమ్మ చీరెల పంపిణీ

నెల్లికుదురు,అక్టోబర్ 7, (ప్రభాతవార్త)



మండలంలోని పలు గ్రామాల్లో స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి చేతుల మీదుగా బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి,గృహలక్ష్మి లబ్ధిదారులకు మంజూరి పత్రాలు,క్రీడాకారులకు క్రీడా సామాగ్రిని శనివారం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమాలు స్థానిక ఎంపిపి ఎర్రబెల్లి మాదవి నవీన్‌రావుతోపాటు పలువురు స్థానిక నాయకులు అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసిలతో కలిసిమండలంలోని రాజులకొత్తపెల్లి,సీతారాంపురం, మేచరాజుపెల్లి, ఎర్రబెల్లిగూడెం, పెద్దతండాలలో నిర్వహించారు.కాగ కొన్ని గ్రామాల్లోని దళితులు దళితబందు విషయంలో, గృహలక్ష్మిలో తమకు అన్యాయం జరిగిందిని అర్హులైన్నప్పటికి తమను ఎంపిక చేయలేదని తమకు న్యాయం చేయాలని కోరుతూ అయా సమావేశాల్లో బహిరంగానే సభావేదికపై ఆశీనులైన వారిని ప్రశ్నించారు.ఈ కార్యక్రమంలో రైతు బందు జిల్లా,మండల కోఆర్డీనేటర్లు బాలాజీనాయక్,కాసం వెంకటేశ్వర్‌రెడ్డి,మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి,ఎంపిటీసి,సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షులు బత్తిని అనీల్‌గౌడ్,భీముడు,బిక్కు నాయక్,బోజ్యా నాయక్,అయా గ్రామాల సర్పంచ్‌లు,బిఆర్ఎస్ యూత్ మండల అధ్యక్షులు జంగవంశీ ఎడ్ల మహేష్‌తోపాటు పలువురు పాల్గొన్నారు.

## పాలకుర్తిగడ్డపై జనసేన జెండా ఎగురవేస్తాం

పెద్దవంగర, అక్టోబర్07, (ప్రభాతవార్త)

రాష్ట్రంలో రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో పాలకుర్తి నియోజకవర్గంలో జనసేన పార్టీ జెండా ఎగురవేస్తామని జనసేన పార్టీ పాలకుర్తి నియోజకవర్గ ఇంచార్జ్ వెల్తూరు నాగేష్ అన్నారు. శనివారం మండలకేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. జనసేన పార్టీ తెలంగాణ రాష్ట్రంలో 32నియోజకవర్గాల్లో పోటీ చేయడం జరుగుతుందన్నారు. పాలకుర్తి నియోజకవర్గం నుండి నాకు అవకాశం ఇవ్వడం సంతోషంగా ఉందన్నారు. మీ అందరి ఆశీర్వాదంతో నియోజకవర్గంలో పర్యటిస్తానన్నారు. రాజకీయాలను డబ్బుతో కాకుండా యువత తలుచుకుంటే కచ్చితంగా మార్పు తీసుకరావొచ్చని అన్నారు. ఈ కార్యక్రమంలో మండలపార్టీ అధ్యక్షుడు రాజశేఖర్, ఉపాధ్యక్షుడు అశోక్, తొర్రూరు మండల అధ్యక్షుడు ఉమేష్, డివిజన్ ఉపాధ్యక్షుడు శివకుమార్ తదితరులు పాల్గొన్నారు.



## 9న తొర్రూరుకు కేటీఆర్ రాక

పెద్దవంగర, అక్టోబర్07, (ప్రభాతవార్త)

ఈ నెల 9న రాష్ట్ర ఐటిశాఖ మంత్రి కల్వకుంట్ల తారక రామారావు తొర్రూరు డివిజన్‌కేంద్రానికి రానున్నారని రాష్ట్ర ఐటిశాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు తెలిపారు. శనివారం పార్టీ ముఖ్యనాయకులు, ప్రజా ప్రతినిధులతో ఏర్పాటు చేసిన సమావేశాల్లో మంత్రి మాట్లాడుతూ.. మంత్రి కేటీఆర్ రాక సందర్భంగా 20వేల మందితో భారీ బహిరంగ సభ నిర్వహించనున్నట్లు తెలిపారు. పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంబోత్సవాలు నిర్వహించడం జరుగుతుందన్నారు. పార్టీ శ్రేణులు, ప్రజలు పెద్దఎత్తున తరలివచ్చి బహిరంగ సభను విజయవంతం చేయాలన్నారు. ఈ సమావేశాల్లో పాలకుర్తి ఆలయ కమిటీ చైర్మన్ రామచంద్రయ్యశర్మ, మండలపార్టీ అధ్యక్షుడు ఈదురు ఐలయ్య, నాయకులు శ్రీరాంసుధీర్, కేతిరెడ్డి సోమనర్సింహరెడ్డి, పాకనాటి సోమారెడ్డి, సునిల్‌కుమార్‌రెడ్డి, శ్రీనివాస్, శేఖర్, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

## చీరెల పంపిణీలో పోడు భూములపై నిలదీత

ఇనుగుర్తి,అక్టోబర్ 7, (ప్రభాతవార్త)



మండలంలోని చిన్ననాగారం గ్రామంలో సర్పంచ్ గాయపు జయపాల్‌రెడ్డి అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశానికి స్థానిక ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహలక్ష్మి ముఖ్య అతిధిగా విచ్చేసి చీరెల పంపిణీతోపాటు గృహలక్ష్మి లబ్ధిదారులకు పట్టాల పంపిణీ,క్రీడాకారులకు క్రీడాకిట్లను అందచేశారు.అనంతరం మండలంలోని మిర్యాతండ గ్రామంలో నిర్వహించిన బతుకమ్మ చీరెల పంపిణీ కార్యక్రమం రసాబాసగా మారింది.గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూముల్లో అర్హులకు పట్టాలు రాలేదని,పట్టాలు వచ్చిన వారిలో 6ఎకరాలు,5ఎకరాల పైబడిన ఉన్న వారికి మాత్రమే పట్టాలు వచ్చాయన్నారు.ఈ పట్టాలు వచ్చిన వారికే తిరిగి గృహలక్ష్మి పథకం వారికే వచ్చిందని ఇది ఎంతవరకు న్యాయమని డాక్టర్ సీతామహలక్ష్మిని ప్రశ్నిస్తూ,ఆగ్రహం వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా డాక్టర్ సీతామహలక్ష్మి మాట్లాడుతూ....మీసమస్యను ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్ళి సమస్య పరిష్కారానికి కృషిచేస్తామన్నారు.

## బిఆర్ఎస్ మాటల ప్రభుత్వం

పెద్దవంగర, అక్టోబర్07, (ప్రభాతవార్త)

బిఆర్ఎస్ మాటల ప్రభుత్వమని చేతల్లో శూన్యం అని బిజెపి మండలపార్టీ అధ్యక్షులు బొమ్మరబోయిన సుధాకర్ మండిపడ్డాడు. శనివారం ఆయన మాట్లాడుతూ.. బిఆర్ఎస్ ప్రభుత్వం కులాల పేరిట పథకాలు పెట్టి వారిలో వారు చిచ్చుపెట్టుకునేలా సిఎం కేసీఆర్ వ్యవహరిస్తున్నారన్నారు. ప్రజాస్వామ్యంలో ప్రజాసంక్షేమ పథకాలు అర్హులైన వారికి పార్టీలకతీతంగా అందేలా చూసే నాయకుడే నిజమైన నాయకుడని అన్నారు. దేశంలో బిజెపి ప్రభుత్వం ప్రవేశపెట్టిన పథకాలు చివరి వ్యక్తి వరకు అందేలా చూస్తుందన్నారు. కాంగ్రెస్ చెప్పున్న హామీలన్నీ గ్యారెంటీ, వారెంటి లేని పథకాలని ప్రజల సొమ్ము దోచుకోవడానికే పథకాల పేరుతో కుట్రలు పన్నుతున్నారన్నారు. రాబోయే ఎన్నికల్లో ఆయా పార్టీలకు ప్రజలే తగిన గుణపాఠం చెబుతారని అన్నారు.

# తొర్రూరు వార్త

## ఉచిత పశువైద్య శిబిరం

పెద్దవంగర, అక్టోబర్07, (ప్రభాతవార్త)



జిల్లా పశుగణాభివృద్ధి సంస్థ వరంగల్, పశుసంవర్ధకశాఖ విజయ డైరీ, ఇంటస్ కంపెనీ ఆధ్వర్యంలో పెద్దవంగర మండలంలోని పోచంపల్లి గ్రామంలో ఉచిత పశువైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 78పశువులకు చికిత్స నిర్వహించి మినరల్ మిక్చర్, నట్టల మందులు తదితర మందులను అందజేశారు. ఈ కార్యక్రమంలో డిఎల్ డిఎ.ఈవో రఘుబాబు, మండల పశువైద్యాధికారి రాజశేఖర్, తొర్రూరు పాలకేంద్ర చైర్మన్ రాసాల సమ్మయ్య, గోపాలమిత్రులు నాలి వెంకన్నయాదవ్, శేఖర్, యాకుబ్, మధు, మురళి, బిక్షపతి, రైతులు పాల్గొన్నారు.

## పేదల సొంతింటి కళ నెరవేరేందుకే గృహలక్ష్మి

నర్సింహులపేట,అక్టోబర్ 7, (ప్రభాతవార్త)



పేదల సొంతింటి కళ నెరవేరేందుకే తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసిఆర్ గృహలక్ష్మి పథకం తీసుకొచ్చారని మండలంలోని పడమటిగూడెం సర్పంచ్,ఎంపిటీసి జొన్నగడ్డ యాదలక్ష్మి,పాతూరి మధు అన్నారు. శనివారం గ్రామపంచాయతీ కార్యాలయంలో బతుకమ్మ చీరెలు,గృహలక్ష్మి లబ్దిదారులకు పట్టాలను పంపిణీ చేశారు. అనంతరం వారు మాట్లాడుతూ....దేశంలో ఏప్రభుత్వం చేపట్టని సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి కేసిఆర్ తెలంగాణ రాష్ట్రంలో అమలు చేస్తున్నారన్నారు. కార్యదర్శి ఉపేందర్, వార్డు సభ్యులు షేక్ అమీన,ఎచ్ రామతార, సైదులు, అనంతరెడ్డి,గ్రామపార్టీ అధ్యక్షులు వెంకటరెడ్డి,మండల యూత్ అధ్యక్షులు శ్రీశైలం,వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## గిరిజనాభివృద్ధికి ప్రభుత్వ ప్రత్యేక కృషి

### ప్రభుత్వ విప్ రేగా

పినపాక, అక్టోబర్ 07, (ప్రభాతవార్త)

మారుమూల గిరిజన ప్రాంతాల అభివృద్ధికై తెలంగాణ ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రత్యేక కృషి చేస్తున్నారని బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షులు, ప్రభుత్వ విప్, స్థానిక ఎమ్మెల్యే రేగా కాంతారావు అన్నారు. ఈ సందర్భంగా ఆయన మండల పరిధిలోని జానంపేట గ్రామంలో ఏర్పాటు చేసిన ఆదివాసీ కొమురం భీం విగ్రహాన్ని ఆవిష్కరించారు. అనంతరం ఆయన మాట్లాడారు. ముఖ్యమంత్రి కేసిఆర్ ప్రభుత్వం గిరిజనుల అభ్యున్నతికి ప్రత్యేక కృషి చేస్తుందన్నారు రాష్ట్ర రాజధాని హైదరాబాద్‌లాంటి మహానగరంలో ఆదివాసీ బంజార భవనాలు నిర్మించి ఇచ్చారన్నారు. అదేవిధంగా 10 శాతం రిజర్వేషన్లు కల్పించి విద్య, ఉద్యోగాల్లో అవకాశాలు పెంచినట్లు ఆయన గుర్తు చేశారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లో నివసిస్తున్న ఆదివాసీల కోసం ప్రత్యేక దవాఖానాలు ఏర్పాటు చేసి మెరుగైన వైద్యసేవలు అందిస్తున్నారన్నారు. ఎన్నోఏండ్ల నుంచి పోడు భూముల సమస్యతో ఇబ్బందులు పడుతున్న గిరిజన బిడ్డలకు పోడు భూముల పట్టాలను అందించిన ఘనత కేసిఆర్‌కు దక్కుతుందన్నారు. కొమురం భీమ్ ఆశయాలను ముఖ్యమంత్రి కేసిఆర్ నెరవేరుస్తున్నారన్నారు.

# ప్రత్తిసాగు ద్వారా అధిక దిగుబడి



కేసముద్రం రూరల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ప్రత్తిపంట సాగు ద్వారా అధిక దిగుబడి సాధించవచ్చని వరంగల్‌కు చెందిన ప్రత్తి విభాగం ప్రధాన శాస్త్రవేత్త డాక్టర్ జి.వీరన్న అన్నారు. శనివారం కృషివిజ్ఞాన కేంద్రం మల్యాల వారి ఆధ్వర్యంలో మండలంలోని ఉప్పరపల్లి గ్రామ శివారు పంటక్షేత్రంలో పర్యటించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సాధారణ పద్ధతిలో ప్రత్తి వేసినప్పుడు ఎకరాకు రూ.5వేల నుండి 6వేల మొక్కలు మాత్రమే వేసుకునే అవకాశం ఉందని అదేవిధంగా పంటకాలం కూడా ఎక్కువగా ఉంటుందని వివరించారు. అధికసాంద్రత గల పద్ధతిలో పత్తి సాగుచేసినట్లైతే ఎకరాకు రూ.20వేల మొక్కల నుండి 25వేల మొక్కలు వస్తాయని అదేవిధంగా సాధారణ పద్ధతిలో ప్రత్తిలో 6 నుండి 8 క్వింటాల దిగుబడి వస్తే అధిక సాంద్రత విధానంలో సాగుచేసినట్లైతే ఎకరాకు రూ.12 నుండి 14 క్వింటాల దిగుబడి వస్తుందని వివరించారు. అదేవిధంగా ఏకకాలంలో పంట చేతికి రావడం వలన హార్వేస్టర్ విధానం ద్వారా కూడా పంటను ఏకకాలంలో హార్వేస్టింగ్ చేసుకోవచ్చని వివరించారు. ఈ కార్యక్రమంలో మల్యాల కృషి విజ్ఞానకేంద్రం కోఆర్డినేటర్ మాలతి, లక్ష్మి నారాయణ, శాస్త్రవేత్తలు డాక్టర్ కిషోర్‌కుమార్, క్రాంతికుమార్, వెంకన్న, సంకు శ్రీనివాస్‌రెడ్డి, సుమన్, ఎండి రహీం, రాజేందర్, మురళి, రైతులు పాల్గొన్నారు.




## యూత్ కాంగ్రెస్ ఆధ్వర్యంలో రక్తదాన శిబిరం

ఘనంగా కాంగ్రెస్ మండల అధ్యక్షుడి జన్మదిన వేడుక



గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండల యూత్‌కాంగ్రెస్ ఆధ్వర్యంలో శనివారం గూడూరులో రక్తదాన శిబిరం నిర్వహించారు. కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు నూనావత్ రమేష్‌నాయక్ జన్మదినం సందర్భంగా స్థానిక ఆ పార్టీ కార్యాలయం వద్ద రక్తదాన శిబిరం ఏర్పాటు చేయగా పలువురు రక్తదానం చేసి తమ అభిమానాన్ని చాటుకున్నారు. ఈ సందర్భంగా రమేష్‌నాయక్ జన్మదినాన్ని పురస్కరించుకొని పార్టీ శ్రేణులు భారీ కేక్‌ను కట్ చేసి శుభాకాంక్షలు తెలిపారు. పలువురు ఆపార్టీ నాయకులు ఆయనను ఈ సందర్భంగా అభినందించారు. పుష్పగుచ్ఛాలు, శాలువాలతో సత్కరించారు. ఈ సందర్భంగా మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు చంటి స్వామి మాట్లాడుతూ జన్మదిన వేడుకకు మండలంలోని వివిధ గ్రామాల నుండి గ్రామపార్టీ ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలు పెద్దెత్తున తరలి రాగా వందమందికి పైగా రక్తదానం చేసారని అన్నారు. ఈ కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మండల కార్యదర్శి బీరం శ్రీపాల్‌రెడ్డి, ఉమ్మడిజిల్లా ఎంపిటిసిల ఫోరం అధ్యక్షుడు వేం వాసుదేవరెడ్డిలతో పాటు నాయకులు యాకుబ్‌పాషా, అమరేందర్‌రెడ్డి, రానమల్ల యాకయ్య, శివరాత్రి సంపత్, బాలునాయక్, మల్లేష్, వెంకన్న తదితరులు పాల్గొన్నారు. ఇదిలా ఉండగా తన జన్మదిన వేడుకను ఘనంగా నిర్వహించిన యువజన కాంగ్రెస్ కమిటీకి, పాల్గొన్న నాయకులకు, రక్తదానం చేసిన పార్టీ శ్రేణులకు రమేష్‌నాయక్ కృతజ్ఞతలు తెలిపారు.

## ఆదివాసి సంఘాల ఆధ్వర్యంలో శంకరన్ వర్ధంతి



గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని మట్టెవాడ గ్రామంలో శనివారం దివంగత మాజీ ఐఎఎస్ అధికారి ఎస్ఆర్ శంకరన్ వర్ధంతిని ఆదివాసీ సంఘాల ఆధ్వర్యంలో నిర్వహించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన కార్యక్రమంలో తుడుందెబ్బ మండల అధ్యక్షుడు లింగాల కిరణ్‌కుమార్ మాట్లాడుతూ ఆదివాసీలు, దళితుల అభివృద్ధి కోసం ఎస్సీఎస్టీ సబ్‌ప్లాన్ పథకాలు, ఏజెన్సీ ప్రాంతాల్లో ఆదివాసీల అభివృద్ధి కొరకు ఐటిడిఎల ఏర్పాటుకు కృషి చేసిన ఘనత శంకరన్‌దే అన్నారు. దళిత, గిరిజన విద్యార్థుల కొరకు గురుకులాలను నెలకొల్పడం, వెట్టి చాకిరి విముక్తి బిల్లులను తేవడం కోసం శంకరన్ ఎంతో కృషి చేసారన్నారు. సాంఘీకసంక్షేమశాఖ కార్యదర్శిగా ఆయన దళిత, గిరిజను అభివృద్ధి కొరకు ఎన్నో సాహసోపేతమైన నిర్ణయాలు తీసుకున్నారన్నారు. శంకరన్ నిజాయతీ, ఆయన జీవితం నిజాయితీ కలిగిన పాలనాధికారులకు ఎంతో స్పూర్తినిస్తుందన్నారు. శంకరన్‌కు ఆదివాసీ సమాజం రుణపడి ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపిపి రేగ వెంకటేశ్వర్లు, ఆదివాసీ ఉద్యోగులు పాపయ్య, వెంకన్న, శ్రీను, నరేష్, అనసూర్య, రజిత, రామక్క, శారద పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి జెడ్పీచైర్మన్ పరామర్శ



గంగారం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని బావురుగొండ గ్రామ సర్పంచ్ ఈసం సమ్మయ్య, లెక్చరర్ ఈసం సారయ్యల తల్లి పాపక్క అనారోగ్యంతో శనివారం మృతి చెందగా విషయం తెలుసుకొని గ్రామానికి చేరుకున్న ములుగు జెడ్పీ చైర్మన్ బడే నాగజ్యోతి మృతురాలి కుటుంబ సభ్యులను పరామర్శించారు. పాపక్క మృతదేహాన్ని సందర్శించి పూలమాలలు వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులకు ఆమె తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు ఇర్ప సూరయ్య, విశ్రాంత ఉపాధ్యాయుడు పొడెం కృష్ణప్రసాద్, పిఎసిఎస్ చైర్మన్ శ్రీనివాసరెడ్డి, డైరెక్టర్ దుర్గం సమ్మయ్య, బిఆర్ఎస్ నాయకులు ఈసం సమ్మయ్య, చెన్నూరి వెంకన్న, ఇస్లావత్ బాలకృష్ణ, గొగ్గెల లక్ష్మయ్య, ఇర్ప బుచ్చయ్య, దుర్గం నారాయణ, జనగం రవి పాల్గొన్నారు.

## మార్కెట్ కమిటీ చైర్మన్ గా పొన్నం మొగిలి

–ఎట్టకేలకు నియామకం అయిన మార్కెట్ కమిటీ



నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త

7 ఏళ్ల తరువాత ఎట్టకేలకు మార్కెట్ పాలకవర్గ నియామకం జరిగింది. కమిటీ చైర్మన్‌గా దుగ్గొండి మండలం రేకంపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ పొన్నం మొగిలి ఎన్నికకగా ,వైస్ చైర్మన్‌గా నల్లబెల్లి మండల పరిషత్ మాజీ వైస్ ఎంపీపీ పాలకు రాజేశ్వర రావు ఎన్నికయ్యారు. డైరెక్టర్లుగా పెరుమాండ్ల ప్రభాకర్ రెడ్డి, మాదాసి కుమారస్వామి, తోటకూరి రాజు, వాసం కరుణ, వల్లల కరుణాకర్, మొర్తాల రామారావు, బోడ కల్పన, ఎస్కె షరీఫ్, జెరిపోతుల వెంకటేశ్వర్లు, పెండెం వెంకటేశ్వర్లు, ఆర్తి వ్యాపారుల నుంచి ఎడాకుల మల్లారెడ్డి, దొడ్డ రవీందర్‌లు ఎన్నికయ్యారు.

## క్రీడలతో స్నేహభావం పెంపొందిస్తుంది

–ఆటలతో శారీరక దారుఢ్యం



దుగ్గొండి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

ఆటలతో శారీరక దారుఢ్యం పెంపొందిస్తుందని పాఠశాల ప్రత్యేక అధికారి మంజుల అన్నారు. మండలంలోని మల్లంపల్లి కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాల విద్యార్థులు 67వ ఎస్‌జిఎఫ్ స్కూల్ గేమ్స్ రగ్బీ క్రీడల్లో ఉమ్మడి వరంగల్ జిల్లా స్థాయిలో ఖాతారబాజి వర్ష, దామెర సమీర, పోగొని వర్షా రాష్ట్ర స్థాయి ఎంపిక కావడం జరిగిందన్నారు. అనంతరం విద్యార్థిని శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఆటలు భవిష్యత్‌లో మంచి మార్గం చూపిస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు స్రవంతి, సరస్వతి, అనూష్, సుభాషిణి, సంధ్య, పుష్పలత, కవిత, రాధిక, రమ్య తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయాలి

దుగ్గొండి, అక్టోబర్ 7, ప్రభాతవార్త

గ్రామ గ్రామాన కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేసే విధంగా ప్రతి కార్యకర్త నిరంతరం కృషి చేయాలని నర్సంపేట బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తోకల శ్రీనివాస్ రెడ్డి అన్నారు. మండలంలోని చాపలబండ గ్రామంలో శనివారం కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోనియా గాంధీ విజయ భేరి సభ వేదికగా ఇచ్చిన 6 గ్యారంటీలను ప్రజలకు చేరవేర్చాలని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవ రెడ్డి ఆదేశానుసారం ప్రచారం నిర్వహించడం జరిగిందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాబోయే రోజుల్లో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చే విధంగా నిరంతరం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎడెల్లి శ్రీనివాస్ రెడ్డి, బరిగె నర్సింగ రావు, ప్రభు, ఓదెలు, కట్టయ్య, ఆదిరెడ్డి, అరె వీరారెడ్డి, బోనగిరి రాజు, దేవేందర్, రాజేష్, రోహిత్ తదితరులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ గ్రామ కమిటీ ఎన్నిక

కేసముద్రం రూరల్, అక్టోబర్ 7, ప్రభాతవార్త

మండలంలోని కాట్రపల్లి గ్రామపంచాయతీ పరిధిలో మండల కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు అల్లం నాగేశ్వర్‌రావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ గ్రామకమిటీలను నూతనంగా ఎన్నుకున్నారు. గ్రామ కమిటీ అధ్యక్షునిగా జల్లే యాకాంబ్రం, ఉపాధ్యక్షునిగా పుట్ట ప్రభాకర్, కార్యనిర్వహణ అధ్యక్షునిగా పరికిపండ్ల మల్లేశం, ప్రధాన కార్యదర్శిగా బోడ నరేష్, సహాయ కార్యదర్శిగా సిరికొండ మల్లయ్య, బూర బిక్షపతి, సోలాపురం సంజీవరెడ్డి, కోశాధికారిగా సిరికొండ వెంకన్న, ప్రచార కార్యదర్శిగా జాటోత్ లాల్‌సింగ్, గౌరవ సలహాదారులుగా సంపత్, వీరునాయక్, హనుమాన్, రవీందర్, చంద్రయ్య, వెంకన్న, నరేష్, వెంకన్న తదితరులను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో గుగులోతు దస్రునాయక్, గ్రామ కాంగ్రెస్ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కారు డ్రైవర్‌పై కేసు నమోదు

గూడూరు, అక్టోబర్ 7, ప్రభాతవార్త

గూడూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై ఈనెల 6న రాత్రి జరిగిన రోడ్డు ప్రమాదంలో బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన పస్తం వెంకటేష్ అనే యువకుడు తీవ్రంగా గాయపడి మృతి చెందిన సంఘటనపై శనివారం గూడూరు పోలీసులు కేసు నమోదు చేసారు. మృతుడు వెంకటేష్ తండ్రి కనకయ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్ఐ రాణాప్రతాప్ తెలిపారు. ఈ ప్రమాద సంఘటనకు కారకుడైన విశాఖపట్నంకు చెందిన కారు డ్రైవర్ చంద్రాల రవీందర్‌కుమార్‌పై కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఎస్ఐ తెలిపారు. కారు ఢీకొట్టిన కారణంగా తీవ్రంగా గాయపడిన వెంకటేష్ హన్మకొండలోని ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందినట్లు కనకయ్య తన ఫిర్యాదులో పేర్కొన్నట్లు ఆయన తెలిపారు.

# రాష్ట్రంలో మళ్లీ వచ్చేది కేసీఆర్ ప్రభుత్వమే

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి**

**మండలంలో సుమారు 2కోట్లతో అభివృద్ధి పనులకు శంకుస్థాపన**

**క్రికెట్ కిట్లు, బతుకమ్మ చీరల పంపిణీ**

**ఎమ్మెల్యే గండ్ర ఆధ్వర్యంలో పలువురు చేరికలు**



గణపురం, అక్టోబర్ 7, ప్రభాతవార్త

జరగబోయే ఎన్నికలలో తెలంగాణ రాష్ట్రంలో మళ్లీ కేసీఆర్ ప్రభుత్వమే అధికారంలోకి వస్తుందని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణా రెడ్డి అన్నారు. మండలంలోని పలు గ్రామాలలో సుమారు రెండు కోట్ల రూపాయలతో అభివృద్ధి పనులకు శనివారం శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ..ఏరాష్ట్రంలో లేని విధంగా తెలంగాణ రాష్ట్రంలో ఎన్నో పథకాలను నిరుపేద ప్రజలకు సిఎం కేసీఆర్ అందజేస్తున్నారని, ముచ్చటగా మూడోసారి కేసీఆర్ హ్యాట్రిక్ విజయం సాధించడం ఖాయమని, ప్రతి కార్యకర్తలు ఎన్నిక సమయంలో సైనికుల్ల పని చేసి అధిక మెజార్టీతో గెలిపించాలని తెలిపారు. చెల్పూరు గ్రామంలో రూ.30లక్షలతో గ్రామ పంచాయతీ మొదటి అంతస్తు ప్రారంభించి రూ.45లక్షలతో ఇంట గ్రేటెడ్ మార్కెట్, రూ.30లక్షలతో పార్క్ ప్రారంభించారని అన్నారు. రవినగర్ గ్రామంలో రూ.15లక్షలతో నూతన అంగన్‌వాడీ భవనాన్ని, రూ.20లక్షలతో నూతన గ్రామ పంచాయతీ భవ నాన్ని ప్రారంభించారు. అప్పయ్య పల్లి గ్రామంలో రూ.20లక్షలతో సీసీ రోడ్ల నిర్మాణానికి శంకు స్థాపన, రూ.20లక్షలతో నిర్మిం చిన గ్రామ పంచాయతీ భవ నాన్ని ప్రారంభించారు. గణపురం మండల కేంద్రంలో రూ.35 లక్షలతో నిర్మించిన గ్రామ పంచా యతీ షాపింగ్ కాంప్లెక్స్‌లను ప్రారంభించి, రూ.20లక్షలతో నిర్మిస్తున్న సీసీ రోడ్లను శంకుస్థాపన చేశారు. రూ.9.90లక్షలతో వడ్డెర కమ్యూనిటీ హాల్ నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. కర్కపల్లి గ్రామంలో రూ.20లక్షలతో సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఆయా గ్రామాలలో దసరా కానుకగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అందిస్తున్న బతుకమ్మ చీరలను పంపిణీ చేశారు. అదేవిధంగా గ్రామాలలోని యువకులకు క్రికెట్ కిట్లను అందజేశారు. ఈకార్యక్రమంలో వ్యవసాయ మార్కెట్ చైర్మన్ పోలుసాని లక్ష్మీనరసింహ రావు, గణపురం సర్పంచ్ నారగాని దేవేందర్ గౌడ్, చెల్పూర్ సర్పంచ్ నడిపెల్లి మధుసూదన రావు, పిఏసిఎస్ చైర్మన్ పోరెడ్డి పూర్ణచంద్రా రెడ్డి, ఎంపిడిఓ లెక్కల అరుంధతి, సర్పంచ్ ఫోరం మండల అధ్యక్షుడు పొట్ల నగేష్, తోట మానస శ్రీనివాస్, తాళ్లపెల్లి మంజుల, భాస్కర్ రావు, ఐలోని శశిరేఖ రాంచంద్రా రెడ్డి, ఎంపిటీసీ మోటపోతుల శివశంకర్ గౌడ్, చెన్నూరి రమాదేవి మధుకర్, పొనగంటి సుదర్శ మలహల్‌రావు, మంద అశోక్ రెడ్డి, మండల అధికార ప్రతినిధి మోతె కరుణాకర్ రెడ్డి, హఫీజ్, యూత్ నాయకులు గాజర్ల రాజు, మార్క సాయి, మండల అధికారులు, ప్రజాప్రతినిధులు తది తరులు పాల్గొన్నారు.

# బిఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రగతి

**ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి**

పరకాల,ప్రభాతవార్త



బిఆర్ఎస్‌తోనే తెలంగాణ ప్రగతి సాధ్యమని కేసీఆర్ నాయకత్వమే తెలంగాణకు శ్రీరామ రక్ష అని ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి పేర్కొన్నారు.శనివారం హన్మకొండలోని ఆయన నివాసంలో పరకాల పట్టణంలోని 1వ వార్డుకు చెందిన బిజెపి యువకులు ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.కేసీఆర్ జనరంజక పాలన పరకాల నియోజకవర్గంలో జరుగుతున్న అభివృద్ది సంక్షేమ కార్యక్రమాలకు ఆకర్షతులై చేరిన వారికి గులాబీ కండువా కప్పి పార్టీలోకి ఎమ్మెల్యే సాదరంగా ఆహ్వానించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు సబ్బండ వర్గాలు సుఖ సంతోషాలతో జీవిస్తున్నారని ఆయన అన్నారు.పార్టీలో చేరిన ప్రతి కార్యకర్తకు తగిన గుర్తింపు ఉంటుందన్నారు.పార్టీ కార్యకర్తలు ప్రమాదవశాత్తు చనిపోతే వారి కుటుంబ సభ్యులకు అండగా నిలిచేందుకు బిఆర్ఎస్‌పార్టీ సభ్యత్వం కలిగి ఉన్న ప్రతి కుటుంబానికి రెండు లక్షల రూపాయల బీమా సదుపాయం కల్పించామన్నారు.పార్టీ పటిష్టత కోసం అందరూ కలిసికట్టుగా పని చేయాలని పని చేయాలని పిలుపునిచ్చారు. కార క్ర మంలో ప్రజాప్రతినిధులు, బిఆర్ఎస్ నాయకులు,కార్యకర్తలు తది తరులు పాల్గొన్నారు.

# గొర్రెల పంపిణీలో నగదు బదిలీకై పశుసంవర్ధక శాఖ డైరెక్టర్ కార్యాలయం ముట్టడి

నర్సంపేట, అక్టోబర్ 7, ప్రభాతవార్త



గొర్రెల పంపిణీకి సరిపడా నిధులు కేటాయించి,నగదు బదిలీ చేయాలని డిమాండ్ చేస్తూ అక్టోబర్ 9న హైదరాబాద్‌లో రాష్ట్ర పశు సంవర్ధక శాఖ కార్యాలయాన్ని ముట్టడి కార్యక్ర మానికి గొల్లకురుమలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని,గొర్రెల మేకల పెంపకందార్ల సంఘం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు నగరబోయిన సారంగం, పరికి మధుకర్‌లు పిలుపునిచ్చారు. శనివారం నర్సంపేట పట్టణ కేంద్రంలో గొర్రెల,మేకల పెంపకందార్ల సంఘం వరంగల్ జిల్లా కమిటీ సమావేశం జిల్లా అధ్యక్షులు నగరబోయిన సారంగం అధ్యక్షతన నిర్వ హించారు.ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జిల్లా కార్యదర్శి పరికి మధుకర్ హాజరై మాట్లాడుతూ జూన్ 29న రెండో విడుత గొర్రెల పంపిణీ ప్రారంభించినట్లు హడావిడి చేసి అందరికీ గొర్రెలిస్తామని నమ్మించి జిల్లా వ్యాప్తంగా రెండో విడత గొర్రెలకు పంపిణీ కోసం 12600 మంది లబ్ధిదారులు ఉండగా 1120 మందిని డిడిలు కట్టించారు.కేవలం 520 మందికి మాత్రమే పంపిణీ చేశారు.డీడీలు కట్టి 600 మంది 9 నెలలుగా ఎదురు చూస్తు న్నారు. గొర్రెల పంపిణీ చేయ కుండా కాలయాపన చేస్తూ గొల్ల కురు మలను అప్పులపాలు చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లాకి 720 యూనిట్లు మాత్రమే ఇచ్చారు.కొన్ని మండలాలకు 12 యూ నిట్లు ఇస్తు న్నారు.కొన్ని మండలాలకు 30 నుండి 50 యూనిట్ల వరకు ఇచ్చారు.మండలంలో గ్రామాల వారిగా పంచితే ఊరికో మాంసం పోగు కూడా రాదని విమ ర్శించారు.ఎన్నికల నోటిఫికేషన్ ఇస్తే నిధులు విడుదల చేసే అవకాశం లేనందున మిగిలిన జిల్లాలో 12080 మందికి ఎలా పంపిణీ చేస్తారని ప్రశ్నిం చారు? ఎన్నికలు వస్తే తమ పరిస్థితి ఏంటని గొల్లకురుమలు ఆందోళన చెందు తున్నార న్నారు.ఎన్నికలలోపు గొర్రెలు పంపిణీ చేయకుంటే గొల్లకురుమల ఆగ్రహానికి బిఆర్ఎస్ పార్టీ పతనం కావడం ఖాయమని హెచ్చరించారు.గొల్లకురుమల ఐక్యతను బలం నిరూపించుకోవడం కోసం అక్టోబర్ 9న రాష్ట్ర పశుసంవర్ధన శాఖ కార్యాల యాన్ని ముట్టడి చేయాలని నిర్ణయించామని తెలిపారు.ఈ కార్యక్రమాన్ని గొల్లకురుమలు అధిక సంఖ్యలో విచ్చేసి జయప్రదం చేయాలని పిలుపు నిచ్చారు.ఈ సమావేశంలో జిల్లా గౌరవ అధ్యక్షులు చల్ల మల్లయ్య, జిల్లా సహాయ కార్య దర్శి కుండే లింగస్వామి, జిల్లా కమిటీ సభ్యులు జక్కుల మల్లేష్, నాంచారి కుమారస్వామి, పోతం బోయిన చంద్రమౌళి, తోటకూరి రాజాలు, కుక్కల సతీష్, కొమ్ము కట్టయ్య, పైడిపెల్లి అశోక్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్యమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యం

**-ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి**

నల్లబెల్లి, అక్టోబర్ 7, ప్రభాతవార్త



ప్రజా ఆరోగ్యమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి పేర్కొ న్నారు.నల్లబెల్లి మండల కేంద్రా నికి చెందిన గుగ్గిళ్ళ ఉమా గత కొద్దిరోజులుగా అనారోగ్యంతో బాధ పడుతుండగా చికిత్స కోసం ముఖ్యమంత్రి సహాయనిధి నుండి లక్ష రూపాయల విలువ గల ఎల్ఓసిని బాధితురాలు భర్త రమేష్‌కు శనివారం అంద జేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే పెద్ది మాట్లాడుతూ రాజకీయాలకు అతీతంగా అనారోగ్యంతో బాధ పడుతున్న చికిత్స చేయించుకోలేని కుటుంబాలకు ముఖ్యమంత్రి కేసీఆర్ పెద్దన్న పాత్ర పోషిస్తూ ఆర్థిక సహాయం అందించడం అభినంద నీయమన్నారు.గత పాలకులు ఎన్నడూ చేయలేని విధంగా ప్రజా ఆరోగ్యంపై దృష్టి పెట్టి ప్రభుత్వం ముందుకు సాగుతుందని ఆయన గుర్తు చేశారు.నర్సంపేట ప్రాంతంలో ఖరీదైన వైద్యానికి సంబంధించిన యంత్రాలతో ప్రజలకు ఉచితంగా వైద్యాన్ని అందజేస్తున్నామని ఆయన పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మండల కన్వీనర్ ఊడుగుల ప్రవీణ్ గౌడ్, వివిధ గ్రామాల సర్పంచులు, ప్రజా ప్రతినిధులుపాల్గొన్నారు.

# ధాన్యం కొనుగోలుకు జిల్లా వ్యాప్తంగా 177సెంటర్ల ఏర్పాటు

**-జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య**

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :



వానాకాలం 2023-24ధాన్యం కొనుగోలుకు సిద్ధంగా ఉండాలని జిల్లా కలెక్టర్ సిహెచ్. శివలింగయ్య తెలిపారు. శనివారం కలెక్టర్ చాంబర్‌లో జిల్లాస్థాయి ధాన్యం కొనుగోలు కమిటీ సభ్యుల సమావేశం అదనపు కలెక్టర్ రోహిత్ సింగ్‌తో కలిసి నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ శివలింగయ్య మాట్లాడుతూ 2023-24 వానాకాలం సీజన్‌లో ధాన్యం కొనుగోలుకు జిల్లా యంత్రాంగం అన్ని విధాల సిద్ధంగా ఉండాలని, జిల్లాలో ఐకేపీ ఆధ్వర్యంలో 80, ప్రాథమిక సహకార సొసైటీల ఆధ్వర్యంలో 97, మొత్తం 177సెంటర్లను ఏర్పాటు చేయుటకు జిల్లా యంత్రాంగం ఇప్పటికే నిర్ణయం తీసుకుందని, జిల్లాలో సరిపడా గోనెసంచులు 28లక్షలు అందుబాటులో ఉన్నాయని తెలిపారు. ఆయా సెంటర్లలో కావాల్సిన సౌకర్యాలు వేయింగ్ మిషన్స్, టార్పాలిన్స్, గోనె సంచులు, మ్యాచర్ మీటర్స్, ప్యాడీ క్లీనర్స్ తదితర మౌళిక వసతులు ఏర్పాటు చేయాలని సంబంధిత సిబ్బందిని ఆదేశించారు. జిల్లాలో ఈ సంవత్సరం వానా కాలంలో వ్యవసాయ శాఖ అంచనా మేరకు రెండు లక్షల 30వేల మెట్రిక్ టన్నుల ధాన్యం రావచ్చు నని, జిల్లా లోని 18బాయిలర్ రైస్ మిల్లర్లు, రా మిల్లర్లు 40 అన్ లోడింగ్‌కు సిద్ధంగా ఉండాలని తెలిపారు. సమావేశంలో డీఆర్‌డీవో వసంత, ఏపీసీ దేవేందర్‌రెడ్డి, ఆర్డీవో శ్రీనివాసరావు, డీసీఎస్‌వో ఎం.రోజారాణి, డీఎం మార్కెటింగ్ నరేందర్‌రెడ్డి, డీఎం సివిల్ సప్లయ్ ప్రసాద్, డీసీవో రాజేదర్‌రెడ్డి, రైస్ మిల్లర్స్ వెంకన్న, జయహరి, శ్రీనవాస్‌రెడ్డి, సంబంధిత శాఖల సిబ్బంది పాల్గొన్నారు.

# సమిష్టి కృషితో సంక్షేమ సభ విజయవంతం

**సభ విజయవంతానికి సహకరించిన ప్రతి ఒక్కరికి కృతజ్ఞతలు**

**ఇదే స్ఫూర్తితో తూర్పులో గులాబీ జెండా ఎగురేద్దాం**

**ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్**

పోచమ్మ మైదాన్,అక్టోబర్ 07, ప్రభాతవార్త

వరంగల్ తూర్పు ఖిలా వరంగల్ వాకింగ్ రోడ్డులో శుక్రవారం జరిగిన సంక్షేమ సభ విజయవంతమైన సందర్భంగా యావత్తు ప్రజానీకానికి, మంత్రులకు, ఎమ్మెల్సీలకు, కలెక్టర్, కార్పొరేటర్లుకు, అధికారులకు, ప్రజాప్రతినిధులకు, మీడియాకు ప్రతి ఒక్కరికి పేరు పేరునా వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా 28వ డివిజన్ కార్పొరేటర్ గందె కల్పన నవీన్ ఎమ్మెల్యేకు శుభాకాంక్షలు తెలిపారు.